ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

**సోమవారం, మార్చి 24, 2008**

**నాలుగవ సమావేశము, సంపుటము 4 నంబరు 1**

**సర్వజిత్ నామ సంవత్సర ఫాల్గుణ బ. 3.**

**MONDAY, THE 24th MARCH, 2008**

**FOURTH SESSION, VOLUME 4, NO.1**

**4 CHAITRA, 1930 SE**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **అదనపు కార్యదర్శి** | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహరావు |
| | | శ్రీమతి వి. ప్రభ |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **మార్షల్** | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## సోమవారం, మార్చి 24, 2008

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము :
   విషయం: i) వాయిదా తీర్మానము అనుమతి గురించి.
   ii) టి.డి.పి. సభ్యుల సస్పెన్షన్ గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానాలు :

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు :

4. సందేశములు :
   విషయం: i) 18.03.2008 న ఆంధ్రప్రదేశ్ శాసన సభచే ఆమోదించబడిన ప్రభుత్వ బిల్లు గురించి.
   ii) 19.03.2008 న ఆంధ్రప్రదేశ్ శాసన సభచే ఆమోదించబడిన ప్రభుత్వ బిల్లు గురించి

5. 311 వ నియమం క్రింద సభ దృష్టికి తేబడిన అంశములు :
   విషయం: i) గుంటూరు నగరపాలక సంస్థ అధికారుల వైఖరికి నిరసనగా ఆ సంస్థ మేయరు, కార్పొరేటర్ల రాజీనామాల గురించి.
   ii) రాయల సీమ మునిసిపల్ ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించుట గురించి.

6. 70 వ నియమం క్రింద సభ దృష్టికి తేబడిన అంశము :
   విషయం: i) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యొక్క ఉద్యోగులచే అంబేద్కర్ జయంతి జరుపడం గురించి (కొనసాగింపు).
   ii) మైనారిటీ ఆర్థిక సంస్థ, ఉర్దూ అకాడమీలు వివిధ పథకాలు అమలు చేయుట గురించి.

7. సభాసమక్షంలో ఉంచిన పత్రములు :

8. ఆరోగ్యం గూర్చి విధానా వివరణ పత్రం పై చర్చ :

* * * * *

ఆంధ్ర ప్రదేశ్ విధాన మండలి

**సోమవారం, తేది 24 మార్చి, 2008**

**నాలుగవ సమావేశపు 19 వ రోజు**

.......

**(సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది. మిస్టర్ ఛైర్మన్ గారు అధ్యక్ష స్థానములో ఉన్నారు).**

* * * *

**సభా కార్యక్రమము**

**1. వాయిదా తీర్మానము అనుమతి గురించి**

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, సుమారు 31 మంది లోకల్ బాడీస్ రిప్రజెంటేటివ్స్ ఇక్కడ ఉన్నారు. మనల్ని ఎవరు ఎన్నుకున్నారో వారు సుమారు 10 వేల మంది ఎంపిటిసిలు చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టారు. వాళ్లు చేసిన డిమాండ్సు మీద ప్రభుత్వం స్పందించాలని, తగిన చర్య తీసుకోవాలని దఫదఫాలుగా చెబుతున్నాము. ప్రభుత్వం ఏదైనా ఒక నిర్ణయం ప్రకటిస్తుందని అనుకుంటున్నారు. ప్రభుత్వం ముందుకు వచ్చి దీని మీద చర్చ జరిపించి, ఎంపిటిసిల డిమాండ్సును తప్పనిసరిగా ఎన్ని వీలైతే అన్ని ఆమోదించాలి. స్థానిక సంస్థలన్నీ నిర్వీర్యం అయిపోతున్నాయి. స్థానిక సంస్థల ఇంపార్టెన్సు తగ్గిపోయే పరిస్థితి ఉంది. పంచాయతీలు, మండలాల నిధులు, అధికారాలు ఏమీ లేని పరిస్థితి. ఆ నిధులు డైవర్టు అయిపోతున్నాయి. వారు ఆందోళన చేస్తున్నారు. వారికి అధికారాలు ఇచ్చి, సరైన నిధులు ఇచ్చి, మండలాలను, పంచాయతీలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి, ఒక ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవ ఛైర్మన్ గారు కూడా దీని మీద దృష్టి పెట్టాలి. 1/3 వ వంతు హౌసులో ప్రాధాన్యత కలిగిన విషయం. దీని మీద ఛైర్మన్ గారు శ్రద్ధ తీసుకుని ప్రభుత్వంతో ఒక హామీ ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : గవర్నమెంటు చేత పాజిటివ్‌గా స్టేట్‌మెంటు ఇప్పించండి. Issue can be solved.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈ విషయం చాలా ముఖ్యమైనది. ఎంపిటిసిల ధర్నా కార్యక్రమం జరుగుతోంది ఈ రోజు. వాళ్లకు అధికారాలు, నిధుల గురించి గతంలో కూడా చర్చించాము. కాని తగిన న్యాయం జరగలేదు. ప్రభుత్వం యొక్క హామీలు అమలు జరగడం లేదనే బాధతో ఈ కార్యక్రమం నడుస్తోంది. కాబట్టి ప్రభుత్వం ద్వారా ఒక ప్రకటన ఇప్పిస్తే బాగుంటుంది.

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, వీరి విషయమై ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవలసివుంటుంది. మిత్రులు చెప్పినట్లు ఇది చాలా ఆందోళన కలిగిస్తోంది. కేవలం ధర్నా అని కాదు. ప్రతి పంచాయతీ, ప్రతి జిల్లా పరిషత్‌లో ఆవేదన ఉంది. కాబట్టి మంత్రి గారితో ఒక స్టేట్‌మెంటు ఇప్పించాలి.

శ్రీ దాడి వీరభద్రరావు : మేము అడ్జర్నుమెంటు మోషను ఇచ్చాము. ప్రభుత్వం ముందుకు వచ్చి తగిన ప్రకటన చేయాలి. వారు ఆందోళనకు సిద్ధంగా ఉన్నారు. కౌన్సిల్‌లో ఏదో జరుగుతుందని వారు అనుకుంటున్నారు. అసెంబ్లీలో కంటే లోకల్ బాడీస్‌కు కౌన్సిల్‌లో ఎక్కువ ప్రాతినిధ్యం ఉంది.

అందువల్ల వారు ఇక్కడ ఎక్కువ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. ప్రభుత్వం ముందుకు వచ్చి, అవసరమైతే కృశ్చనవరును కొంత వాయిదా వేసి, ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఇదే విషయం ఇదే కౌన్సిల్‌లో చర్చ జరిగింది. మినిస్టరు గారు సమాధానం చెప్పారు. మినిస్టరు గారు ఇక్కడ లేరు. రాగానే వారి దృష్టికి తీసుకువస్తాము.

శ్రీ దాడి వీరభద్రరావు : ఇది ప్రాధాన్యత కలిగిన విషయం. దీని మీద ఇప్పటికే ఒక ప్రకటన చేస్తారని ఆశించాము. వారు ఆందోళన చేస్తున్న విషయం మీకు తెలుసు. ఇది కొత్త ఇష్యూ కాదు. చాలా పె ద్ద ఇష్యూ. ఎంపిటిసిల డిమాండ్సును నెరవేరుస్తామని హామీలు గత 4 సంవత్సరాల నుంచి చెబుతున్నారు. నిన్ననే చేస్తారని ఆశించాము. కాని కాలేదు. ఈవేళ మినిస్టరు గారు వచ్చేక చేస్తామని కాకుండా, మీలో ఒక మినిస్టరు ప్రకటన చేయండి. దీని మీద సానుకూలమైన ఒక ప్రకటన చేస్తారని ఆశిస్తున్నాము.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, దాడి వీరభద్ర రావు గారు సీనియర్ సభ్యులు. ఫ్లోర్ లీడర్. గతంలో మంత్రిగా పని చేశారు. మంత్రి గారు ఇక్కడ లేరు. అడ్జర్నుమెంటు మోషను ఇచ్చారు. ఒకసారి హౌసులో చర్చ జరిగిన దాని మీద అడ్జర్నుమెంటు మోషను ఇవ్వడం సంప్రదాయం కాదు. అయినా ఇచ్చారు, మీరు ఎలవ్ చేశారు, మాకు అభ్యంతరం లేదు. ఇది కొత్త సమస్య కాదు. ఆందోళన ఎవరు చేశారో అందరికీ తెలిసిన విషయమే. మేము ఆందోళన చేస్తున్నాము కాబట్టి మిని స్టరు గారిని పిలిపించండి అంటే ఎట్లా? వారు రాలేదు. వచ్చేక వారి దృష్టికి తెస్తాము.

శ్రీ దాడి వీరభద్రరావు : అన్ని పార్టీలకు చెందిన ఎంపిటిసిలు ఇక్కడ ఉన్నారు. ఒక పార్టీ అని కాదు. అన్ని పార్టీలకు చెందిన వారు ఉన్నారు. గతంలో ముఖ్యమంత్రి గారిచ్చిన హామీలే. వాటిని నెర వేర్చండి.

MR. CHAIRMAN :We will take up this matter under Rule 311 latter.

శ్రీ దాడి వీరభద్ర రావు : రక రకాల కమిటీలు వేశారు. ఒక పక్క ప్రభుత్వం చేసిన వాటిని హైకోర్టు శ్క్వాష్ చేస్తోంది. మినిస్టరు గారిని పిలిపించండి. కృశ్చనవరును కొంత అడ్జర్న్ చేసి ఈ సమస్యను పరిష్కరించండి.

MR. CHAIRMAN ; Under R.311, we will allow it . Your adjournment motion is disallowed.

Question no. 60 (1169) and Q. No. 30 (1189)

MR.CHAIRMAN : Question No.60 is postponed.
Question No. 30 (1189) is also postponed.

ఉ. 10.10

(తెలుగు దేశం సభ్యులు ఎమ్.పి.టి.సి.లకు అధికారాలు ఇవ్వాలి అంటూ నినాదాలు చేశారు)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, చట్ట సభల పట్ల అందరికి గౌరవం ఉంది. చట్ట సభల్లో అందరూ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలి. వారు ఒక ప్రధానమైన సమస్యను అడ్జర్న్‌మెంట్ మోషన్ ద్వారా ఇచ్చారు. మీరు దాన్ని డిజ్ అలౌ చేశారు. డిజ్ అలౌ చేసిన తరువాత ఆ అంశంపై డిస్కషన్‌కి ఫరధర్‌గా స్కోప్ లేదు. ప్రభుత్వం నుండి కూడా సభలో సంబంధిత మంత్రి గారు లేరు. వారు మరో రూపంలో వస్తే, ఛైర్మన్ గారు అనుమతి ఇస్తే, గవర్నమెంట్‌కి వారి స్టాండ్ ఏమిటో అరమరికలు లేకుండా చెప్పడానికి వీలుంటుంది. దాచుకోడానికి ఏమీ లేదు. మనకు ఉన్న అమూల్యమైన సమయాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి. ప్రతి రోజూ ఏదో ఒక కారణంతో సభా సమయాన్ని వృథా చేసుకొని, అందరు సభ్యులకు మాట్లాడడానికి సమయం లభించలేదని ఆవేదన పడి ప్రయోజనం లేదు. వీరభద్రరావుగారు మీరు ఆలోచన చేయండి. ఆ సమస్య ఉన్నది. దీనికి సంబంధించినంత వరకు మీరు ఛైర్మన్ గారితో మాట్లాడి అప్రాప్రియేట్ ఫారమ్‌లో రెయిజ్ చేయండి. సంబంధిత మంత్రి గారు సమాధానం చెప్పడానికి ఆస్కారం ఉంటుంది. మీరొకటి, నేనొకటి అని ఊరకే ప్రయోజనం లేని డిస్కషన్‌తో సమయం వృథా చేయవద్దు. సభా కార్యక్రమాలు నడవుకోడానికి మీరు సహకరించాల్సిందిగా కోరుతున్నాను. Let us go to the Question Hour.

MR.CHAIRMAN: Tomorrow I will post it under Rule 311.

శ్రీ దాడి వీరభద్రరావు : 1/3 సీట్స్ ఎమ్.పి.టి.సి.ల వారు ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వారి సమస్యల కంటే మ్యుమైనవి ఏమి ఉన్నాయి చర్చించడానికి. ఇది ముఖ్యమైన అంశం. ఎమ్.పి.టి.సి.లకు అధికారాలు ఇవ్వాలి.

శ్రీ కె. రోశయ్య : వీరభద్రరావు గారు గారు, ఒక మాట గుర్తు తెచ్చుకోవాలి. మాటకి మాట అంటూ పెరగడం మాకు ఇష్టం లేదు. కానీ తప్పడం లేదు. ఇక్కడ 1/3 ప్రాతినిధ్యం ఉంది, వారి సమస్యలు ఇక్కడ చర్చించకపోతే ఎట్లా అని అన్నారు. అసలు 1/3 కూడా వారికి అవకాశమే లేకుండా అసలు కౌన్సిల్‌నే రద్దు చేసింది మీరు. కౌన్సిలే అక్కరలేదని రద్దు చేసిన మీరు ఎట్లా మాట్లాడతారు? వారికి ప్రాధాన్యత ఇవ్వాలని కౌన్సిల్ కాన్‌స్టిట్యూషన్‌లో ఉంది. వారు కూడా సభలో ఉండాలని, వారి మాటలు కూడా వినాలని, మన చర్చలు రెండు సభల్లో కూడా జరిగితే సవ్యంగా ఉంటుందని మేము కౌన్సిల్‌ని మళ్లీ తీసుకువచ్చాము. దయచేసి కౌన్సిల్‌కి ఉన్న మర్యాదను కాపాడుకొందాము.

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి : పరిశీలించి చర్చించేందుకు అవకాశం ఇవ్వండి.

శ్రీ కె. రోశయ్య : వచ్చీ రాగానే నీవేది కావాలంటే, దానికి అనుమతిస్తే మర్యాద కాపాడుకోవడమా? నిబంధనల ప్రకారం నడుచుకొందామంటే మర్యాద ఉండదా. ఇది పద్ధతి కాదు. ఇప్పటికే 15ని.లకు పైగా సభా సమయం వృథా అయిపోయింది.

శ్రీ దాడి వీరభద్రరావు : హౌజ్‌ని ఏర్పాటు చేసిన ప్రయోజనం చేకూరాలంటే , ఏ ఏ ప్రజా ప్రతి నిధులు ఈ సభకి పంపించారో వారి సమస్యలపై మాట్లాడనక్కరలేదా? హౌస్‌ని ఏర్పాటు చేస్తే సరి పోదు. సమస్యలను చర్చించాలి.. అప్పుడే బాగుంటుంది.

(అంతరాయం)

MR. CHAIRMAN : Nothing will go on record.

(తెలుగు దేశం సభ్యులు ఎమ్.పి.టి.సి.లకు అధికారాలు ఇవ్వాలి...ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి అంటూ పలుమార్లు నినాదాలు చేశారు)

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, హౌజ్ ఆర్డర్‌లోకి తీసుకురండి. క్వశ్చన్ అవర్ అయిన తరువాత కావాలంటే డిస్కస్ చేయవచ్చు. ప్రజలకు సంబంధించిన సమస్యలు చాలా ఉన్నాయి. నలు గురైదుగురు సభ్యులు ఏదో ఒక అంశాన్ని పెట్టుకొని, రాజకీయ లబ్ధికోసం చేస్తున్న కార్యక్రమాన్ని ప్రోత్స హించరాదు. హౌజ్ ఆర్డర్‌లో ఉంటే సమాధానాలు చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

(అంతరాయం)

MR.CHAIRMAN : You are constantly disrupting the proceedings. This has been a regular feature.

శ్రీ దాడి వీరభద్రరావు : ప్రభుత్వం ముందుకు వచ్చి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

MR.CHAIRMAN : I have given sufficient time.

శ్రీ బొత్సా సత్యనారాయణ : హౌజ్ ఆర్డర్‌లోకి తీసుకురండి సార్. ప్రాధాన్యత కల అంశాలు చర్చించడానికి ఉన్నాయి. నలుగురైదుగురు సభ్యులు రాజకీయం కోసం చేస్తున్నారు. దయచేసి హౌజ్‌ని ఆర్డర్‌లోకి తీసుకురావాల్సిందిగా కోరుతున్నాను.

MR.CHAIRMAN: Number is not important. The important thing whether the Rules and Proceedures of the House are being followed or not.

శ్రీ పి.యాదగిరి : వారు రాష్ట్ర స్థాయిలో ఉద్యమం చేస్తుంటే, మీరు నలుగురైదుగురు సభ్యులు అంటారేమిటి?

**2. టి.డి.పి. సభ్యుల సస్పెన్షన్ గురించి**

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, తమరు ఇచ్చిన సూచనను దృష్టిలో పెట్టుకొని గౌరవ ప్రతిపక్ష నాయ కులు కూర్చొన్నారు. వారి ఆలోచన, వారి ధోరణి కూడా వారికి నచ్చినట్లు లేదు. సభలో గందరగోళం చేయడం, ప్రతిపక్షనాయకుడు సభను నడుపుకొందామన్న ధోర ణిలో కూర్చొన్న తరువాత, మీరు కూడా సభ్యతగా కూర్చోవాలి కదా. సభని ఆర్డర్‌లోకి తీసుకురండి. టైమ్ వేస్ట్ చేయడం ఇష్టం లేదు. వారు డిస్కషన్‌లో పార్టిసిపేట్ చేయాలను కొంటే ఒక ఫామ్‌లో వస్తే దానికి రిప్లై వస్తుంది. లేదంటే, మీ పద్ధతి ఎట్లా అంటే అట్లా త్వరగా వారిని బయటకు పంపించి కార్యక్రమాన్ని నడుపుకొందాము.

(తెలుగు దేశం సభ్యులు ఎమ్.పి.టి.సి.లకు అధికారాలు ఇవ్వాలి... ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి అంటూ పలుమార్లు నినాదాలు చేశారు)

MR.CHAIRMAN : Nothing will go on record.

(అంతరాయం)

I have to name the members.

శ్రీ దాడి వీరభద్రరావు : రాజకీయ లబ్ధి కోసం మాట్లాడుతున్నామని అంటున్నారు. ఎమ్.పి.టి.సి.లకు అధికారం ఇస్తామని రాజకీయ లబ్ధి పొందిన వారు కాంగ్రేస్ వారే. వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతున్నాను. మంత్రి గార్ని సభకు రప్పించండి. ఇది అత్యంత ప్రాధాన్యతకల అంశం.

మిస్టర్ ఛైర్మన్ : That Chapter is over. శాసనసభలో కూడా బిజినెస్ ఉంది. మంత్రి గారు అక్కడ ఉన్నారు. మరి అక్కడ జరిగే బిజినెస్‌ని ఏమి చేయమంటారు.

SRI K. ROSAIAH : Sir, If you permit me, I will move the resolution.

ఉ. 10.20

(అంతరాయం )

అధ్యక్షా, నాకు గాని, గవర్నమెంటుకుగాని సభ్యులను బయటకు పంపించి సభ నడుపుకోవాలని ఆలోచన లేదు. మేము ఎన్ని విధాలుగా చెప్పినా, ఎన్ని విజ్ఞప్తులు చేసినా వారు పేచీలు పెడుతూనే ఉన్నారు. వారు మేం పట్టిన కుందేటికి మూడే కాళ్లు అంటున్నారు. మంత్రిని అక్కడి నుంచి ఇక్కడకు రమ్మంటారు. మేం లేచి మాట్లాడిన దానికి జవాబు చెప్పమంటారు. నిబంధనలతో సంబంధం లేదంటారు. మన సభకు ఉన్నటువంటి రూల్సుతో పని లేదు. మా ఇష్టం వచ్చినట్లుగా నడవాలంటే సాగదు ఇది . దయచేసి తమరు అనుమతి ఇస్తే , వారికి బయట ఏదో పని ఉన్నట్లుంది

Sir, with your permission, I beg to move :

"The Under Sub-Rule 2 of Rule 308 of Ad-hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council the following Members named by the Hon'ble Chairman be suspended from the service of the House for today".

1. Sri Chennadi Sudhakar Rao,
2. Sri Ibrahim Bin Abdullah Masquati,
3. Smt. Masala Padmaja,
4. Sri Palle Raghunatha Reddy,
5. Sri Sidda Raghava Rao,
6. Sri Chigurupati Varaprasad,
7. Sri Pogaku Yadagiri,
8. Sri Anumula Revant Reddy.

(గౌరవ ప్రతి పక్ష సభ్యులు, శ్రీ పి. యాదగిరి, శ్రీమతి మసాల పద్మజ, శ్రీ పల్లె రఘునాథ రెడ్డి గారలు ఎమ్‌పిటిసిలకు అధికారాలు ఇవ్వాలి, ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలి. అంటూ నినాదాలు చేస్తూ ఛైర్మన్ పోడియంలోకి వచ్చి కూర్చున్నారు.)

(అంతరాయం)

MR.CHAIRMAN : Motion moved. The question is:

"That the Members named be suspended from the service of the House for to-day".

( P a u s e )

The motion was carried and the following Members were suspended from the service of the House for one day i.e., on 24-03-2008.

| | |
|---|---|
| 1 | Sri Chennadi Sudhakar Rao, |
| 2 | Sri Ibrahim Bin Abdullah Masquati, |
| 3 | Smt. Masala Padmaja, |
| 4 | Sri Palle Raghunatha Reddy, |
| 5 | Sri Sidda Raghava Rao, |
| 6 | Sri Chigurupati Varaprasad, |
| 7 | Sri Pogaku Yadagiri, |
| 8 | Sri Anumula Revant Reddy. |

MR.CHAIRMAN : The Members who are named and suspended may kindly leave the House.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా,

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, వారిని బయటకు పంపించడం . వారు వెళ్లి పోవడం బాగలేదు సార్.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నాగేశ్వర రావు గారు ఒక మాట అన్నారు. మనం వారిని పంపించి సభ నడుపుకోవడం బాగాలేదండీ అని. బాగుందని పొరపాటున కూడా చెప్పడం లేదు. నిద్రలో కూడా అనుకోవడం లేదు. బాధా హృదయంతో , తప్పని పరిస్థితులలో, సభను నడపాలి కాబట్టి , ప్రజా సమస్యలు ఎన్నో చర్చించాలి కాబట్టి , నలుగురు మనుషులు సభ మొత్తాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుంటాం, మా ఇష్టం వచ్చినట్లుగా నడుపుతాం అని అడ్డగిస్తూ ఉంటే, ఇది పద్ధతి కాదని ఎంతచెప్పినా, బహుశా మీరు సైలెంట్‌గా చెప్పి వుంటారు. మేం బాహాటంగా చెప్పాం. ఏం చెప్పినా వినడం లేదు. ఏం చేయమంటారు? సభను రద్దు చేసుకుందామా? ఆ నలుగురికోసం. అది కూడా కాకుండా, వారు పెత్తనం చేసిన వారు. వారు పెత్తనం చేసిన కాలంలో ఏరకంగా చేశారో లోకానికంతటికీ తెలుసు. అది ఇప్పుడు చర్చనీయాంశం కాదు. ఒక ఫార్మ్‌లో వచ్చి మీకు నోటీసు ఇస్తే, తమ ద్వారా, తమ అనుమతి తీసుకుంటే సంబంధిత మంత్రి కూడా తమ గవర్నమెంట్ స్టాండ్ ఏమిటో చెబుతారు అంటే, అప్పటి వరకూ మేం ఓపిక పట్టలేము, సభను, ఈ కార్యక్రమాలను నడవనీయం

అంటే ఎలా ధర్మం అండీ ? సీతారాములు గారు ఇష్యూ ప్రధానం అయింది అంటున్నారు. ఏది ప్రధానమైంది కాదు. ఇవ్వాళ మన హౌస్‌లో క్వశ్చనవర్‌లో ఉన్న ఇష్యూలు ప్రధానం కావా?

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, రోశయ్య గారు సభను నడిపించడానికి అదో మార్గమని చెప్పారు. వియ్ అగ్రీ సార్. కానీ వీలైనంతవరకూ సభ్యులంతా ఉంటే మంచిదన్న అభిప్రాయంతో చెప్పడం జరిగింది. సస్పెన్షన్ చేయకుండా, 5 నిమిషాలు సభను అడ్జర్న్ చేసి కూడా మళ్లీ సభను నడుపుకోవచ్చు. సభను ఆర్డర్‌లో పెట్టుకోవచ్చు.

మిస్టర్ ఛైర్మన్ : మీరు 5 నిమిషాలన్నారు. ఆల్ రెడీ ఇప్పుడు 25 నిమిషాలు. నేను వారికి 25 నిమిషాలు అవకాశం ఇచ్చాను. I have given 25 minutes సీతారాములూ ఏమిటండీ? ఏం చెబుతారు?

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, ఈ విషయం మీద.

మిస్టర్ ఛైర్మన్: నోనో ఈ విధంగా అయితే, చర్చలు అనవసరం. మినిష్టరు గారి సమాధానం అనవసరం. దేని గురించి అండీ? అయిపోయిన పెళ్లికి మేళం అంటారు. Let them come in a proper form, I will post it for to-morrow,.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, నేను వాకౌట్ చేస్తానండీ. వాకౌట్ చేస్తున్నాను.
( సభ్యులు శ్రీ సిహెచ్. సీతారాములు సభనుండి వాకౌట్ చేశారు. )

**నక్షత్ర గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు**
**పంచాయతీలకోసం భవనాల నిర్మాణం**

ప్రశ్న నెం. 58 (683):
సర్వశ్రీ
గిడుగు రుద్రరాజు,
యలమంచిల వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్,
పల్లె రఘునాథ రెడ్డి
అనుముల రేవంత్ రెడ్డి,
చెన్నాడి సుధాకర్ రావు,
నిమ్మకాయల చిన రాజప్ప,
బొమ్మి రెడ్డి రాఘవేంద్ర రెడ్డి.:

గౌ. గృహ నిర్మాణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఇందిరమ్మ కార్యక్రమం కింద పంచాయితీలు, గ్రామ సమాఖ్య (ఫెడరేషన్లు)ల కొరకు భవనాలు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఇప్పటి వరకూ నిర్మించిన భవనాల సంఖ్య ఎంత?

గౌ. గృహ నిర్మాణ శాఖ మంత్రి ( శ్రీ టి. జీవన్ రెడ్డి)
అధ్యక్షా,
అ) అవునండీ.

ఆ) నిర్మాణం పనులు ఇంకా ప్రారంభం కావలసి వున్నాయి.

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది మహిళలు మహిళా పొదుపు సంఘాలలో సభ్యులుగా ఉన్నారు. ఈ వివిధ రంగాలలో వారు చేస్తున్న యాక్టివిటీ స్‌ను దృష్టిలో పెట్టకుని ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం వాళ్లందరికీ గ్రామ పంచాయితీలలో ఒక స్థానాన్ని కల్పించి , కొంత ఎకామిడేషన్ ఏర్పాటు చేసి, వారు చేసుకునే కార్యకలాపాలకు వెసులు బాటు కల్పించాలనే నిర్ణయం తీసుకున్నందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభి నందిస్తున్నాను. అయితే, మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడిగేది ఏమిటంటే అధ్యక్షా, గత సంవ త్సరం నుంచి వివిధ గ్రామ పంచాయితీలలో మహిళా స్వయం సహాయక సంఘాలకు అదనపు గదు లను ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. ఇప్పటి వరకు ఎన్ని గ్రామ పంచాయితీలలో ఈ అదనపు గదులను ఏర్పాటు చేశారు? అవి ఏర్పాటు చేయడానికి ఏవైనా నిర్దిష్టమైన విధి విధానాలున్నాయా? ఉంటే ఏ మేరకు వాటిని ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పి చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, ఎక్కడైతే పంచాయతీ భవనంలేదో అక్కడ ఆ గ్రామంలో ప్రభుత్వం ఒక పంచాయతీ భవనాన్ని నిర్మించాలని, ఎక్కడైతే, గ్రామంలో గ్రామ సమితికి భవనాలు లేవో మహిళా సాధికారత కోసం ప్రయత్నం చేస్తున్న వారికి కూడా కార్యకలాపాలు చేసుకోవడా నికి, సమావేశాలు చేసుకోవడానికి భవనం ఉండాలని ఒక యోచన చేసి ఒక నిర్ణయం తీసుకోవడం జరి గింది. ఆ నిర్ణయం కూడా , ఇందిరమ్మ కార్యక్రమాలు ఏ విధంగా ఫేజ్డ్ మేనర్‌లో చేయడం జరు గుతోందో, అదే విధంగా దీనికి కూడా మూడు భాగాలుగా విభజించి 3 ఫేజ్‌లలో చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లేని చోట్ల కొత్త భవనాలను నిర్మించాలని, ఉన్న చోట్ల సెల్ఫ్ హెల్ప్‌డ్ గ్రూప్పుకి కొత్త భవనాలను నిర్మించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అలా కాకుండా, పంచాయతీ భవనాలు లేని చోట్ల కొత్తగా కడుతున్న భవనాలలోనే ఈ సెల్ఫ్ హెల్ప్‌డ్ గ్రూప్పుకి అదనంగా ఒక గదిని కేటా యించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ ఇందిరమ్మ కార్యక్రమంలో మొత్తం రాష్ట్రంలో 8 వేల37 గ్రామాలున్నాయి. అందులోఇప్పటికే 5 వేల 671 గ్రామాలలో గ్రామ పంచాయితీలు ఉన్నా యని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రెండు విధాలుగా ఈ గ్రామ పంచాయితీ లను విభజించడం జరిగింది. రెండు వేల జనాభా పైన ఉన్న గ్రామాన్ని ఒక కేటగిరీగా, 2 వేల లోపున్న గ్రామాన్ని ఒక కేటగిరీగా విభజించడం జరిగింది. ఆ ప్రకారంగా 2 వేల జనాభా పైన ఉన్న గ్రామాలు 785 గ్రామాలున్నాయి. 2 వేల జనాభా లోపున్న గ్రామాలు 1581 గ్రామాలున్నాయి. ఈ 785 గ్రామా లలోనూ పంచాయితీ భవనం నిర్మించడానికి రూ. 5 లక్షలు, 2 వేల జనాభా లోపున్న గ్రామాలలో భవ

నాన్ని నిర్మించడానికి రూ. 4 లక్షల 50 వేలను ఇచ్చి, అందులోనే ఒక గదిని సెల్ఫ్‌హెల్ప్‌డ్ గ్రూపు వారికి కేటాయించాలని పొందుపరచడం జరిగింది. అంతేగాకుండా, ఈ 8 వేల37 గ్రామాలలో 5 వేల 671 గ్రామాలలో ఎక్కడైతే పంచాయతీ భవనాలున్నాయో అక్కడ ఈ సెల్ఫ్ హెల్పుడు గ్రూపులకు రూ. 2 లక్షలతో ఒక భవనాన్ని నిర్మించాలన్నది ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని రెండవ విడతలో పొందుపరుస్తున్నాము.

ఉ. 10.30

అయితే వీటికన్నింటికీ కూడా యాక్చువల్‌గా ముందైతే, ఈ ప్రిఫ్యాబ్రికేటెడ్ లేదా ప్రికాస్టింగ్ టెక్నాలజీ, క్రొత్త టెక్నాలజీ ద్వారా ఈ భవనాలన్నింటినీ నిర్మిద్దామని ఆలోచన చేసి, వీటన్నింటికీ కూడా టెండర్స్‌ని కూడా పిలవడం జరిగింది. అయితే ఇవి స్కాట్టర్డ్‌గా ఉండడంవల్ల, ఒకేదగ్గరకాకపోవడం వల్ల ఎవరూ కూడా ముందుకు రావడం జరగలేదు. అందుకు ట్రెడిషనల్‌గా ఏదైతే మనం భవనాలు నిర్మించుకుంటున్నామే, అదేవిధంగా ఈ భవనాలు నిర్మించాలని ఆలోచన చేశాము. దీనికి సంబంధించి ఆయా జిల్లా కలెక్టర్లకి, వీటికి సంబంధించిన వాటిని ఐడెంటిఫై చేసి, వారికే ఈ బదలాయింపు చేసి, అక్కడున్న స్థానిక ఏజన్సీల ద్వారా, మరి ముఖ్యంగా పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్ ద్వారా, ఈ భవనాలను నిర్మించాలని యోచన చేస్తున్నాము. ఒకవేళ వారికి పని వత్తిడి ఎక్కువగా ఉంటే, ఇంకా అదనముగా ఈ కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీస్ చేసే డిపార్ట్‌మెంట్స్ ఏవైతే కలెక్టర్ ఆలోచనలో available departments వుంటాయే, వారికి అప్పచెప్పి, వారి ద్వారా చేయాలని ప్రభుత్వం నిర్నయించిందనే విషయాన్ని గౌరవ సభ్యులకు తమద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ బి.కమలాకర్ రావుః అధ్యక్షా, ఈ ఆదర్శవంతమైన ఇందిరమ్మ గ్రామాలలో జనాభా రెండు వేల కన్నా ఎక్కువగా ఉన్న గ్రామాలల్లో, ఈ సామానత్వంతోబాటు పాఠశాలలకు మనము బిల్డింగ్స్ కడుతున్నామా? అలాగే పిల్లలు అడుకోవడానికి ఆట స్థలాలు కేటాయిస్తున్నామా? విద్యాలయాలతోబాటు వైద్యాలయాలకు ఏమైనా ప్రొవిజన్ కల్పిస్తున్నామా? ఈ గ్రామాలు ఆదర్శవంతంగా ఉండటానికి, పిల్లలు పెద్దలు అందరూ బాగా ఉండటానికి, అన్ని విషయాలు మనం కూలంకషంగా ఋజువుచేసి, ఫ్యూచరిస్టిక్‌గా మనం ఏ కార్యక్రమాలు జరుపుకోవడానికి అవకాశాలున్నాయో, అవన్నీ మనం పరిశీలించి, మన గవర్న్‌మెంట్ నిర్ణయాలు తీసుకుంటుందా? అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బోత్సా సత్యన్నారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ ప్రశ్నతోబాటు అదనముగా పాఠశాలలు నిర్మిస్తున్నామా? ఆట స్థలాలను నిర్మిస్తున్నామా? అని వారు అడగడం జరిగింది. వారడిగిన ప్రశ్న, ఈ ప్రశ్నతో అది ఉత్పన్నం కాదు. కాబట్టి, వారడిగిన ప్రశ్నను నేను సంబంధిత మంత్రిగారికి ఈ విషయాలను తెలియజేసి, అదేమైనా ఉంటే వారికి వ్రాతపూర్వకంగా తెలియజేయమని చెపుతాను, లేదు దయచేసి ఇంకో ప్రశ్న గనుక దానిమీద వేసినట్లయితే, దానిమీద ఆన్సరు ఆ సంబధిత మంత్రిగారు చెప్పడానికి అవకాశం ఉంటుందని తమద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, ఇందిరమ్మ గృహాల నిర్మాణం జరుగుతున్న సందర్భంగా, ఇదివరకే పాఠశాలల విషయంలో వేరే మంత్రిగారు సమాధానం ఇస్తారన్నట్లుగా చెప్పారు. గ్రామాలలో

గ్రంధాలయాలు లేవు, గ్రంధాలయాల ఉద్యమంలో మొదటినుంచి, మనం ఎంతో ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ప్రభుత్వం మనది. కాబట్టి, అందుకొరకు ఈ ఇందిరమ్మ గృహాల నిర్మాణాల సందర్భంగా, తప్పనిసరిగా గ్రంధాలయాల నిర్మాణం కూడా జరగాలి. దానికి ప్రత్యేకంగా గృహనిర్మాణ శాఖ మంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని, ఎట్లనైతే ఈ సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు భవనాలు నిర్మాణం చేస్తున్నారో, గ్రంధాలయాలకు కూడా భవనాల నిర్మాణం చేయాలి. గ్రంధాలయాలు ఏర్పాటు చేస్తారా? లేదా అనేది గ్రంధాలయాల శాఖా మంత్రిగారు చెపుతారు గాని, భవననిర్మాణం మాత్రం మీదగ్గర జరగాలి, ఆవిధంగా జరిగేటట్లు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాము.

శ్రీ బోత్సా సత్యన్నారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులిచ్చిన సూచనను తప్పకుండా పరిగణనలోకి తీసుకొని, వారు చెప్పిన విషయాన్ని రేపు జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవాడానికి ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తాను.

## SETTING UP OF SUBSTATIONS AND TRANSFORMERS

Q NO. 94 (1091)

Sri Gandra Venkata Ramana Reddy,

Will the Minister for Energy be pleased to state:

a) The measures being taken to supply quality power to the farmers;
b) The number of 31/11 KV, 132/11 KV sub-stations and transformers set up till the year 2004 in the state; and
c) The total number of 32/11 and 132/11 KV sub-stations and transformers set up after 2004?

MINISTER FOR ENERGY & COAL, MINORITIES WELFARE, WAKF, URDU ACADEMY (SRI MOHAMMED ALI SHABBER)

a) The following measures are being taken for supplying quality power to the farmers.

1) Providing of minimum 7 hrs./ day of power supply to agriculture sector.

2) Implementation of High Voltage Distribution System (HVDS)

3) Implementation of DSM measures viz. fixing of capacitors to agriculture pump sets, fixing of HDPE or RPVC piping suction and / delivery etc.

4) Timely replacement of distribution transformers in case of failure.

b) & c):

| Item. | Achievement up to March, 2004 | Achievement after 2004 to till January, 2008 |
|---|---|---|
| 132/33 KV Substations. | 210 | 48 |
| 33/11 KV substations | 2,329 | 615 |
| Power transformers at 132 KV level. | 419 | 109 |
| Power transformers at 33 KV level. | 3,329 | 885 |
| Distribution Transformers (DTRs) | 3,23,033 | 2,33,375. |

శ్రీ జి.వెంకట రమణా రెడ్డిః అధ్యక్షా, ప్రభుత్వం రైతుల పట్ల చాలా ఉదారంగా 7 గంటలు ఉచిత విద్యుత్, విద్యుత్ బకాయిల మాఫీ చేస్తునే, ఎక్కడైతే లో-ఓల్టేజ్ ఉందో అక్కడ సబ్-స్టేషన్లు ఏర్పాటు చేస్తుందని మంత్రిగారు చెప్పిన సమాధానానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇచ్చే 7 గంటలు రెండు షిఫ్టులలో రాత్రి, ఉదయం అని ఇస్తున్నారు, కాబట్టి కమర్షియల్ క్రాప్స్ ఎక్కడైతే వేసుకుంటారో, అలాంటి రైతులకు వరంటే 7 గంటల నైట్ ఇచ్చినా పర్వాలేదుగాని, ప్రతి, మిరప మిగతా కూరగాయలు పండించే రైతులకు 7 గంటలు ఉదయం పూటనే ఇవ్వాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

అదేవిధంగా, ప్రభుత్వం సబ్-స్టేషన్ల నిర్మాణానికి డబ్బులు వెచ్చిస్తున్నప్పటికీ సకాలంలో వాటిని పూర్తి చేయడంలో కొంత జాప్యం జరుగుతుంది. ఉదాహరణకి మా పరకాల నియోజకవర్గం చిట్యాల మండలంలో 132/11 సబ్-స్టేషన్కు, దాదాపు సంవత్సరంన్నర క్రితం నిధులు కేటాయించినప్పటికీ కూడా, ఇప్పటికీ ఆ యొక్క పనులు కార్య రూపం దాల్చలేదు. కాబట్టి, ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధికి ఇది కొద్దిగా అవరోధంగా వుంది కాబట్టి, ఇచ్చిన నిధులను, పనులకు సకాలంలో పూర్తిచేసి, రైతులకు మేలైన విద్యుత్ను ఇప్పించడంలో, సబ్-స్టేషన్ల నిర్మాణంలో కొంత వేగవంతం చేయాల్సిందిగా తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు 7 hours power రాత్రికాదు, పగలే కావాలని కోరడం జరిగింది. ఈరోజైతే నిన్నా మొన్నా వర్షాలు రాబట్టి, కొద్దిగా లోడ్ తగ్గిన విషయం వాస్తవం. కాని three days back అంటే శనివారం నాడు, మన రాష్ట్రంలో లోడ్, రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ కనీవినీఎరుగనిరీతిలో ఎలక్ట్రిసిటీ డిమాండ్ 199 మిలియన్ యూనిట్స్ అంటే, మెగావాట్లలో 8,166 మెగావాట్ల వరకు రావడం. బహుశా మన రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ రాలేదు. అయినా, ఎఫిషియన్సీగా కొన్ని చోట్ల one spell, కొన్నిచోట్ల two spells, 7 hours supply చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి ఉందని కూడా తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

కాని, నిన్నామొన్నా వర్షాలు రావడంతో 199 నుంచి తగ్గింది. మేము పూర్తిగా ప్రయత్నం చేస్తున్నాం. జిల్లా యస్.సి.పిలకు ఆదేశాలు ఇచ్చినాం. లోకల్‌గా మీ జిల్లా యూనిట్ రైతుతో మాట్లాడుకొని, ప్రజాప్రతినిధులతో మాట్లాడుకొని, అవసరాలను బట్టి మీరు నిర్ణయాలను తీసుకోండని, వాళ్లకు అధికారాలు ఇవ్వడం జరిగింది.

అందరికీ సైమల్‌టేనియస్‌గా డేలో కావాలంటే, డేలో ఇవ్వలేము. కొన్ని సమయాలలో రొటేషన్ సైకిల్ ప్రకారంగా 7 hours ఒక వారం రాత్రి వస్తుంది, ఒక వారం మధ్యలో వస్తుంది, ఒక వారం పగలు వస్తుంది. ఇట్లా రొటేషన్ చేసినాము. ఎక్కడైనా మీకు ఇబ్బంది ఉంటే, మేము S.Es కు all Superintendent Engineer of Operations కి instructions ఇచ్చినాము.

ఉ. 10.40

అక్కడ లోకల్ ప్రజా ప్రతినిధులు, రైతులతో మాట్లాడుకుని వాళ్లకు కావలసిన టైం ద్వారా adjustment చేసుకోమని చెప్పినాము, మరి ఈ రోజు అందరు adjust అవుతున్నారు . ఎక్కడైనా ఇబ్బంది ఉంటే గౌరవ సభ్యులు నాకు తెలియజేస్తే తగు చర్యలు తీసుకుంటాను .

రెండవది అధ్యక్షా, చిట్యాల సబ్ స్టేషన్ గురించి చెప్పారు, నేను తక్షణమే వెళ్లి అధికారులకు ఆదేశాలు ఇస్తాను . ఎందుకు కంప్లీట్ కాలేదో ఆ డీటైల్స్ కూడా తమరి ద్వారా గౌరవ సభ్యులకు తక్షణమే పంపించి ఎక్కడైనా టెక్నికల్ ప్రాబ్లం ఉంటే రెవ్యూ చేసి వెంటనే దాన్ని పూర్తి చేస్తానని కూడా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ సింగం బసవ పున్నయ్య:- అధ్యక్షా, విద్యుత్తు నాణ్యతలో క్యాటగిరీస్ ఉంటాయని మాకు ఇంతవరకు తెలియదు. ఆ విధంగా ఉన్నట్లయితే మంత్రిగారు ఎన్ని రకాల విద్యుత్తులు ఉన్నాయో చెబితే మంచిది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ :- అధ్యక్షా, లో ఓల్టేజి చాలా ఉంటుంది . ఆ లో ఓల్టేజి మనకు ఇప్పటి వరకు మన రాష్ట్రంలో ఎలక్ట్రిసిటీ ఇంట్రడ్యూస్ అయినప్పుటి నుంచి ఇప్పటి వరకు 3 లక్షల 23 వేల 33 ట్రాన్సుఫార్మర్సు 2004 వరకు ఇచ్చాము . ఈ మూడున్నర సంవత్సరాల పీరియడ్ చూస్తే 72 శాతం ట్రాన్సుఫార్మర్సు అదనంగా ఇచ్చారు అంటే నాణ్యమైన కరెంటు.

శ్రీ చుక్కా రామయ్య:- ఈ సమస్య రైతులకు సంబంధించిందే కాదు. వచ్చే రెండు మాసాలు విద్యార్థులకు కూడా ప్రధానమైన రోజులు నెల రోజులు కాబట్టి రెండు నెలలు మాత్రం కరెంటు హాస్టళ్లన్నింటికీ, పిల్లలందరికీ మీరు సప్లై చేయడానికి ఏమైనా గ్యారంటీ ఇవ్వగలుగుతారా అని అడుగుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు మనకు రబీ సీజన్ మొదలు కాక ముందే మా ఎనర్జీ డిపార్టుమెంటుతో రెవ్యూ తీసుకొని ఈ సంవత్సరం రబీలో రైతులకు కానీ, వ్యవసాయదారులకు కానీ, డొమెస్టిక్ కలెక్షన్ కానీ, డొమెస్టిక్‌లో విద్యార్థులకు నైట్ టైములో కానీ, డే

టైములో కానీ ఎక్కడా ఇబ్బంది రాకూడదు అని ఆదేశించారు. ఎనర్జీ డిపార్టుమెంటు 2,768 crores అదనపు అడీషనల్ ఫండ్ అడిగింది. రెగ్యులర్ మన సబ్సిడీ 15 వందల కోట్లు ఉంటే అదే కాకుండా 2,700 crores additional funds బహుశా మన భారత దేశంలో ఏ రాష్ట్రం కూడా అడీషనల్ ఫండ్సు ఇవ్వలేదు . కానీ గౌరవ ముఖ్యమంత్రిగారు ఇవ్వడం వల్ల ఈ రోజు నేను ఇంత గట్టిగా assurance ఇవ్వగలుగుతున్నాను. ఎక్కడ కూడా పవర్ కట్ ఉండదు. విద్యార్థుల గురించి ఎక్కడా ఇబ్బందది రాకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వం ఉంది. ఎగ్జామినేషన్ దృష్టిలో పెట్టుకుని ఇన్ని వేల రూపాయలు ఎనర్జీ డిపార్టుమెంటుకు ఇచ్చి విద్యార్థులకు కానీ, వ్యవసాయదారులకు కానీ ఎక్కడ కూడా పవర్ కట్ లేకుండా చూస్తాం.

డా. కె. నాగేశ్వర్:- అధ్యక్షా, ప్రభుత్వం నుంచి ఒక హామీ ఇవ్వమని చెప్పండి. ఎక్కడన్నా పవర్ కట్ ఉంటే ఆ అధికారులను సస్పెండు చేస్తామని చెప్పమనండి. పవర్ కట్ ఉందో లేదో మేము చూపెడతాము. అబద్దాలు ఎందుకు అధ్యక్షా? మేము డబ్బులు కాదు అడిగేది. విద్యార్థులకు పరీక్షలు ఉన్నాయి పవర్ కట్ లే కుండా చూడమని అడుగుతున్నాము.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ :- అధ్యక్షా, ఇది పవర్ . ఏదైనా గాలి వచ్చినా రెండు వైర్ల మధ్యలో ఉన్నాగానీ, లేకపోతే వర్షాలు ఎక్కువ పడటం వల్ల కానీ లేకుంటే బ్రేకర్ ఫెయిల్ అవ్వడం కానీ ట్రాన్సుఫార్మర్ ఫెయిల్ అవ్వడం కానీ కొంచెం టెక్నికల్ ప్రాబ్లమ్ రావడం కానీ అలాంటిది సాంకేతికంగా ఒకటి రెండు గంటలు పవర్ కట్ ఉంటుంది అధ్యక్షా. పవర్ కట్ అంటే రెగ్యులర్‌గా ఇన్ని గంటల నుంచి ఇన్ని గంటలు పవర్ కట్ చేయడము. ఒక్కొక్కసారి మెయింటెనెన్సు కూడా తీసుకుంటారు అధ్యక్షా. ఏదైనా ఒక ఏరియా బందు చేస్తే ఒకటి రెండు రోజులు మెయింటెనెన్సు తీసుకొని ట్రాన్సుఫార్మర్సు ఆయిల్ చేంజింగ్ విషయంలో కానీ, చెట్ల కొమ్మలు కొట్టేయడం విషయంలో కానీ సమయం పడుతుంది కాబట్టి దాని గురించి పేపర్లో ఇస్తాము రెండు గంటలు, నాలుగు గంటలు ఫలానా ఏరియాలో పవర్ కట్ ఉంటుందని. గౌరవ నాగేశ్వర్ గారికి తెలియజేసేది ఏమిటంటే అలాంటి అలాంటివి ఒకటి రెండు సార్లు ఏదైనా చిన్న చిన్న సమస్యలు ఉండవచ్చు. కానీ రెగ్యులర్‌గా పవర్ కట్ లేదు. పవర్ కట్ లేని రాష్ట్రం భారతదేశంలో మన రాష్ట్రం ఒక్కటే. అది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.

శ్రీ దాచూరి రామిరెడ్డి:- ఎన్ని రాష్ట్రాలలో ఈ పవర్ కట్ ఉన్నదో మంత్రిగారు చెబుతారా?

శ్రీ చుక్కా రామయ్య:- అధ్యక్షా, నిన్ననే రెండు హాస్టల్స్ తిరిగాను, ఆ హాస్టల్స్‌కు నేను వెళ్లే వరకు 6.00 గంటల సమయం. అక్కడ కరెంట్ ఫెయిల్ అయింది. బహుశా మీరు వర్షాల వల్ల ఆ విధంగా జరిగింది అని అంటారని నాకు కూడా తెలుసు. అప్పటికి వర్షం లేదు. హైదరాబాదులో వర్షం ఉన్నది కానీ నేను ఆ ప్రాంతంలో ఉన్నప్పుడు అక్కడ వర్షం కూడా లేదు. బ్రేకు ఎందుకు అయిందని నేను అడగడం లేదు. బ్రేక్ అయినప్పుడు క నీసం హాస్టల్స్ కన్నా జనరేటర్స్ సప్లై చేయాలన్న కోరిక ఉన్నదా అని అడుగుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ :-అధ్యక్షా, అసలు పవర్ కట్ లేనప్పుడు జనరేటర్స్ సమస్య రాదు. ఒకవేళ గౌరవ సభ్యులు చెప్పినట్లు ఒకవేళ కరెంటు ఎక్కడైనా పోయినట్లయితే నేను వెరిఫికేషన్

చేసి మళ్లీ అలాంటి సమస్య రాత్రి పూట రాకుండా చూస్తానని కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను .

MR.CHAIRMAN : Question No. 153 will be taken - up at the end of the business.

**BRIDGE ON HLC**

Q. NO. 100 (1200)

Sri Yellareddigari Sivarami Reddy and Sri G. Thippe Swamy,

Will the Minister for Roads & Buildings be pleased to state:
(a) Whether it is a fact that the HLC Bridge in between Manyam - Kallekallu is not in a good condition;
(b) Whether there is any proposal to construct a new bridge in the said place; and
(c) If so, the action taken in the matter?

MINISTER FOR TRANSPORT, ROADS & BUILDINGS (SRI KANNA LAKSHMI NARAYANA) :

(a) Yes Sir, the aquiduct is old and constructed in the year 1968.
(b) Yes Sir,
(c) The Irrigation Department is restricting the movements of vehicles with heavy load, as this Aquduct is old. Due to objection by the Irrigation Department, it is decided to take up a HLB separately by the R&B Department. The preliminary investigation and soil exploration is in progress.

శ్రీ వై. శివరామిరెడ్డి:- దీని importance ను బట్టి 26.12.2006 లో సి.యం పేషీ నుంచే దాని ప్రాధాన్యతను బట్టి ఆ రోజే concerned officers ను పంపిస్తే అది 7.2.2005 లో వచ్చింది అధ్యక్షా. Already investigations అయిపోయాయి. వాటిని ప్రిన్సిపాల్ సెక్రటరీకి కూడా అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్‌కు పంపడం జరిగింది . దాని తర్వాత ఈ బడ్జెట్‌లో పెడుతున్నారా లేదా అని ఆయన ఏదో కొర్రీ వేస్తే మళ్లీ return పంపించడం జరిగింది . 1968 లో కట్టినారు అని మంత్రిగారు చెప్పారు. ఇప్పటి వరకు R & B బ్రిడ్జి అక్కడ లేకపోవడం దురదృష్టం. కనీసం సుమారు రెండు మూడు లక్షల ఎకరాలకు drinking water purpose కు అయితేనేమీ, ఇరిగేషన్‌కు అయితేనేమీ చాలా ఇబ్బందిగా ఉంటుంది. అనంతపురం అసలే వెనుకబడిన జిలా. ఏ ఇబ్బందులు వచ్చినా అనంతపురం కానీ కడప కానీ ఈ యొక్క నీరు పోయే పరిస్థితే ఉండదు. దయచేసి దాన్ని బడ్జెట్‌లో పెడుతున్నారా లేదా? ఎప్పటిలోపట దీన్ని కట్టడానికి నిర్ణయం తీసుకుంటారు. అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ ఇచ్చి ఎప్పటిలోగా టెండర్లు పిలుస్తారు, దాని గురించి చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి . జీవన్ రెడ్డి:-:-అధ్యక్షా, వాస్తవంగా ఇది అక్విడక్టుకు సంబంధించింది, ఇరిగేషన్ శాఖకు చెందినటువంటి. దానికి సంబంధించి లింక్ చేసే ఒక రోడ్డు కూడా గతంలో పంచాయతీరాజ్ డిపార్టుమెంటులో ఉన్నటువంటిది. తదుపరి కాలంలో దాన్ని R & B శాఖ చేపట్టడం, ప్రస్తుతం ఉన్న రోడన్ల R & B శాఖ నిర్మాణం చేయడం జరిగింది. అక్విడక్టుగా అది సాగు నీటికి సంబంధించి కాబట్టి దానిని మరి Traffic road clearing transportation కు వాడినట్లయితే ప్రమాదకరంగా

ఉంటుందనే ఒక భావనతోని ఇరిగేషన్ శాఖ వారు హెవీ లోడ్సు వెహికిల్సును నిరోధించడం జరిగింది అధ్యక్షా. దాని స్థానంలోనే హై లెవల్ బ్రిడ్జి ఒకటి R & B శాఖ ద్వారా నిర్మాణం చేయాలని తలంచడం జరిగింది. దానికి సంబంధించిన investigtions కూడా take-up చేశాము అధ్యక్షా. దాదాపు 231/2 కోట్ల రూపాయల వరకు అంచనా అవుతున్నది.

ఉ. 10.50

దానికి సంబంధించిన ఫైనాన్సు అప్రూవల్ కొరకు ఏదైతే వుందో మేము ఫైనాన్సు డిపార్టుమెంటుకు పంపించడం జరిగింది. I am confident, 2008-09వ సంవత్సరానికి సంబంధించి తప్పకుండా ఈ నెలలో మంజూరు పొంది చేపడతామనే ఒక అభిప్రాయాన్ని నేను గౌరవ సభ్యులకు వ్యక్తం చేస్తున్నాను.

MR. CHAIRMAN : Next Question for collection of additional charges by Mr. Pochim Reddy Subba Reddy.

**ఏ.పి.యస్ ఆర్.టి.సి.చే అదనపు ఛార్జీల వసూలు**

ప్రశ్న నెంబరు : 33 (856)
శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి:

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) పండుగ దినాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రజల నుంచి అదనపు ఛార్జీలను వసూలు చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి; సదరు విధానాన్ని నిలిపివేయడానికి ప్రతిపాదించిన చర్య లేమిటి?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా,
అ) అవునండి.

ఆ) ప్రత్యేక సందర్భాలు లేదా ఉత్సవాలు, జాతరల సందర్భంగా నడిపే ప్రత్యేక సర్వీసులకు గరిష్టంగా ఒకటిన్నర రేటు ఛార్జీలను వసూలు చేయడానికి ఏపిఎస్ఆర్టిసికి అనుమతిస్తూ ప్రభుత్వం 3-2-2003 తేది, రవాణా, రోడ్లు, భవనాలు శాఖ, జి.ఓ. ఎం ఎస్ నెం.16లో ఉత్తరువులను జారీ చేసింది. అయితే, ప్రత్యేక సందర్భాలు, పండుగ దినాలలో అదనంగా నడిపే సూపర్ లగ్జరీ, ఆ పై సర్వీసుల విషయంలో అదనంగా 50 శాతం, డీలక్స్, ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు 30 శాతం వసూలు చేయడమవుతున్నది. ఈ విధానం ఇతర రాష్ట్ర రవాణా సంస్థలలో కూడా అమలులోవుంది.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, ప్రజలకు ఎన్నో సబ్సిడిల రూపములో, సౌకర్యాల రూపములో ఆర్టిసి కూడా వందల కోట్ల రూపాయలను సబ్సిడి రూపములో ఇస్తున్నారు. మరి చాలా ముఖ్యమైనటువంటి అంశం. దీని మీద కూడా ఛార్జీలు వసూలు చేస్తుంటే ఎన్ని కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. మరి అటువంటి కోట్ల రూపాయల ఆదాయం వచ్చేటటువంటి ఆర్టిసికి మరి

అదనంగా మనం సబ్సిడిరూపములో కొన్ని వందల కోట్ల రూపాయలు ఇస్తున్నాం. ఇది ప్రజా సంక్షేమ కార్యక్రమముగా తీసుకుని ఈ ఛార్జీలు వసూలు చేయకుండా వుంటే మంచిదనేది నా అభిప్రాయం. మరి అలాంటి చర్యలు లేకుండా ఇతర రాష్ట్రాలల్లో కూడా వుంది అని, ఇతర రాష్ట్రాలల్లో వుండే ప్రతి విషయాన్ని మనం పరిగణనలోనికి తీసుకుండే అవకాశం వున్నటువంటి పరిస్థితి కాదు. ఇప్పుడు మేము మధ్యాహ్న భోజన పథకంను తమిళనాడు రాష్ట్రంలో లాగా ఇక్కడ కూడా అమలు చేయమంటున్నాం. మళ్లీ అమలు చేయడానికి అక్కడ కమిటి వేయమంటున్నారు. మరి దీని మీద ఇతర రాష్ట్రాలలో వుంది కాబట్టి మనం అమలు చేస్తున్నామనేది కాకుండా ప్రజలకు సంక్షేమ కారకంగా ఇది వదులుకుంటేనే మంచిదని, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని నా అభిప్రాయం . ఇప్పుడు per example నిన్న రూ.240.00 లు ఛార్జీ వుంటే, 50% పెంచితే రూ.360.00లు వసూలు చేయడం న్యాయం కాదు, ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేదని నా అభిప్రాయం . దీని మీద మరి మంత్రి గారు స్పందించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య: కనీసం ఎక్స్‌ప్రెస్సు బస్సులకైనా గాని దీన్ని exempt చేసే అవకాశం వున్నదా?

డా.కె. నాగేశ్వర్: అధ్యక్షా, మనమేమో మక్కా pilgrimage పోయేవాళ్లకు, జెరుసలెం పోయే Christ వాళ్లకేమో రాయితీలు ఇస్తున్నాం. సంపన్నులకు. పాపం జాతరకు వెళ్లే వాళ్లకే మో డబుల్ ఛార్జీ వసూలు చేస్తున్నాం. అది ఏ రకంగా న్యాయం. పండుగలు, పబ్బాలు గడుపుకోవడమనేది మన సంస్కృతిలో భాగం. వాటికి మీరు, అసలు నేను concession ఇవ్వమని అనడం లేదు. మీరు ఎక్స్‌ట్రా వసూలు చేయెద్దని అంటున్నాను. మరి ఏ రకంగా, ప్రభుత్వం బడ్జెటులో గొప్పగా చెప్పుకుంటుంది openగా pilgrimagesకు మేము concession ఇస్తున్నామని, సంపన్నులు పోయే piligrimageకు concession ఎందుకు, పేదవాళ్లు పోయే piligrimageకు అదనపు ఛార్జీ ఎందుకు వసూలు చేస్తున్నారో చెప్పవల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, నార్మల్‌గా తిరిగేటటువంటి జాతర టైంలో కూడా నార్మల్‌గా తిరిగేటటువంటి ఏ షెడ్యూలుకు కూడా ఒక పైసా అదనంగా వసూలు చేయడం లేదు. ఆతరువాత ఆర్డినరి బస్సులకు అసలు వసూలు చేయడం లేదు. ఇవన్నీ కూడా డీలెక్సు, ఎక్సుప్రెస్సు సర్వీసెస్, లక్జరీ, సూపర్ లక్జరీ వీటికే వసూలు చేస్తున్నాము. లక్జరీ, సూపర్ లక్జరీలకు వసూలు చేస్తున్నారు. వాటికి 50 శాతం. ఎక్స్‌ప్రెస్ అండ్ డీలెక్సు సర్వీసులకు 30 శాతం వసూలు చేస్తున్నారు, 50 శాతం కూడా కాదు. 1 ½ % వసూలు చేసుకోవచ్చు అని తెలుగుదేశం ప్రభుత్వంలో కాని, ఏ ప్రభుత్వం అనేది కాదు, వసూలు చేసుకోవచ్చుఅనేది వున్నా, కానీ ఇవ్వడానికి కూడా ఒక కారణం ఆరోజున కన్విన్స్ అయింది, ఊరికే ఏదో గుడ్డిగా ఇవ్వలేదు. కాని వీటిని ఆరోజుల్లో ఎక్స్‌ట్రా బస్సెస్‌ను ఆర్గనైజ్ చేయాలి అని అంటే other depots నుండి వీటిని depute చేయవలసివుంటుంది. రెగ్యులర్‌గా తిరిగేటటువంటివి కాకుండా సపోజ్ మేడారం జాతర జరుగుతుంది, ఎక్కడో గుంటూరు నుంచి, ఈస్టు గోదావరి నుంచి, వెస్టు గోదావరి నుంచి ఎక్స్‌ట్రా బస్సులను తీసుకురావల్సి వస్తుంది. తీసుకురావాలంటే మరి అదనంగా ఆయిల్ ఖర్చులవుతాయి. అదనంగా సిబ్బంది మరి ఇక్కడ వుండాలి. వారికి మరి టి.ఏ., డి.ఏ.లు ఇవ్వాల్సినటువంటి అవసరం వుంది. వారికి అకామడేషన్‌ను

కూడా కల్పించాల్సినటువంటి అవసరం వుంది. అదనపు ఖర్చు పడుతుందనేటటువంటి ఒక ఉద్దేశంతోటి, ఇప్పటికి కూడా ½ % ట్యాక్స్ వసూలు చేసినప్పటికి కూడా బస్సులకు ఇప్పటికి each tripకు per Kilometerకు expenditure Rs.17.08ps. ఖర్చు అవుతుంది బస్సు తిరిగితే. యావరేజిగా ఈ రోజున వైహికిల్ యుటిలైజేషన్ మనకు వచ్చేటప్పటికి యావరేజిన 351 కిలోమీటర్లు బస్సు రోజుకు తిరగడానికి అవకాశం వుంటుంది. ఇది యావరేజిన 351 కిలోమీటర్లు X Rs.17.08 ps. ప్రకారం లెక్క వేసినట్లయితే, రూ.5,995/-లు నూరు శాతం ఆక్యుపెన్సీ రేషియోతో తిరిగితే వస్తుంది. కాని మనకున్నటువంటి ఆక్యుపెన్సీ రేషియో వచ్చేసి, 70%, 68% నుంచి 72% దాకా వుంది. ఇప్పుడు మనకు per vehicle, per day Rs.4,100/-లు వస్తుంది. అట్లా, ఆరకంగా చూసుకుంటే 50% ఛార్జీ చేయకుంటే దగ్గరదగ్గరగా రూ.1800/-ల దాకా ఒక్క ట్రిప్పు బస్సు తిరిగితే నష్టం వచ్చే పరిస్థితి ఉంది. దీన్ని మనం ఎక్స్‌ట్రా ఛార్జీ వసూలు చేస్తున్నా కూడా, రోజుకు వసూలు చేస్తున్న కూడా, ఈ స్పెషల్ బస్సులకు 670/- రూపాయలు ఒక ట్రిప్పుకు నష్టం వస్తుంది. దీనివల్ల ఏమి లాభం సంస్థకు రావడం లేదు సుబ్బారెడ్డి గారు. అయినప్పటికి కూడా 50%, 1 ½ టైం అన్నప్పటికి కూడా, అది రిజనబుల్ కాదు అనేటటువంటి ఒక ఉద్దేశంతోటి దీన్ని 50% మాత్రమే వసూలు చేస్తున్నప్పటికి ఆర్డినరి బస్సులకు వసూలు చేయకుండా ఎందుకంటే సామాన్య మానవునికి ఏవిధమైనటువంటి ఇబ్బంది రాకుండా ఆర్డినరి బస్సు సర్వీసెస్‌లకు వసూలు చేయడం లేదు. దీనివల్ల నిజంగా సంస్థకు ఆదాయమేమి రావడం లేదు. కాకపోతే దీనివల్ల అదనంగా పడే నష్టాన్ని కొంత వరకు పూడ్చుకోగలుగుతుంది ఆర్‌టిసి తప్ప, పూర్తిగా కాదు. మళ్లీ సర్వీసులను రిటర్ను పంపించాలంటే గూడా ఆయిల్ expenditure, ఈ బస్సులు emptyగా అంతదూరం పోవాలి. జాతరలకు వేసిన స్పెషల్ బస్సులకు one sideగా ఎక్కువ మీకు ఆక్యుపెన్సి రేషియో ప్యాసింజర్లు వుంటారు. మరల తిరిగివచ్చేటప్పుడు చాలావరకు emptyగా వెళ్లేటటువంటి పరిస్థితులు వున్నాయి. ఇన్నిరకాలైనటువంటి ఇబ్బందులు స్పెషల్ సర్వీసులు నడపడం వల్ల వుండడం వలన, దాన్ని వసూలు చేయాల్సి వస్తుంది తప్ప అదనంగా మేమోదో ప్రజల నుంచి లాభం పొందాలి, సంస్థ లబ్ధి పొందాలనేటటువంటి మాత్రం సంస్థ ఉద్దేశం కాదనేది మీ ద్వారా నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నా ను.

శ్రీ దాచూరి రామిరెడ్డి: మీరు మేడారం జాతర లాంటి వాటిల్లో అంటున్నారు, విజయవాడ, హైదరాబాదు సర్వీసుల్లో అటు నుంచి వస్తారు, ఇటు నుంచి పోతారు, అప్పుడు మీకు empty బస్సులు తిరిగే ప్రశ్నే లేదు కదా, అటువంటి వాటికి కూడా ఎందుకు వసూలు చేస్తున్నారు అధ్యక్షా.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: వినాయకచవితి అలాంటి పండుగలప్పుడు, ఇప్పుడు ఒక పండుగ వుంది. అప్పుడు హైదరాబాదు నుండి విజయవాడకు పోతారు. పండుగలప్పుడు, మొన్న సంక్రాంతి పండుగకు దగ్గరదగ్గర హైదరాబాదు నుండి 3,594 బస్సులను ఆపరేట్ చేయడం జరిగింది. హైదరాబాదు నుండి 3,594 బస్సులను ఆపరేట్ చేసినప్పుడు మళ్లీ రిటర్న్ జర్నీలో అంతమంది వుండరు. వెళ్లిన బస్సులు 24 గంటలలో మళ్లీ వెనుక్కు వచ్చేటటువంటి పరిస్థితి వున్నప్పుడు, రిటర్న్‌గా కూడా చాలా ఎక్కువ శాతం ఖాళీగా వచ్చే అవకాశం వుందే తప్ప, రిటర్న్‌లో అంతా ఎక్కువ ఆక్యుఫెన్సీ రేషియో వుంటుదనేది ఎప్పుడు జరుగలేదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సార్, ఇప్పుడు మంత్రి గారు చెప్పినటువంటి సమాధానం వ్యాపార దృష్టితో చెప్పినట్లున్నది. ప్రజల ప్రయోజనం దృష్టితో ఆలోచించాలనేది నా విజ్ఞప్తి. అదే విధంగా ఇప్పుడు మామూలు బస్సులకు కూడా ఆ బోర్డులు తగిలియడం, జనాల నుంచి ఆవిధంగా డబ్బు వసూలు చేయడం జరుగుతుంది. కనుకనే మామూలు బస్సులకు కూడా అట్లాంటి బోర్డులు తగిలించే ఆలోచన ఏదైనా వున్నదా. అట్లా చేస్తున్నారనేది మా దృష్టిలో వుంది. దానిమీద ఏమి చర్యలు తీసుకుంటారో మంత్రిగారిని చెప్పవలిసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, అయ్యా సభా సాంప్రదాయాలను పాటించండి. ఇంతవరకు సభా సాంప్రదాయాలు పాటించలేదనే సోదర మిత్రులను బయటికి పంపించారు. దయచేసి సభా సాంప్రదాయాలను అందరం పాటిద్దామని మనవి చేస్తున్నాను. నాది ఒకటే పాయింట్ సార్, ఇప్పుడు స్పెషల్ బస్సులు అని, బోర్డు వేసుకున్నటువంటి బస్సులకు మాత్రమే వసూలు చేసేటటువంటి పరిస్థితి అని చెప్పారు. స్పెషల్ బస్సులని చెప్పి బోర్డు వేయకుండా వసూలు చేసినటువంటి వాటి మీద మీరు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా. అలాంటిది ఏమైనా మీ దృష్టికి వచ్చాయా? మా దృష్టికి వచ్చాయి. దయచేసి స్పెషల్ అని బోర్డు లేకుండా, మామూలు బస్సుల్లోనే ఈవిధమైన ఎక్స్ట్రా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది.

ఉ. 11.00

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : నేను క్లియర్గా చెప్పాను. నార్మల్ షెడ్యూల్ బసెస్కు ఎక్స్ట్రా ఫేర్స్ వసూలు చేయడం లేదు. స్పెషల్ బసెస్ అయితేనే, వాటిల్లో కూడా ఆర్డినరీ బసెస్ ' పల్లెవెలుగు ' బసెస్కు ఏమీ ఎక్స్ట్రా వసూలు చేయడం లేదు. కేవలం ఎక్స్ప్రెస్ బసెస్, డీలక్సు, సూపర్ డీలక్సు వీటికి తప్ప ఆర్డినరీ బసెస్కి గాని, పల్లెవెలుగు బస్సులకు గాని మేము స్పెషల్ బస్సులు వేసినప్పటికి ఎక్స్ట్రా వసూలు చేయడం లేదు. కేటగారికల్గా చెబుతున్నాను. అది ఏదైనా మీ దృష్టికి వస్తే చెప్పండి, నేను చర్య తీసుకుంటాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, మేడారం లోపల ఎనలైజ్ చేయండి. ఎక్స్ప్రెస్ బస్సులలో ఏ వర్గం వారు ప్రయాణిస్తున్నారో చూడండి. వారి వద్ద నుండి హెచ్చుగా పిండటం ప్రభుత్వానికి ఎంతవరకూ భావ్యమో గుర్తించాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, సంస్థ నడవాలి. దానిని కూడా దృష్టిలో ఉంచుకోవాలి. మన పబ్లిక్ ట్రాన్స్పోర్టు సిస్టంలో మేజర్ పాత్ర ఆర్టీసీ పోషిస్తోంది ఈ రాష్ట్రంలో. అది కూడా పబ్లిక్ సెక్టారు లైన్లో. భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ కూడా మన రాష్ట్రంలో లాగా 95 శాతం పబ్లిక్ సెక్టార్లో నడిపిస్తున్నవి లేవు. వెస్టు బెంగాల్లో చక్కగా నడుస్తోందన్నారు రాములు గారు. కావాలంటే హౌస్ కమిటీని వెస్టు బెంగాల్కు తీసుకువెడదాం. నాకు అభ్యంతరం లేదు. I am committing. ఆల్ పార్టీస్ను వెస్టు బెంగాల్కు తీసుకువెళ్లడానికి నాకేమీ అభ్యంతరం లేదు. వెస్టు బెంగాల్లో 95 శాతం ప్రైవేటు సెక్టారులో ఉన్నట్లు నాకు సమాచారం ఉంది. ఇక్కడ 95 శాతం పబ్లిక్ సెక్టారులో నడుస్తోంది. మన కన్నా అక్కడ బాగా నడుస్తోంది అని రాములు గారు చెబితే, కన్విన్సు చేస్తే, వారు నడిపినట్లు నడిపించడానికి నాకు అభ్యంతరం లేదు. ఆయన సూచించినట్లు 95% ప్రైవేటు సెక్టారులో వెస్టు బెంగాల్లో

నడుపుతున్నట్లు ఆంధ్రప్రదేశ్‌లో నడపాలని రాములు గారు సలహా ఇచ్చి, ఆ విధంగా నడిపించాలంటే నాకు అభ్యంతరం లేదు. ఆల్ పార్టీస్ వెస్టు బెంగాల్‌కు వెడదామంటే నాకు అభ్యంతరం లేదు. I am committing. పబ్లిక్ ట్రాన్సుపోర్టు వరకూ నేను చెబుతున్నాను. ఆంధ్రప్రదేశ్ కంటే వెస్టు బెంగాల్‌లో బ్రహ్మాండం గా నడుస్తోంది అని రాములు గారు అన్నారు. అక్కడ నడుస్తున్న సిస్టమ్సు ఏవైతే ఉన్నాయో అండర్‌టేకింగ్స్‌లో అవి నడపటానికి నాకైతే అభ్యంతరం లేదు. I am committing. ఆల్ పార్టీస్ అక్కడకు పోయి చూసి వద్దాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు : వెస్టు బెంగాల్‌లో అన్నీ చేసినట్లు ఇక్కడ కూడా అన్నీ చేయమనండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : నా వరకూ నాకు అభ్యంతరం లేదు. అన్ని పార్టీలను తీసుకువెళ్లడానికి నాకు అభ్యంతరం లేదు. వేరే విషయాలు నాకు సంబంధం లేదు. పబ్లిక్ ట్రాన్సుపోర్టు వరకూ మీరు అనుమతిస్తే, మీరు ఆర్డరు ఇస్తే నేను అన్ని పార్టీల వారిని వెస్టు బెంగాల్‌కు తీసుకువెళ్లడానికి నాకు అభ్యంతరం లేదు. ఆ ప్రకారంగా అక్కడ బాగుంది, చక్కగా ఉంది, ఇంప్లిమెంటు చేయవచ్చునని అనుకుంటే నాకు అభ్యంతరం లేదు.

శ్రీ చుక్కా రామయ్య : మేడారం బస్సుల విషయం చెప్పలేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : చుక్కా రామయ్య గారు మేడారం పోయి ఇంకా స్పెషల్ బస్సులు అదనంగా పెంచాలంటే తప్పకుండా పెంచుతాము.

**SRI RAM REDDY DRINKING WATER SCHEME IN ANANTAPUR**

Q No.136 (1147)

Sri G. Thippe Swamy.

Will the Minister for Rural Water Supply be pleased to state.

a) The extent to which the works of the Sri Ram Reddy Drinking Water Scheme in Ananthapur District has been completed; and

b) The time by which the remaining works will be completed?

MINISTER FOR RURAL WATER SUPPLY (SRI P. VENKATESWARA RAO):

a) Sri Neelakantapuram Sree Ram Reddy Drinking Water Scheme (Phase I and II) are 70% completed. Phase III of the Project is entrusted.

b) Phase I - 31-3-2008
Phase II - 30-6-2008
Phase III - 31-12-2008

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, అనంతపురం జిల్లాలో తీవ్రమైన త్రాగునీటి ఎద్దడి ఉన్నది డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయినాక మొట్టమొదటిసారిగా 2004 మే నెలలో మా అనంతపురం జిల్లాకు వచ్చారు. వెయ్యి అడుగులు లోతుకు వెళ్లినా బోర్లలో నీళ్లు రాలేదు. ఫ్లోరైడు శాతం ఎక్కువ ఉంది. అందువల్ల మనుష్యులు అనారోగ్యం పాలవుతున్నారు. కాబట్టి పిఎబిఆర్ తుంగభద్ర నీటిని మడకసిర, హిందుపూర్, కళ్యాణదుర్గం, రాయదుర్గ్ ప్రాంతాలకు శాశ్వతంగా త్రాగునీటి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని అమలు చేస్తూ దాదాపు రూ.500 కోట్లు మంజూరు చేశారు. దీని కోసం ప్రత్యేకంగా రాజశేఖర రెడ్డి గారిని అభినందిస్తున్నాను. మంజూరు చేశారు. పనులు ఎల్ అండ్ టి వారికి అప్పగించారు. పనులు చాలా నత్తనడకన జరుగు తున్నాయి. మడకసిర, హిందూపురం ప్రాంతాలలో ఈ రోజు 1200 అడుగుల లోతు తవ్వినా బోర్లలో నీళ్లు రాని పరిస్థితి. వేరే ప్రాంతాలలో తినడానికి తిండి లేక వలసపోతూ వుంటే, ఈ ప్రాంతంలో త్రాగ డానికి నీళ్లు లేక ప్రజలు వలసపోయే ప్రమాద పరిస్థితులు ఉన్నాయి. వెంటనే ఈ నీటి ఎద్దడిని తొల గించాలి. మార్చి 31 లోపల చేస్తామన్నారు. అక్కడ పరిస్థితి చూస్తే చాలా స్లోగా నడుస్తోంది. ఎల్ అండ్ టి వారు ఇలా ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఎల్ అండ్ టి వారు బాగా పేరు ప్రతి ష్టలు కలిగిన వారే గాని, చాలా లేట్ చేస్తున్నారు. దీని వల్ల మడకసిర, హిందూపూర్, కళ్యాణ్‌దుర్గ్, రాయదుర్గ్ ప్రాంతాలలో తీవ్రమైన ఇబ్బంది కలుగుతోంది. మంత్రి గారు చర్య తీసుకుని, ముందు చెప్పినట్లు మార్చి, ఏప్రిల్ లోపున తప్పనిసరిగా ఈ సమస్యను పరిష్కారం చేయాలని, ఆ విధంగా మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వై. శివరామిరెడ్డి : అధ్యక్షా, ఇప్పటివరకూ ఉరవకొండ నియోజకవర్గానికి త్రాగునీటి సమస్య చాలా ఎక్కువగా ఉంది. ముఖ్యంగా పామిడి మండలం, ఇడ్పులగల్లు, గుంతకల్ మండలం, ఉరవకొండ ప్రాంతాలలో సుమారు రూ.30 కోట్లు వారు ఎస్టిమేషన్ వేసి పంపించారు. దాని మీద ఎలాంటి స్పందన లేదు. తిప్పేస్వామి గారు చెప్పినట్లు అక్కడ ఫ్లోరైడ్ కంటెంట్ ఉంది. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి దానికి ఇమీడియెట్‌గా శాంక్షను చేసే అవకాశం ఉంది. ఇమీడి యెట్‌గా చేయాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఈ ప్రాజెక్టు ఎక్స్ ఎంపి శ్రీ రామిరెడ్డి గారి పేరు మీద ఉంది.

శ్రీ జి. తిప్పేస్వామి : శ్రీరామిరెడ్డి గారి పేరు మీద హిందుపురం, మడకసిర, రాయదుర్గం, కళ్యాణదుర్గం ప్రాంతాలకు తుంగభద్ర నీటిని శాశ్వతంగా అందించడానికి రాజశేఖర రెడ్డి గారు అవ కాశం కల్పించారు. నేను మీ ద్వారా మంత్రి గారిని కోరేది, ఉన్నతాధికారులతో కలిసి మంత్రి గారు త్వర లోనే మా ప్రాంతం పర్యటిస్తే, అప్పటి నుంచైనా కాంట్రాక్టర్లు త్వరగా చేస్తారని నేను ఆశిస్తున్నాను.

ఉ. 11.10

శ్రీ పోచిం రెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు డేట్స్ చెప్పారు. 30.3.2008 ఒక దశ, 30.6.2006 ఒక దశ, 31.12.2008 ఒక దశ. అక్కడ నీరు లేదు. ఎండా కాలం వచ్చింది. ప్రజలు ఆక్రోశిస్తున్నారు. మీరు 31.12.2008 వరకు పూర్తి చేస్తామంటే ఎట్లా? మంచినీటి కోసం విల విల

లాడుతున్న వారికి ముందు ప్రయారిటీ ఇవ్వాల్సిన ప్రభుత్వం ఇవ్వకపోతే ఎట్లా. అధికారులు డేట్స్ ఇవ్వడం కాదు. వెంటనే కార్యక్రమాలు చేయాలని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : అధ్యక్షా, రూ. 392 కోట్లతో ఈ ప్రాజెక్టు కాస్ట్‌ని మూడు ఫేజులుగా సాంక్షన్ ఇవ్వడం జరిగింది. మొదటి ఫేజ్‌లో రూ. 130 కోట్లు, రెండవ ఫేజ్‌లో రూ. 87 కోట్లు, మూడవ ఫేజ్‌లో రూ. 175 కోట్లతో ప్రాజెక్టుని ప్రారంభించడం జరిగింది. ప్రాజెక్టు పనులు షెడ్యూల్ కంటే ముందుగానే జరుగుతున్నాయి. ఒకటిన్నర సంవత్సరాల్లో పూర్తి చేయాలని మేము అగ్రిమెంట్ అయ్యాము. కానీ కాంట్రాక్టర్స్ దాని కంటే రెండు నెలల ముందే ప్రాజెక్టు పూర్తి అవుతోంది. మొదటి ఫేజ్ క్రింద 15.7.2008 వ సంవత్సరంలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు 31. 3.2008 కంప్లీట్ చేయించాము. సెకండ్ ఫేజ్‌కి సంబంధించిన షెడ్యూల్ ప్రకారం 20.9.2008 కి పూర్తి కావాల్సిన ప్రాజెక్టుగా ఉండగా, మేము 30.6.2008 కే ఇస్తామని చెప్పాము. అలాగే ఫేజ్ మూడు కి సంబంధించి 20.8.2009 కి పూర్తి కావాల్సి ఉండగా 31.12.2008 కి పూర్తి చేయాలన్న అంచనాతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. థర్డ్ ఫేజ్‌కి సంబంధించిన పనులను తొమ్మిది నెలల ముందుకు తీసుకు రావడం వల్ల అక్కడ ఉన్న ఇంజనీరింగ్ అధికారులతో మేము స్పీడప్ చేయిస్తూ,ఆ ప్రాజెక్టుని వచ్చే ఎండా కాలానికి ఇబ్బంది కలుగకుండా, ఈ సంవత్సరమే పూర్తి చేయించే విధంగా ప్రయత్నిస్తున్నామని తెలియజేస్తున్నాను. అనంతపురం జిల్లాలో నీటి సమస్య ఉందన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎంత సొమ్ము ఇవ్వాలన్న అంశంపై చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగింది. గతంలో ఎన్.టి.రామారావు గారు హిందుపూర్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించినప్పుడు, స్కీమ్ సాంక్షన్ నిమిత్తం అవకాశం చూశారే గానీ, నీరు ఎక్కడ నుండి తీసుకురావాలన్నది నిర్ణయించలేకపోయారు. అలాగే ఇంతకు ముందు ప్రభుత్వం నడిపిన చంద్రబాబునాయుడు గారు, ఆ రోజు ఉన్న పరిస్థితుల ప్రకారం నీరు ఇస్తామని పొలిటికల్ స్టేట్‌మెంట్స్ ఇచ్చారే కానీ, ఆ రోజు కూడా సోర్సు ఆ ప్రభుత్వం కూడా చూపించలేకపోయిందని తెలియజేస్తున్నాను. ఈ రోజు సోర్సు చూపించి 1.05 టి.ఎమ్.సి. నీటిని కేటాయించి, తుంగభద్ర డాగమ్ ద్వారా పెన్నా – అహోబిళం రిజర్వాయర్ ద్వారా నీరు తీసుకోడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ ప్రభుత్వం రాజశేఖరరెడ్డి గారి ఆధ్వర్యంలో అన్ని విషయాలు ఆలోచించి, అనంతపురం ప్రజల ఈ పరిస్థితిని గట్టెంకించేందుకు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 742 కోట్లతో పెద్ద పెద్ద స్కీమ్స్ తీసుకొని, జిల్లాలో ఉన్న మూడు వంతుల ప్రాంతాన్ని తీసుకొని వాటిని పూర్తిగా కవర్ చేయడానికి చర్యలు తీసుకొంటున్నది. ప్రత్యేకంగా ఈ నీలకంఠాపురం శ్రీరామ్‌రెడ్డి ప్రాజెక్టు ద్వారా 874 గ్రామాల్లో, అలాగే హిందూపురం మునిసిపాలిటీలో గానీ, ఇండస్ట్రియల్ ఏరియాల్లో ఉన్న అన్ని ఏరియాలను కలుపుకొని 9లక్షల 55 వేల మంది జనాభాకి ఈ స్కీమ్ ద్వారా ఈ మూడు ఫేజ్‌ల ద్వారా కవర్ చేయాలని ఈ ప్రభుత్వం ఆలోచన చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు ఉరవకొండ విషయం చెప్పారు.

అనంతపురం జిల్లాలో ఉన్న అన్ని గ్రామాలకు ఒకేసారి నీరు అందించడమన్నది ఏ ప్రభుత్వానికి సాధ్యమయ్యే విషయం కాదు. ఎక్కడైనా ఇబ్బందికరమైన పరిస్థితులు ఈ రాష్ట్రంలోసంభవిస్తే, రానున్న వేసవి కాలంలో తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు ఈ ప్రభుత్వం తీసుకొంటుంది. ఒకేసారి రాష్ట్రమంతా నీరు ఇవ్వాలంటే, ఈ ప్రభు

త్వానికే కాదు ఏ ప్రభుత్వానికి సాధ్యం కాదు. ఉన్నంతలో ఎక్కువ నిధులను ఈ ప్రభుత్వం ఖర్చు చేసి ఆదుకొంటోందని తెలియజేస్తున్నాను.

శ్రీ పోచిం రెడ్డి సుబ్బారెడ్డి : ఒకేసారి ఇవ్వడం కాదండి. లెఫ్ట్ ఓవర్ విలేజస్‌కి దాదాపు రూ.40 కోట్లు ఖర్చు అవుతుంది. ఇప్పటి వరకు దాదాపు వెయ్యి కోట్లు ఖర్చు చేశారు. రూ.40 కోట్లు ఖర్చు చేస్తే దాదాపు అన్ని మండలాలు కవర్‌అవుతాయి. ఎండాకాలంలో నీరు ఇచ్చే అవకాశం లేదు. బోర్స్ రెండువేల అడగులు వేసినా నీరు రావడం లేదు.మా అనంతపూర్ జిల్లా వెనుకబడిన జిల్లాగా ఉంది. ఈసారి సాంక్షన్ చెసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : గవర్నమెంట్ విప్ గారు అడిగారు.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : సభలోనే సాంక్షన్ చేయడానికి అవకాశం ఉంటుందా? అని అడుగుతున్నాను. తప్పకుండా పరిశీలనలోకి తీసుకొంటాము. ఉరవకొండ ప్రాంతం ఏ విధంగా కవర్ చేయాలా అన్న ఆలోచన ప్రభుత్వానికి ఉంది. తప్పకుండా ఈ స్కీమ్‌లోనే ఫరథర్ ఎక్స్‌టెన్షన్ ఇవ్వడానికి ఆవకాశం ఉంటే ప్రభుత్వం వెనుకంజ వేయదని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి : మంత్రి గారు చెప్పింది వాస్తవం. ఇంతకు ముందు రాష్ట్రంలో ముఖ్యమంత్రులు ఉన్నారు, మాజీ ముఖ్యమంత్రులు ఉన్నారు. ఉత్తుత్తి జీ.ఓ.లు ఇచ్చారు. వాటిని అమలు చేయలేదు. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు వచ్చిన తరువాత, అసలైన జీఓ ఇచ్చి నికరమైన జలాలు కేటాయించారు. మంత్రి గార్కి విజ్ఞప్తి చేసేదేమంటే, మంత్రి గారు చెప్పినట్లు 31.3.2008 నాటికి పనులు పూర్తి అయ్యే విధంగా క్షేత్రస్థాయిలో పనులు జరగడం లేదు. ఎల్ అండ్ టి వారు, మన అధికారులు కూడా అప్పుడప్పుడు చెవులో పువ్వు పెడుతున్నారు. ఖచ్చితమైన డేట్ కి పనులు పూర్తి అయ్యేట్లు పనులు జరగడంలేదు. మార్చి, ఏప్రియల్ మాసాలకల్లా నీరు ఇస్తామని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. మంత్రిగారు ఇప్పుడు చెప్పిన డేట్స్‌కి స్టికానై నీరు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : గౌరవ సభ్యులు చెప్పినట్లు నేను తప్పకుండా నేను మానీటర్ చేస్తాను. నేను వెరిఫికేషన్ చేయిస్తాను. అవసరమైతే ఫీల్డ్ వెరిఫికెషన్ కూడావెళ్లడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మా ఇ.ఎన్.సి. గార్ని అక్కడకు పంపిస్తాను. అక్కడ ఇంకా ఏమైనా డిలే ఉంటే, నేను కూడా వెళ్లి ఏర్పాట్లు చేయిస్తానని తెలియజేస్తున్నాను.

Q. No. 97 (839)

MR. CHAIRMAN : Question No. 97 (839) is postponed at the request of the Members.

ఉ. 11.20

**తూర్పుగోదావరి జిల్లాలో రోడ్లను వెడల్పు చేసే పనులు**

ప్రశ్న 153 (754)

శ్రీ నల్లమిల్లి శేషా రెడ్డి :
గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) తూర్పు గోదావరి జిల్లాలోని రాజానగరం నుండి సోమేశ్వర వరకూ, అనపర్తి నుండి పెద పర్తి వరకూ, రోడ్డును వెడల్పు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ) అయితే, పనులను ఎప్పటిలోగా ప్రారంభించి పూర్తి చేస్తారు?

రోడ్లు భవనాల శాఖా మంత్రి (శ్రీ టి. జీవన రెడ్డి ) :
అధ్యక్షా,
అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ ఎన్. శేషారెడ్డి : అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో ఈ రాజానగరం, సోమేశ్వరం రహదారి సుమారు 30 కిలో మీటర్లు ఉంటుంది. అది 14 గ్రామాలను కలుపుతూ నేషనల్ హైవే లింకేజ్ రోడ్డు ఉంది. ఈ రోడ్డులో ఇంచు మించు చాలా ఇండస్ట్రీస్ ఉన్నాయి. ముఖ్యంగా రైస్ మిల్స్, షుగర్ ఫ్యాక్టరీ ఉంది. ఇంకా ఎన్నో ఇండస్ట్రీస్ ఉన్నాయి. అందువల్ల ట్రాఫిక్ వల్ల అక్కడ చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఆ ట్రాఫిక్‌ను ఈజీ చేయడానికి తప్పనిసరిగా ఈ రోడ్డును వెడల్పు చేయవలసిందిగా మినిష్టరు గారిని మీ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా పొలమూరు, బల భద్రపురం వంతెనలు రెండూ కూడా చాలా బలహీనంగా ఉన్నాయి. అవి ఏ క్షణంలో అయినా పడిపో వడానికి అవకాశం ఉంది. కాబట్టి ఆ రెండు బ్రిడ్జిలను తప్పనిసరిగా కొత్తవాటిని ఏర్పాటు చేయడానికి మినిష్టరు గారిని ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను. ఏ ఏరియా డెవలప్ కావాలన్నా ఆ ఏరి యాలో ట్రాన్స్‌పోర్టు ఫెసిలిటీ బాగుంటేనే అది సాధ్యం అవుతుంది కాబట్టి, మినిష్టరుగారిని దానిని చూడవలసిందిగా మరీ మరీ కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు, ఈ రాజానగరం, సోమేశ్వరం రోడ్లు ఈస్టు గోదావరి జిల్లాలో చాలా ముఖ్యమైనవని చెప్పక తప్పదు. ఈ రోడ్డుకు సంబందింధించి జీరో పాయింట్ నుంచి 12.673 కిలో మీటర్ల వరకూ, ఇప్పుడు 5.50 మీటర్సు విడ్త్‌తో రోడ్డు వుంది. ముందుగా రోడ్డు జీరోపాయింట్ జీరో నుండి 12.673 మధ్యలో ఉన్న రోడ్డు ఏదైతే 5.50 మీటర్సు విడ్త్ వుందో , అందుకు సంబంధించి 4.25 కిలో మీటర్సు సెంట్రల్ రోడ్ ఫండ్ కింద , ఈ రోడ్డును 7 మీటర్సు విడ్త్‌గా వెడల్పు చేయడానికి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దీనిని నవంబర్ 2008 లోపు ఈ 4.25 కిలో మీటర్సు సెంట్రల్ రోడ్ ఫండు కింద 7 మీటర్సు విడ్త్‌తో వైడెన్ చేయాలని

అనుకున్న రోడ్డు పూర్తి చేయడం అనే కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. అలాగే 12.673 నుంచి 13.7 వరకూ అంటే 1.027 కిలో మీటర్సు ఇది కాకినాడ, రాజమండ్రి రోడ్డు వస్తుంది. ఆల్‌రెడీ 7 మీటర్సు రోడ్డు ఉంది. అలాగే 13.70 నుండి 24 కిలో మీటరు వరకు రోడ్డు సింగిల్ లైన్ అధ్యక్షా. 3.66 రోడ్ విడ్త్‌తో ఉన్నది. అంటే, 24 కిలో మీటర్సు నుండి 30.80 కిలో మీటర్సు వరకూ 6.80 కిలో మీటర్సు లెంగ్త్ ఇది ఆల్‌రెడీ 7 మీటర్సు విడ్త్‌తో రోడ్డు ఉంది. రోడ్డు ప్రాధాన్యతను దృష్టిలో వుంచుకుని, రోడ్డు వెడల్పుకు నిధులు కేటాయింపు చేసి తగు చర్యలు చేపట్టాలని చెప్పి గౌరవ సభ్యులు విజ్ఞప్తులు చేశారో వాటిని , తప్పకుండా సెంట్రల్ రోడ్ ప్రతిపాదనను మరొక 5 కిలోమీటర్సు , ఇప్పుడున్న ఈ 7.25 ప్లస్ ఇంకొక 5 తీసుకున్నా గానీ అబవ్ 10 కిలో మీటర్సు రోడ్డు ఇమీడియట్‌గా మీకు వైడన్ చేయడానికి అవకాశం వుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి :_అధ్యక్షా, బలభద్రపురం, పొలమూరు బ్రిడ్జీలు రెండూ పడిపోవడానికి సిద్ధంగా వున్న బ్రిడ్జలు. వీటిని మనం ఇమీడియట్‌గా నిర్మించకపోతే మొత్తం బ్లాకేజ్ ఏర్పడుతుంది. అందువల్ల ఈ విషయాన్ని మినిష్టరు గారి దృష్టికి తీసుకు వెడుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, సభ్యులు పొలమూరు, బలభద్రపురానికి సంబంధించిన బ్రిడ్జీలకు సంబంధించిన వివరాలు కూడా మేము సేకరించి అవసరం అయితే పునర్నిర్మాణం చేపట్ట డమో, లేక మరమ్మత్తులు చేయడమా అన్న వాటిని పరిశీలించి తగు విధంగా చర్యలు తీసుకుంటాము. వియ్ విల్ టేక్ కేర్.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ఈ రోడ్డు వైడన్ చేస్తున్నప్పుడు స్ట్రక్చర్సును తొలగిస్తున్నారు. ఎన్ హెచ్ 7 ఆదిలాబాదు జిల్లా, నిర్మల్ ప్రాంతంలో తొలగించడం చూశాం. అక్కడ కాంపెన్సేషన్ ఇస్తుంటే అందులో ఇన్‌కం టాక్సు కట్ చేస్తున్నారని చెప్పి స్థానిక పత్రికలలో వచ్చింది. ఇది బహుశా ఈ స్టు గోదావరి జిల్లాలో జరగవచ్చు, అంతటా జరగవచ్చు. అలాంటివి వుంటే దయచేసి పరిశీలించమని కోరుతున్నాను. స్ట్రక్చర్సు తొలగించినపుడు కాంపెన్సేషన్ ఇవ్వడంలో అది ఇన్‌కం కాదు. దానిలో ఇన్‌కం టాక్సు ఏ విధంగా కట్ చేస్తారో నాకు అర్థం కావడం లేదు. మరి స్థానిక పత్రికలలో వచ్చిన వార్తను బట్టి నేను అడుగుతున్నాను. ప్రభుత్వం క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. వెంకట రమణా రెడ్డి : ప్రశ్నకు మాజిల్లాకు సంబంధించింది కాకపోయినా, మంత్రి గారు ఉన్నారు కాబట్టి అడుగుతున్నాను. పరకాల అనేటువంటి మండల హెడ్ క్వార్టర్ రోడ్డు, పర కాల – హుజూరాబాద్ రోడ్డు మొత్తం ట్రాఫిక్ ఉంటుంది. ఆ రోడ్డుకు నిధులు ఇచ్చారు. కాని ఇప్పటి వరకూ కూడా రొడ్డు వైడనింగ్ జరగడం లేదు. దానికి కారణాలు ఏం చెబుతున్నారంటే , ఎప్పుడో నిజాం కాలంలో వుండే రికార్డులు సరిగా లేవని. అందుకే ఇప్పటి దాకా వాయిదా వాస్తున్నాం అంటు న్నారు. కాబట్టి, అక్కడి జనాభాను, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రోడ్డు వై డనింగ్ జరగా లని,ప్రభుత్వం అందుకు తగు విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, గౌ. సభ్యులు నాగేశ్వర్ గారు ఇన్‌కం టాక్సు కట్ చేస్తున్నారని మనవి చేశారో, వాస్తవానికి నాకు కూడా దాని గురించి ఐడియా లేదండీ . దానిని గురించి చెకప్

చేస్తాను. వాస్తవానికి, ప్రాపర్టీస్ అవి వుంటే వాటికి ఇన్‌కం టాక్సులు కట్ చేస్తారు. కాని ఇప్పుడు వారు చెప్పినలాంటివి ఇన్‌కం టాక్సు కట్ చేయకూడదు. అలా జరిగాయంటే , అలాంటి వాటిని వెరిఫై చేసి .. I will come back to the Member with information.

అలాగే, పరకాల, హుజూరాబాద్ రోడ్డు ఏదైతే ఉందో , వాస్తవానికి పరకాల వరంగల్ రోడ్డు చేప ట్టబడింది. ఇంకా కొంత మేరకు చేయవలసి ఉంది. దానికి సంబంధించిన ప్రతిపాదనకు మేం మంజూరు పొందడం జరిగింది. బాపట్లకు సంబంధించింది వర్కు నిలచి పోయిందని చెబుతున్నారో, దాని గురించి. we will certainly inquire into that. వరంగల్, హుజూరాబాద్, పార్ట్ ఆఫ్ కరీం నగర్ తప్పకుండా ఇమీడియట్‌గా పనులు చేపట్టే విధంగా తగు చర్యలు చేపడతామని మనవి చేస్తున్నాను.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## తాండూరులోని స్మశాన వాటికను వాణిజ్యసముదాయంగా మార్చుట

షార్ట్ నోటీసు క్వశ్చన్ 97 A.

సర్వశ్రీ ఎం . మాణిక్ రావు, బి. కమలాకర్ రావు :

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు ఈ కింది సమా చారం తెలియజేస్తారా?

అ) 24-2-2008 వ తేదీన తాండూర్ మునిసిపాలిటి సర్వసభ్య సమావేశంలో స్థానిక స్మశాన వాటికను వాణిజ్య సముదాయంగా మార్చాలని తీర్మానం ఆమోదించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అందుకు గల కారణాలేమిటి? ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు) :

అధ్యక్షా,

అ) అవునండీ.

ఆ) తాండూరు పట్టణాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఎటువంటి సమాధులు లేని స్మశాన వాటికకు సంబంధించిన 1600 చదరపు అడుగుల భూమి వినియోగాన్ని పట్టణ మాస్టర్ ప్లాన్‌లో స్మశాన వాటిక నుండి వాణిజ్య వినియోగం కోసం మార్చుతూ, సదరు భూమిలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించేందుకు తాండూరు మునిసిపలు కౌన్సిల్ ప్రతిపాదించింది.

పై తీర్మానం విషయంలో ప్రతిపాదన అందిన వెంటనే , అవసరమైన తదుపరి చర్యను ప్రభుత్వం తీసుకుంటుంది.

శ్రీ ఎమ్. మాణిక్ రావు : అధ్యక్షా, మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో ఎక్కడైనా, గ్రేవ్ యార్డు మీద షాపింగ్ కట్టారా? హైదరాబాద్‌లో పెద్ద గ్రేవ్ యార్డులు 41 ఉన్నాయి. నూరేళ్లనుంచి. ఎవరూ వీటిపై షాపులు పెట్టరు. ఒకొక్క షాపు పెడితే కోటి రూపాయలు వస్తుంది. I belong to Tandur. For 14 years I was a Councillor and then I was an MLA. I also worked as a Minister. నేను చెప్పాను I also told them not to construct. మధ్యన మేనిప్లేట్ చేసుకుని టౌన్ డైరెక్టర్ ఆఫ్ కౌన్సిల్ యొక్క పర్మిషన్ తీసుకుని how can they construct? లంగర్ హౌజ్ మనది కాదు. దటీజ్ ప్రైయివేట్ ల్యాండు. We cannot do any construction over there. అది నేను చెబుతున్నాను. I do not think that in any municipality in Andhra Pradesh such a thing would happen. ఆ డబ్బు ఎవరికి పోతున్నది సార్. దానిని వాళ్లే తీసుకోమని చెప్పి, ఒక షాపుకు రూ. 2 లేక 3 లక్షలు ఇది.. it is a blatant violation of the rules. దుకాణాలు కట్టి నట్లు కడతారేమో.

SRI B KAMALAKAR RAO : Sir, in the larger interest of the grave yards, through you, I would like to ask the Minister whether the Government is contemplating having any policy measure on grave yards. Sir, if the Government does not act firmly, grave yard problem is going to be a big problem in cities, towns and even in villages. At the fag end of one's life one needs some dignity and expects to have a 6ft of land kept for him. Unfortunately, this has also become a problem these days. Through you, I would like to know from the Minister whether the Government is contemplating to initiate any policy measure on grave yards.

ఉ. 11.30

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు కొన్ని ప్రశ్నలు రెయిజ్ చేశారు. అది గవర్నమెంట్‌కి వచ్చింది, మేము ఇంకా పంపించలేదు. వారు తీర్మానాలు చేసుకున్నారు. ఆ తీర్మానాలు మా దగ్గరకు వచ్చిన తరువాత, గౌరవ సభ్యులు రెయిజ్ చేసిన ప్రశ్నలు కూడా దృష్టిలో పెట్టుకొని, వాటి మీద తగిన చర్యలు తీసుకుంటాము. ప్రభుత్వం ఇంకా అనుమతించలేదు. అందుచేత, వాటినన్నింటినీ దృష్టిలో పెట్టుకొని దాని మీద చర్యలు తీసుకుంటాము.

ఒకప్పుడు దాని మీద ఒక చర్య జరిగింది. అవి అన్నీ కూడా ఏ పర్మిషన్ లేకుండా నిర్మాణం చేసినారని, ప్రొసీజర్ ప్రకారం అది చేయలేదని దానిని డిస్బండల్ చేశారు, ఖాళీగానే ఉంది. ఇప్పుడు మేమేమి దాని మీద, ఏ మునిసిపల్ కమీషనర్స్ గాని, మునిసిపల్ కౌన్సిలర్స్ గాని, ఏవిధమైన కార్యక్రమం చేయడం లేదు. అది పూర్వం జరిగింది. ఇప్పుడు మళ్లీ ప్రొసీజర్ ప్రారంభం అయ్యింది.

అసలు వారు రెయిజ్ చేసిన పాయింట్స్ ప్రాకారం ప్రొసీజర్ ఉందా లేదా, నిబంధనల ప్రకారం అది అనుమతిస్తారా లేదా, స్మాశానంలో ఈవిధంగా షాపింగ్ కాంప్లెక్స్ కడతారా లేదా, ఎక్కడైనా ఏ ప్రాంతంలోనైనా ఇట్లా కట్టినారా? ఇవన్నీ కూడా హిస్టరీ తీసుకుంటాం. ఇప్పుడు కాదు, మా దగ్గరకు వచ్చిన తరువాత ఇవన్నీ పరిశీలన చేసి, వారు రెయిజ్ చేసిన పాయింట్స్ కూడా దృష్టిలో పెట్టుకొని, మేము తప్పకుండా అప్పుడు పరిశీలన చేస్తాం.

SRI M. MANIK RAO : Sir, my question is, can any person construct like that and then collect one or two lakhs by allotting them? I also worked as Minister for Municipal Administration. I personally enquired about this. Nowhere else such a thing happened. How can permission be accorded to take up construction in a grave yard? How can it be possible? Sir, the Municipal Chairman is involved in this and MLA is also involved in this. It is going on in a big way.

SRI B. KAMALAKAR RAO: Sir, my question has not been answered. Whether the Government would like to take any policy measure on this? Sir, through you, I would like to request the Minister to kindly clarify this point.

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు నాకు పాత కొలీగ్, సీనియర్ మినిష్టర్‌గా చేశారు. ఆయనమటుకు హంగర్ స్ట్రైక్ చేయవద్దు, ఆయన ఆరోగ్యం కూడా బాగుండలేదు. హంగర్ స్ట్రైక్ చేయాల్సిన పరిస్థితి రాకుండానే, రూల్స్ ప్రకారం, ప్రొసీజర్ ప్రకారం ఈ సమస్యను పరిష్కారం చేస్తాము. దానిని మేము పరిశీలన చేస్తాము, వారు ఏమీ అందోళన చెందవలసిన అవసరం లేదు.

అందుచేత, మేము ఇంకా ఇంతవరకు ప్రభుత్వం అనుమతి వారికి ఇవ్వలేదు. వారేమైనా చేస్తానంటే నేను వెంటనే యాక్షన్ తీసుకొని, మా అధికారులకు ఆదేశించి అక్కడ ఏమి జరుగుతుందో చూసి, మా అనుమతి వచ్చేవరకు మీరు కార్యక్రమం చేయవద్దు. చేసింది ఆపుచేయమని కూడా నేను వారికి ఆదేశాలు ఇస్తానని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

Q. No.97.B

MR. CHAIRMAN: As the Member is not present, SNQ No. 97-B is deemed have been answered.

MR. CHAIRMAN : Now, Tea-Break for 10 minutes.

(The House then adjourned at 11-34 AM for Tea Break for 10 minutes).

మ. 12.00

(The House Re-assembled at 12-05 PM with Hon'ble Chairman in the Chair)

* * *

MR. CHAIRMAN : First, let me make an announcment.

I had received two messages from the Hon'ble Speaker of AP Legislative Assembly, which I am going to read now.

## సందేశములు

### 1. 18-03-2008న ఆంధ్రప్రదేశ్ శాసనసభచే ఆమోదించబడిన ప్రభుత్వ బిల్లుల గురించి

**<u>Bills covered under First Message</u>**

In accordance with the Rule-123 of the Rules of Procedure and Conduct of Business of AP Legislative Assembly, I, K Suresh Reddy, am sending in each of the following Bills passed by AP Legislative Assembly on 18-03-2008, signed by me.

1) The Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 2008. (LA Bill No.1 of 2008).

2) The Andhra Pradesh Medicare Service Persons and Medicare Service Institutions (Prevention of Violence and Damage to Property) Bill, 2008 (LA Bill No. 2 of 2008)

3) The Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 2008 (LA Bill No.3 of 2008).

4) The Rajiv Gandhi University of Knowledge Technologies Bill, 2008 (LA Bill No. 4 of 2008).

5) The Andhra Pradesh Municipal Corporations (Amendment) Bill, 2008 (LA Bill No.5 of 2008).

6) The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2008 (LA Bill No.6 of 2008).

7) The Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2008 (LA Bill No. 7 of 2008).

8) The Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2008 (LA Bill No.8 of 2008)

9) The Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Amendment) Bill, 2008 (LA Bill No.9 of 2008).

10) The Andhra Pradesh Municipal Laws and Andhra Pradesh Urban Areas (Development) (Second Amendment) Bill, 2008 (LA Bill No.10 of 2008)

### 2. 19-03-2008న ఆంధ్రప్రదేశ్ శాసన సభచే ఆమోదించబడిన ప్రభుత్వ బిల్లు గురించి

**<u>Bill cocvered under Second Message</u>**

1) The Andhra Pradesh Motor Vehicles Taxation (Amenement) Bill, 2008 (LA Bill No. 11 of 2008), as passed by the AP Legislative Assembly on 19-03-2008.

All the above eleven bills will be taken up for discussion during tomorrow evening.

Amendments to the said bills will be received up to 4-00 PM, today (24-3-2008).

మ. 12.10

**311వ నియమం క్రింద సభ దృష్టికి తేబడిన అంశములు**

**1. గుంటూరు నగరపాలక సంస్థ అధికారుల వైఖరికి నిరసనగా ఆ సంస్థ మేయరు, కార్పోరేటర్ల రాజీనామా గురించి**

శ్రీ జి.తిప్పేస్వామి : అధ్యక్షా, కర్నూలు కార్పొరేషనుకు కార్పొరేటర్లగా ఎన్నికైనటువంటి ప్రజా ప్రతినిధులకు, ప్రజల తాలూకూ సంబంధించినటువంటి సమస్యలకు కార్పొరేషనులో సరైనటువంటి విలువ లేదు. అధికారులనుంచి ఏవిధమైనటువంటి స్పందనలేదు. తద్వారా ఎన్నికోబడినటువంటి ప్రజలకు ఏవిధమైనటువంటి న్యాయం చేయలేకపోతున్నామని కార్పొరేటర్లందరూ రాజీనామాలు చేయడం జరిగింది. ఈ విషయాల్ని ప్రభుత్వం దృష్టికి మీ ద్వారా తీసుకువస్తున్నాం . ప్రభుత్వంకూడా దీని మీద చర్యలు ఏమి తీసుకున్నది. ఆ ప్రజా ప్రతినిధులకు ఆ ప్రాంతంలో ప్రజలకు న్యాయం చేకూర్చేవిధంగా, వారికి ప్రభుత్వం తోడ్పడవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, కార్పొరేషను అధికారుల వైఖరికి నిరసనగా కర్నూలు మున్సిపల్ కార్పొరేషను మేయరు, కార్పొరేటర్ల రాజీనామాలకు సంబంధించి శాసనపరిషత్తు నియమావళిలోని 311 నియమం క్రింద ఎం.ఎల్.సి. శ్రీ తిరుమల శ్రీనివాసులు గారు, ఇతరులు ఇచ్చిన నెం. 123 నోటీసును పురస్కరించుకొని నేను మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా చేయు వివరణ:

2007-2008 సవరణ బడ్జెటు, 2008-2009 బడ్జెటు పరిశీలన, ఆమోదం నిమిత్తం కర్నూలు మున్సిపల్ కార్పొరేషను ప్రత్యేక సర్వ సభ్య సమావేశం 1-3-2008 తేదిన ఉదయం 11.30 గంటలకు జరిగింది. మేయరు అధ్యక్షతన సమావేశం ప్రారంభమయింది. 2007-2008 బడ్జెటుపై నిర్ణీత చర్చకు అదనంగా కార్పొరేషను అధికారుల వైఖరికి సంబంధించిన చర్చపై కార్పొరేటర్ల మధ్య వివాదం ఏర్పడింది. కార్పొరేటర్లలో క్రమరాహిత్య ప్రవర్తనను నియంత్రించలేక, మేయరు, డెప్యూటీ మేయరు, కొంత మంది కార్పొరేటర్లు తమ పదవులకు రాజీనామాలను సమర్పిస్తున్నామని తెలియజేశారు. ఆ ప్రకారంగా, సమావేశం వాయిదా పడింది.

అటు పిమ్మట, కొన్ని వార్డులలో చేపట్టే పనుల ప్రారంభోత్సవంలో పాల్గొనకుండా మరియు ఎటువంటి ఏర్పాట్లు చేయకుండా వున్న అధికారులపై చర్యలు తీసుకోవలసిందిగా, మేయరు మరియు కాంగ్రెస్ కార్పొరేటర్లు వారి డిమాండ్‌ను ప్రభుత్వం ముందుకు తెచ్చారు.

పై పరిస్థితిని గమనించిన ప్రభుత్వం, కర్నూలు మున్సిపలు కార్పొరేషనులోని కమీషనరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఒక అసిస్టెంటు ఇంజనీరును బదిలీ చేస్తూ ఉత్తరువులు జారీ చేసింది.

కర్నూలు మున్సిపల్ కార్పొరేషనులో మేయరు, డిప్యూటీ మేయరు, కార్పోరేటర్లందరూ కార్యాలయానికి యధావిధిగా హాజరయి, విధులను నిర్వహిస్తు న్నట్లు కూడా తెలియజేయడమయింది.

శ్రీ టి. శ్రీనివాసులు: అధ్యక్షా, పరిస్థితి ఏంటంటే, దీనులు ఈవిధంగా వదులు తున్నారు. but, అక్కడ ఈ మేయరుగారిది, కార్పొరేటర్సు మీద, ఈ కార్పొరేషన్ కమీషనర్ గారి అనుచరులంతా వారి దిష్టిబొమ్మలను తగులబెడుతున్నారు.ప్రతిరోజు ఒకచోట ఈ విధంగా అట్లా జరుగుతున్నది. దీని మీద ఏమైనా చేయడానికి గవర్నమెంటు ఏ రకమైనటువంటి చర్య తీసుకుంటుందని చెప్పేసి కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, వారు, దిష్టి బొమ్మలు తగులబెట్టడానికి, అక్కడ వున్నటువంటి వివాదానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది? ఏమైనా ఇట్లాంటి విషయాలల్లో వారు నిర్లక్ష్యం చేసి, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం చేసినారని మా దృష్టికి రాగానే, మేము immediateగా action తీసుకున్నాం. తరువాత వాళ్లు గడ్డి బొమ్మలు తగులబెట్టినారంటే, అది లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్. But, the Home Department will take action. అది మేము చేయగలిగింది కాదు కదా. అందుచేత ఇంకా ఏమైనా మా అడ్మినిస్ట్రేటివ్ సంబంధంగా, మీరు ఏదో రాజీనామాలు అన్నారు. వారు అందరూ విధులకు హాజరవుతున్నారు. ఆ రాజీనామాలు మా దగ్గరకు రాలేదు. అందు చేత ఏంటంటే ఇట్లాంటి విషయాలల్లో మేము ఏదైనా జోక్యం కలుగజేసుకుంటాం కాని, గడ్డి బొమ్మలు తగలబెట్టుకోవడానికి, వారు తగాదా పెట్టుకోవడానికి, we are not responsible అని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

### 2. రాయలసీమ మునిసిపల్ ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించుట గురించి

MR. CHAIRMAN: Next Item under Rule 311. Payment of retirement benefits through the Treasury on grant to the Rayalaseema Municipal Employees.

As Sarvasri Bommidi Narayana Rao, Dadi Veerabhadra Rao, A. Reventh Reddy and B. Raghavendra Reddy are not in the House, a copy of the statement in that regard would be laid on the Table of the House.

Now notice given under Rule 70.

### 70వ నియమం క్రింద సభ దృష్టికి తేబడిన అంశము

### 1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యొక్క ఉద్యోగులచే అంబేద్కర్ జయంతి జరపడం గురించి (కొనసాగింపు)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: సార్, ఈ ఇష్యూ మీదా నేను ఒకసారి స్టేటుమెంటు చదవటం అయిపోయింది ఈ హౌస్‌లో. మరి మళ్లీ చదువమంటే నేను చదువుతాను. లేదనుకుంటే మీరు ఒక సప్లిమెంటరీ మాట్లాడిన తరువాత దానిపై మాట్లాడుతాను. ఒకసారి స్టేటుమెంటు పూర్తిగా చదివాను.

శ్రీ బి.రాధాకృష్ణయ్య: సార్, మంత్రి గారు ఈ స్టేటుమెంటును ఇదివరకే చదివారు. వారి అభిప్రాయం కూడా చెప్పారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ భారత దేశంలోనే ప్రథమ స్థాయిలో వున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యములో, రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో, అలాగే మంత్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణ గారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో ఏపియస్ఆర్‌టిసి చాలా ప్రజలకు సేవ చేస్తూ, 95% పబ్లిక్ యొక్క ట్రాన్స్‌పోర్టును సక్రమముగా చూస్తూ చాలా

ముందుకు వెళ్లుతుందనేటటువంటి విషయం వాస్తవం. మనం సగర్వంగా చెప్పుకుంటున్నాం ప్రతిచోట, ఎక్కడైనా, ఈ భారతదేశంలో ఏ రాష్ట్రమైనా సరే మా ఎపియస్ఆర్టిసిని చూడండి, చూసి ఇతర రాష్ట్రాలు కూడా మన ఆర్టిసి ని ఆదర్శంగా తీసుకుని చాలా రాష్ట్రాలు ముందుకు వెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నాయనేది నిజంగా చాలా గర్వకారణం . ఇటువంటి ఎపియస్ఆర్టిసిలో దాదాపు లక్షా పదహారు వేల మంది కార్మికులు ఉద్యోగము చేస్తున్నటువంటి ఈ కార్పొరేషనులో శెలవులు ఇచ్చేటప్పుడు ఏప్రెల్ 14th డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి అనేది మనకు తెలుసు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని రచించి, దళితులకు ముఖ్యంగా ఈరోజు ఆరాధ్యదైవంగా వెలుగొందినటువంటి మహానుభావులు అనేది నిర్వివాదాంశం. అటువంటి అంబేద్కర్ జయంతి నాడు ఈ కార్పొరేషన్లోని వర్కర్స్లో కొంతమందికి శెలవు ఇచ్చారు.

శ్రీ కోనేరు రంగారావు: రాధాకృష్ణయ్య గారు, అంబేద్కర్ గారు దళితులకే కాదు, అందరికి, అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యదైవమే.

శ్రీ బి.రాధాకృష్ణయ్య: దళితులకు ముఖ్యంగా, అన్ని వర్గాలకు, దాంట్లో ఎటువంటి, ఎలాంటి అనుమానం లేదు. అన్ని వర్గాలకు ఆరాధ్యదైవం. అవునండి. I am the first man to support it and దాని మీద వర్కు చేసినటువంటి వాడిని నేను. 1971వ సంవత్సరం నుండి అంబేద్కర్ జయంతి, అంబేద్కర్ గారి కార్యక్రమాలల్లో విరివిగా పాల్గొన్నటువంటి వాళ్లనే నేను ఒకడిని నేనుఈ రాష్ట్రంలో. నాకంటే ఎక్కువగా పాల్గొన్నవాళ్లు చాలా తక్కువమంది వుంటారు. I am an Ambedkarist. దాని గురించి వేరే చెప్పనక్కర్లేదు. అయితే ఇక్కడ సమస్యకు సంబంధించి ఇప్పుడున్నటువంటి సబ్జెక్టుకు సంబంధించి రిలెవెన్సు మాత్రమే నేను మాట్లాడుతున్నాను. not in general. ఇక్కడేంటంటే, ఎపియస్ఆర్టిసిలో ఒక అంబేద్కర్ జయంతి నాడు శెలవును కొందరికి ఇచ్చారు, కొందరికి ఇవ్వలేదండి. Corporation is one. ముందు దీనియొక్క సీక్వెన్సీ చెబుతున్నాను. ఒక్కటే కార్పొరేషను is not a Government. It is a Corporaltion. కార్పొరేషనులో వున్న ఎంప్లాయిస్ అందరూ ఒక్కటే. మోటారు ట్రాన్స్పోర్టు యాక్ట్ ప్రకారంగా కానివ్వండి, ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ యక్ట్ ప్రకారంగా కానివ్వండి, ఫ్యాక్టరీస్ యాక్ట్ ప్రకారం కానివ్వండి or A.P. Leave Rules ప్రకారం కానివ్వండి, any APSRTC Leave Rules and Regulations కానివ్వండి, Holidays Rules and Regulations కానివ్వండి, Shops and Establishment Act కానివ్వండి, any Act, ఈ రాష్ట్రంలో వున్నటువంటి ఏ చట్టం ప్రకారం తీసుకున్నా ఎపియస్ఆర్టిసిలో వున్నటువంటి టాప్ టు బాటమ్ all are one, or employee, or worker. అదే same definition is prevailing in all Acts వున్నప్పుడు ఈ వర్కర్స్లో కొందరికి మాత్రము, ఇప్పుడు ఆఫీసుల్లో పనిచేసేవారికి ఇచ్చారు. holiday declare చేశారు. అలాగే వర్క్ షాప్పులో ఇచ్చారు. స్టోర్సుల్లో ఇచ్చారు. అలాగే టైర్ రీ ట్రెడింగ్ షాప్పులో ఇచ్చారు. రన్నింగ్సైడ్లో వున్నటువంటి డ్రైవర్స్కు, కండెక్టర్సుకు మాత్రం holiday ఇవ్వకపోవడమనేటటువంటి దాని విషయములో చాలా ఆవేదనతో వున్నారు. రెండవది అది సమర్థనీయం కాదు. అది partiality క్రిందకు వస్తుంది. ఇస్తే, Holiday అనేది అందరూ కార్పొరేషన్ ఎంప్లాయిస్కు డిక్లేరు చేయాలనేటటువంటిది మీరు ఆలోచిస్తున్నారా లేదా అనేది నేను అడుగుతున్నాను. తప్పని సరిగా దాన్ని రాష్ట్రంలోవున్నటువంటి అందరూ కార్మికులకు, ఎందుకంటే ఏ చట్టం తీసుకున్నా సార్, Industry is one, Employee is one. CCA Rules and

Regulationsలో చూశాం . Workers I.D. Actలో చూశాం . పబ్లిక్ యుటిలిటి సర్వీసెస్ యాక్ట్, as per Section 2(n) of the Industrial Dispute Act ప్రకారం చూసినా, లేదా Industry, Factories Act ప్రకారం చూసినా లేదా, యం .టి.డబ్ల్యు యాక్ట్ సెక్షన్ 2 (h) ప్రకారం చూసినా – Transport Corporation 1950 Rules ప్రకారం చూసినా కూడా ఇవన్ని ఎపియస్ఆర్‌టిసి Temporary Assoication of Employees Regulations Act 1959 చూసినా, 1963 చూసినా, దేంట్లో చూసినా ఎంప్లాయి అంటే definition clear cut గా ఇచ్చారు సార్. definitionలో క్లియర్‌గా, employee or worker - the Motor Transport worker అని ఒకటే definition ఇచ్చారు. అంటే it means, a person who is employed in a Motor Transport under taking directly or through an agency, whether for wages or not to work in a professional capacity on a transport vehicle or to attend to duties in connection with the arrival, departure, loading, unloading of such transport vehicle and includes a driver, conductor, cleaner, station staff, line checking staff, booking clerk, cash clerk, depot clerk, time keeper, watch and work attendant etc అని.

మ.12.20

So, ఏ విధంగా చూసినప్పటికీ రెండవ డెఫినిషన్ ఏమీ లేదు. It is a corporation. ఎలక్ట్రిసిటీలో ఉంది. కోల్‌మైన్స్‌లో ఉంది. ఎక్కడైనా హాలిడేస్ కామన్. కొందరికి ఒకలాగా, మరికొందరికి ఒకలాగ ఉండదు. All holidays are common. కాబట్టి అందరికీ ఒకే విధంగా చేయమని కోరు తున్నాను. I request the Government to kindly declare 14th April, 2008 as holiday for all the employees of the APSRTC.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి భారత రత్న అవార్డు ఇచ్చిన తర్వాత దేశ వ్యాప్తంగా ఆయన జయంతిని, 24 గంటలూ ఎమెర్జెన్సీ ఉన్న ఉద్యోగులకు కాని, మరెవరికైనా గాని దేశ వ్యాప్తంగా సెలవు నిస్తున్నారు. ఆ దేశంలో భాగం అయిన ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇస్తున్నారు. ఒక రోజు ముందుగా ఎనౌన్సు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. మినిస్ట్రీ ఆఫ్ డిఫె న్సులో రేపు సెలవు ఉండదు అని చెప్పి, ఆ ఉదయాన్నే గవర్నమెంటాఫ్ ఇండియా డిక్లేర్ చేసిన ఘట నలు కూడా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషనులో వర్కర్సు చాలమంది దళి తులే ఉంటారు. వారు అంబేద్కర్ గారి జయంతికి సెలవు లేదని బాధ పడకుండా ఉండటానికి , మంత్రి గారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు అనేక సంక్షేమ పథకాలు ప్రకటించి, సంక్షేమ రాజ్యంగా తీర్చిదిద్దే క్రమంలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతిని మరచిపోవద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : చిన్న విషయానికి ఇంత టైము ఎందుకు వేస్టు చేస్తున్నారు? రెండు రకాల సెలవులు ఉండవు. గతంలో చేశారు. ప్రిస్టేజికి పోకుండా అంగీకరించాలని వారిని కోరుతు న్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఆర్టీసీలో 1 లక్షా 15 వేల మంది కార్మికులు ఉన్నారు. ఇందులో డ్రైవర్సు, వర్కు కేడరు కింద 90 వేల మంది ఉన్నారు. 25 వేల మంది మినిస్టీరియల్ స్టాఫ్‌గా ఉన్నారు. ఇప్పుడు ట్రాన్సుపోర్టు సిస్టం ఎసెన్షియల్ సర్వీసుల కిందకు వచ్చే పరిస్థితి. అంబే

ద్కర్ గారి మీద అందరికీ గౌరవం ఉంది. ఇందులో రాధయ్య గారు చెప్పినట్లు మినిస్టీరియల్ స్టాఫ్‌కు కూడా ఇస్తున్నారు. జనరల్‌గా మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్సు రూల్సు ప్రకారం వాళ్లకు 4 నేషనల్ హాలిడేస్, 4 ఫెస్టివల్ హాలిడేస్ మాత్రమే ఎలిజిబుల్. అయినప్పటికీ 4 నేషనల్ హాలిడేస్‌తో బాటు 15 క్యాజువల్ హాలిడేస్ ఆర్టీసీలో ఇవ్వడం జరుగుతోంది. ఎలక్ట్రిసిటీ బోర్డులోను, సింగరేణి కాలరీస్‌లోను అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా హాలిడే ఇస్తున్నారని రాధయ్య గారు అన్నారు. అది కరెక్టు కాదు అధ్యక్షా. అందుకే ఇన్ఫర్మేషను తీసుకురమ్మని చెప్పాను. తెచ్చారు. అక్కడ కూడా హాలిడే ఇవ్వడం లేదు. It is not declared as holiday. కాకపోతే , 90 వేల మంది కార్మికులు ఒకేసారి హాలిడే అంటే, ఎస్సెన్షియల్ సర్వీసుల కింద ఉన్న వారు వీరు. మినిస్టీరియల్ స్టాఫ్ కి ఎట్లాగూ ఇస్తు న్నారు. వర్కర్సుకి అంటే, ఎస్సెన్షియల్ సర్వీసులు ఎఫెక్టు అవుతాయనే ఉద్దేశ్యం తప్ప వేరే, ఆయనంటే గౌరవం లేకా కాదు, ఇంకో ఆలోచన అనే ప్రసక్తి కాదు. సభ్యులు అడిగేరు కాబట్టి మేనేజ్‌మెంటుతో మాట్లాడి పరిశీలిస్తానని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**(ii) మైనారిటీ ఆర్థిక సంస్థ, ఉర్దూ అకాడములు వివిధ పథకాలు అమలు చేయుట గురించి**

SRI SYED ALTAF HYDER RAZVI: Mr. Chairman, Sir, I regret to bring to the notice of this Government that though the current academic year is going to be completed, the students of muslim minorities did not get their scholarship amount thereby they are put to a lot of hardships. Therefore, I request the government to kindly take immediate necessary action into the matter and ensure release of the said amount without further delay.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. గౌరవ మంత్రి గారికి పాస్ ఆన్ చేస్తాను.

**సభా సమక్షంలో ఉంచిన పత్రములు**

1. A copy of the 86th Annual Report and Accounts of the Singareni Collieries company Limited for the year 2006-07, in compliance with Section 619-A of the companies Act, 1956.

2. A copy of the Annual Report of the Andhra Pradesh Power Finance corporation Limited for the year 2006-07, in compliance with Section 617, 619, 619-A and 619-B of the Companies Act, 1956.

3. A copy of the 31st Annual Report of the Andhra Pradesh State Irrigation Development Corporation Limited for the year 2004-04 in compliance with the Section 619-A of the Companies Act, 1956.

**ఆరోగ్యం గూర్చి విధాన వివరణ పత్రంపై చర్చ**

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, డిమాండ్సు పైన చర్చ ఆరంభం చేసే అవకాశం నాకు ఇచ్చి నందుకు కృతజ్ఞతలు. ఆరోగ్య శాఖలో 3 భాగాలున్నాయి. దానిలో ప్రివెంటివ్ మెడిసిన్ ప్రధానమైనటు వంటిది. వేసవి కాలం వస్తోంది. ప్రజలు మంచి నీళ్లకోసమై ఇప్పటి నుంచే దాని కోసం తహతహ లాడటం మొదలైందని మనవి చేస్తున్నాను. ఈ అకాల వర్షాలు చూసి, మనం మురిసిపోవద్దు. నీళ్ల ఇబ్బంది వేసవి కాలంలో రాబోతున్నదని మనవి చేస్తున్నాను. బోరువెల్సు సంఖ్య పెరగవలసి వుంది.

ప్రజలు కేవలం బోరువెల్సు మీద ఆధారపడి ఉన్నారు. కాని బోరువెల్సు నీళ్ల యొక్క ప్రమాదాలను నిమ్సు శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. బోరువెల్సు నీళ్లను పరీక్ష చేసినపుడు ఫ్లోరైడ్ ఎలిమెంటును మాత్రమే చూస్తున్నాము. కాని నిమ్సు శాస్త్రవేతలు పరీక్ష చేశాక కేవలం ఫ్లోరైడు మాత్రమే కాక మైకా సిలికాన్ అణువులు కూడా చాలా ఎక్కువ రేటులో వస్తున్నట్లు గుర్తిస్తున్నారు. ఈ రెండింటితో కిడ్నీ ట్రబుల్ దినదినం పెరుగుతూ వస్తోంది. ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వచ్చినట్లయితే ప్రభుత్వం ఏం చేయబోతున్నదో చెప్పాలని మనవి చేస్తున్నాను. కిడ్నీ ట్రబుల్ గురించి ప్రాంతాల వారీగా నేను చెబుతాను.

ప్రకాశం జిల్లాలో కనిగిరి, చీమకుర్తి తిరిగారు. నెల్లూరు జిల్లాలో తిరిగారు. శ్రీకాకుళంలో ఉద్ధానం ప్రాంతం, నల్గొండ జిల్లాలో మర్రిగూడెం ప్రాంతం తిరిగారు. అక్కడి నీళ్లు పరీక్షించారు. దాని లోపల మైకా యొక్క అణువులు ఎక్కువ ఉన్నట్లు తేలింది. ప్రభుత్వం యొక్క దృష్టికి ఇది వచ్చిందా? కిడ్నీ రోగాలను ప్రివెంట్ చేయడానికి ఏం చేయబోతున్నారో మినిస్టరు గారు చెబితే బాగుంటుంది.

( మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ఛైర్‌లో ఉన్నారు.)

రెండవది, ఆరోగ్యశ్రీ పథకం పెట్టినందుకు అభినందిస్తున్నాను. గ్రామాలలో గుండె జబ్బు వచ్చిన వారిని ఆదుకుంటే కూడా నేను అభినందిస్తాను. కాని, ఆరోగ్యశ్రీ పథకం పెట్టేసి, మీరు హాస్పి టల్ ఫంక్షన్సు లేకుండా చేశారని మనవి చేస్తున్నాను. నేను వరంగల్ జిల్లా నుంచి నేను వస్తున్నాను. పాలకుర్తి, దేవరుప్పల 3 మండలాలను చూడటం జరిగింది. అక్కడ హాస్పిటల్సు ఫంక్షను జరగడం లేదు. డాక్టర్సు ఉండటం లేదు. ఉన్నప్పటికీ మందులు లేవు. సామాన్యులు చిన్న చిన్న రోగాలకు కూడా ఇబ్బందులు పడుతున్నారు.

మ. 12.30

కాబట్టి, ఆరోగ్యశ్రీ పేరుతో మీరు ఆసుపత్రులను మూసివేయవద్దు. హాస్పటల్స్ ఉంటేనే సామాన్య మానవునికి ఉపయోగపడుతాయి. ఆసుపత్రుల్లో మందులు లేవు. డాక్టర్లు లేరు. ఎంత మంది బాధపడుతున్నారో మీరు ఒక పర్యాయం సర్వే చేయిస్తే తెలుస్తుంది. ఇంజనీరింగ్ కళాశాలలు చూస్తే, ఇంజనీరింగ్ కి మధ్యన మిడిల్ టెక్నీషియన్ వేస్తున్నారు. ప్రభుత్వం IIITలు పెడుతోంది. డాక్టర్ కోర్సుల్లో మిడిల్ లెవల్ కోర్సులను మీరు పెట్టదలచుకొన్నారా? గ్రామ గ్రామాల్లో చిన్న చిన్న సైంటిఫిక్ కోరుసలు పెట్టి గ్రామాల్లో ఉన్న ప్రజలకు వైద్య సహాయం చేయడానికి మిడిల్ లెవల్ కోర్సులు మీరు స్టార్ట్ చేయదలచుకొన్నారా? సూచించాలి. వరంగల్ జిల్లాలోని ఆసుపత్రులను డెవలప్ చేస్తామని కౌన్సిల్లో మీరు వాగ్దానం చేశారు. ఇప్పటి వరకు టీమ్‌ని పంపించలేదు. వరంగల్ ఇతర ప్రాంతాలలో గవర్నమెంట్ ఆధ్వర్యంలో అప్‌గ్రేడ్ చేసి నిమ్స్ స్థాయికి ఆ హాస్పిటల్స్‌ని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారా? ప్రైవేటు యాజమాన్యంలో బిల్డప్ చేస్తామని మీరు కౌన్సిల్‌లో వాగ్దానం చేశారు. ప్రైవేటు యాజమాన్యంలో మీరు బిల్డప్ చేస్తే సామాన్య మానవునికి అందుబాటులో ఉండదని తెలియజేస్తు న్నాను. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిమ్స్ స్థాయిలో కనీసం మూడు, నాలుగు ఆసుపత్రులు ఆంధ్రప్రదేశ్‌లో డెవలప్ చెస్తే సామాన్య మానవునికి సదుపాయంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. డెంటల్ ఆసు పత్రి వరంగల్‌లో పెడితే మీకు డబ్బు ఖర్చు కాదు. ఈ ప్రపోజల్ ఇదివరకే ప్రభుత్వానికి వచ్చింది.

వచ్చినా ప్రైవేటు యాజమాన్యాన్ని ఎంకరేజ్ చేస్తున్నారు. ప్రభుత్వ యాజమాన్యంలో హాస్పటల్స్ పెడితే సామాన్య మానవుడికి అందుబాటులో ఉంటుందని మనవి చేస్తున్నాను. 0-5 మధ్య వయస్సు కల చాలా మంది పిల్లలు ప్రతి రోజు 26 వేల మందికి పైగా భారత దేశంలో చనిపోతున్నట్లు యు.ఎన్.ఓ. రిపోర్టు పబ్లిష్ చేసింది. ఏ ఇతర దేశంలో ఇంత మంది చనిపోవడం లేదు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. 5-8 మధ్య వయస్సు ఉన్న చాలా మంది పిల్లల మైండ్ ఎదగకుండా ఉంటోంది. 48 శాతం మంది జనాభా మైండ్ లేకుండా పుడుతున్నారు. క్యూరేటీవ్ ఆసుపత్రుల విష యంలో కూడా మనం చాలా వెనుకబడి ఉన్నాము. కేవలం మనిషి సగటు ఆయుష్షు పెరిగిందని మనం సంతోషిస్తున్నాము. శరీర అవయవాలు ఎదగనటువంటి పిల్లలు పుడుతున్నారు. మెదడు మొదలైన అవయవాలు పెరిగాయా లేవా అన్నవి చూడాల్సిన బాధ్యత ఉంది. ఛైల్డ్ హెల్త్ గురించి ఇప్పటి వరకు ఏ ప్రపోజల్స్ పెట్టారు? దాని గురించి ఏమి చేయబోతున్నారు? ప్రివెంటీవ్ మెడిసిన్ ఎంత ప్రధానమో, క్యూరేటీవ్ విషయం కూడా అంతే ప్రధానమైనదిగా గుర్తించాలని కోరుతున్నాను.

శ్రీ బి. చెంగల్‌రాయుడు : అధ్యక్షా, వైద్యం, ఆరోగ్యంకి సంబంధించిన చర్చలో పాల్గొనడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అనారోగ్యంతో బాధపడుతున్న ఆరోగ్య శాఖకి ఆరోగ్యాన్ని కల్పించాలన్న దృకృథంతో డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు మంచి పథకాలు తీసుకు వచ్చి వాటి అమలుకు కృషి చేస్తున్న విషయం మనందరికి తెలుసు. ఆంధ్ర ప్రదేశ్‌ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దాలన్న ధృడ సంకల్పంతో సామాన్యుడికి కూడా కార్పోరేటు స్థాయిలో వైద్య సౌక ర్యాలు కల్పించాలన్న ఆశయంతో ఎన్నో పథకాలు ఆరోగ్య శ్రీ కానీ , ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయడం, వంటివి పెద్ద ఎత్తున జరుగుతున్న విషయం మనందరికి తెలుసు. ఈ మధ్య ఒక సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ కి సంబంధించిన సమాచారాన్ని నేను సేకరించాను. దాదాపు మూడు వందల కోట్ల రూపాయలు ఈ సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ ద్వారా అందించారు. అందు ప్రతిపక్ష శాసనస భ్యులు రూ. 18 కోట్లు మంజూరు చేయించుకొన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న వారంతా ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్ధేశ్యంతో పార్టీలకు అతీతంగా ఏ శాసనసభ్యుడు, శాసన మండలి సభ్యుడు అధికారులు ఇచ్చిన ప్రకారం సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ మంజూరు చేస్తున్నారని తెలియజేస్తున్నాను. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రజలు తమ చేతి నుండి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా వైద్య సౌకర్యాలు పొంది లక్షణంగా ఆరోగ్యంతో బయటకు వెళుతున్నారని పేద ప్రజలు చెపుతున్నారు. ఇంతకు ముందు జ్వరం వస్తే 25 పైసల ట్యాబ్‌లెట్‌తో తగ్గిపోయేది. నేడు మందుల ధరలు పెరిగాయి. వాటిని కంట్రోల్ చేయ డానికి ఏదైనా వ్యవస్థను కనుగొంటున్నారా? ఏదైనా అనారోగ్యం చేస్తే, డయాగ్నోసిస్ నిమిత్తం, రక్త పరీ క్షల నిమిత్తం ప్రైవేటు డయాగ్నోస్టిక్ సెంటర్స్‌లో ఎక్కువగా డబ్బు వసూలు చేస్తున్నారు. దీన్ని అరికట్ట డానికి ఏదైనా చట్టం తీసుకురావాలని మంత్రి గార్ని కోరుతున్నాను. క్వాసీ గవర్నమెటర్ ఆసుపత్రుల్లో మెడికల్ షాప్స్‌కి టెండర్ల ద్వారా మందుల షాప్స్‌ని కేటాయించడం వల్ల ప్రైవేటులో దొరుకుతున్న మందుల కన్నా ఈ నిమ్స్, స్విమ్స్ లో రెండు మూడు శాతం ఎక్కువ రేట్లకు మందులు అమ్ముతు న్నారన్న విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఏదేమైనప్పటికి మందుల ధరలు తగ్గాలి. సామాన్యుడు తక్కువ డబ్బుతో మందులు కొనుక్కొనే విధంగా చర్యలు తీసుకోవాలి. నేను చదువుకొ నేప్పుడు మా నాన్న గారు ఒక మాట చెప్పారు. బువ్వకి, చదువుకి కొంత ఎక్కువగా ఖర్చు అవు తుంది. ఆరోగ్యానికి వాటికంటే తక్కువ ఖర్చు అవుతుందని చెప్పేవారు. కానీ నేడు మనం తినే భోజ నానికన్నా, ఆరోగ్యంపై ఎక్కువ ఖర్చు చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఎడ్యుకేషన్, హెల్త్ విషయంలో

ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. సభలో డా. రాజ్యలక్ష్మిగారు ఉన్నారు ఆవిడ డైరెక్టర్ ఆఫ్ ప్రివెన్టీవ్ మెడిసిన్ గా చేశారు. ఇతర దేశాల్లో ఆవిడ ఇక్కడ నుండి మందులు పంపించిన ఘనత ఆవిడకు దక్కింది. అయినప్పటికి మన రాష్ట్రంలో భారతదేశంలో కావాల్సిన మందులు కాకుండా ఇతర దేశాలకు కావాల్సిన డ్రగ్స్, బల్క్ డ్రక్స్ ఇక్కడ తయారౌతున్నాయి. ఇవి మీ దృష్టికి తీసుకు వస్తాను. ఆ మందులు తక్కువ ధరలకు ప్రజలకు లభ్యమయ్యేట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎక్స్ రే ఫిల్మ్ ఆరు రూపాయాలకంటే ఎక్కువ కాదు. దానికి వంద రూపాయలు తీసుకొంటున్నారు. ఎంత ఖర్చు అయినా, గవర్నమెంటే దాన్ని తయారు చేయించి తక్కువ రేటుకి విక్రయించి సామాన్య మానవుడికి అందుబాటులో తీసుకురావాలని కోరుతున్నాను. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ ద్యాన్ క్యూర్ అన్న విధంగా ఈ జబ్బులు రాకుండా ఉండడానికి గాను బెటర్ క్యూర్ హెల్త్ క్యాంప్స్ డాక్టర్లతో అయితేనేమి, ఏ జబ్బుకు ..... ఈ మధ్య స్విమ్స్‌లో ఒక క్యాంపు పెట్టారు.

మ. 12.40

ఎంత ఎన్‌లైట్ చేశారంటే, జబ్బులు రాకుండా ఉండటానికి, ఫలానాది తినడం వల్ల ఫలానా జబ్బు వస్తుంది అని చెప్పారు. ఉదాహరణకు. క్యాన్సర్ అన్నారు అధ్యక్షా. ఉప్పు చేపలు తినడం వల్ల క్యాన్సర్ వస్తుంది అన్నారు. బాగా పుచ్చిపోయిన శెనగపప్పు తింటే క్యాన్సర్ వస్తుంది. ఆనియన్ ఎక్కువ తినగలిగితే గుండె జబ్బు తగ్గుతుంది అని పెద్ద డెమానిస్ట్రేషన్ చేసి కొంచెం ఎన్‌లైట్ చేయడం జరిగింది. ఇలాంటి పద్ధతి కూడా బాగుంది. Prevention is better than cure అనే విధంగా ఈ విధంగా క్యాంపులు పెట్టి ప్రజలను ఎన్‌లైటెన్ చేస్తే బాగుంటుంది. ఆ విధంగా చేసే బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మీ ద్వారా వారికి తెలియజేస్తూ, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, చర్చ చాలా ముఖ్యమైనటువంటి చర్చ. కాని దురదృష్టం ఏమంటే, మాకు ఇప్పుడే హౌస్‌లో వీటికి సంబంధించిననటువంటి నోట్సు ఇంగ్లీషులో ఇచ్చారు. తెలుగు ఇంతవరకూ ఇవ్వలేదు. అంటే ఏదో ఒక వంతుకు చర్చ పెట్టి మమ అనిపించుకునే ఉద్దేశ్యం తప్ప, కూలంకషంగా చర్చించి తగిన నిర్ణయాలు తీసుకునే విధంగా లేదు. విషయం ఏమిటంటే, హౌస్‌లో మీరు ఇచ్చారు. ఇంత ముఖ్యమైన ఎజెండా , ఇంతవరకూ తెలుగులో ఇవ్వనే ఇవ్వలేదు. ఏం చదువుతాము, ఏం చర్చిస్తాం? విషయం చర్చించడానికైనా అవకాశం ఇవ్వాలి. అందులో ప్రభుత్వానికి చేసే సూచనలు ఏం తీసుకుంటారు, ఏం తీసుకోరు అన్నది మీరు ఆలోచించుకోవాలి. కాని చర్చించడానికి తగిన విధంగా అవకాశమే ఇవ్వకపోవడం కరెక్టు కాదు అనేది నా అభిప్రాయం .

సరే ఇప్పుడు ప్రభుత్వం వైపు నుంచి ఆరోగ్యం అనగానే ఆరోగ్య శ్రీ పథకం గురించి మాట్లాడుతున్నారు. చాలా సంతోషం . ఆరోగ్య శ్రీ పథకం కొంత మందికి ఉపయోగపడుతున్న మాట వాస్తవం . వన్ పర్సెంట్ అలా. కాని అదే సర్వ రోగ నివారిణి అనుకోవడం కరెక్టు కాదు. పెద్దలు ఇప్పుడే మాట్లాడుతూ చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఉన్న లోపాలు గురించి చెప్పారు. ఆ ఆరోగ్య శ్రీ పథకం బాగానే ఉంది. కాని అందులో గల లోపాల గురించి, వాటి నివారణ చర్యల సంగతి ఏమిటి? వాటి గురించి మనం గతంలో హౌస్‌లో చర్చించాము. ఈ కార్పొరేట్ హాస్పటల్సుపైన ఒక అధ్యయనం చేయించండని. లోపాల గురించి అధ్యయనం చేయించమని, కమిటీ వేయమని చెప్పడం

జరిగింది. కమిటీ వేయాలనుకున్నాము. అది అమలు జరగలేదు. మన రాబడి నుంచి వచ్చే నిధు లన్నీ కార్పొరేట్ సంస్థలు ఎక్కువ చార్జ్ వసూలు చేసి కొట్టేస్తున్నారు. దాని వల్ల మనం ఇచ్చే నిధులు కూడా సద్వినియోగం కాని పరిస్థితి అవుపడుతున్నది. కాబట్టి ఇటువంటి చర్యలు తీసుకోవడం అవ సరమని నేను అభిప్రాయపడుతున్నాను అధ్యక్షా.

ఇప్పటికి కూడా ఈ కార్పొరేట్ హాస్పటల్సులో చూపించుకునే వారి సంఖ్య మొత్తం రాష్ట్రంలో 13 శాతం కన్నా ఎక్కువ లేదు. మిగతా 87 శాతం మంది ప్రజలు ఇవ్వాల్టికి కూడా ప్రభుత్వ వైద్యాన్నే నమ్ముకుంటున్నారు. అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు. 87 శాతం మంది ప్రజలు అంటే అందులో ఎస్‌సి, ఎస్‌టి, బిసి , మైనారిటీ ప్రజలు , వీళ్లకు సంబంధించినటువంటి ప్రభుత్వ వైద్యాన్ని అందించడంలో ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి చర్యలేమిటి?

ఉదాహరణకు ప్రైమరీ హెల్త్ సెంటర్సు అధ్యక్షా. ఇటీవలి కాలంలో చాలా పెండెన్సీ వుంది. సుమారు 2,666 ఉండాల్సిన దానిలో 1570 మాత్రమే ఉండాలని లెక్కలు చెబుతున్నాయి. ప్రతి 30 వేల జనాభాకూ ఒక ఆసుపత్రి ఉండాలి. కాని ఇప్పుడు ఆ విధంగా లేవు. ఒక లక్ష జనాభాకు సామాజిక ఆరోగ్య కేంద్రాలు 800 ఉండాలని అన్నారు కాని 291 మాత్రమే ఉన్నాయి . అదే విధంగా జిల్లాకు ఒక బోధన ఆసుపత్రి ఉండాలన్నారు . అది సగం జిల్లాలకే పరిమితం అయింది . ఇందులో 40 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి . మందులు లేవు. ఉంటే నిర్లక్షం . ఆ మందులు కూడా అవసరమైనవి దొరకవు . అవసం లేనివి లాభాలు వచ్చే వాటిని ఖరీదు చేసి ఆసుపత్రులలో పెడుతున్నారు . అంత దాకా ఎందుకు? మన ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ హాస్పిటల్స్‌లో అవసరమైన ఒక చిన్న ట్యాబ్లెట్ దొరకదు . ఒక స్టాండర్డ్ కంపెనీ మందులు దొరకదు . ఎక్కడా పనికి రాని మందులు ముందు పెడతారు . ఇట్లాంటి వాటి మీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది? ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు ఏం తీసుకుంటుందో చెప్పలేని పరిస్థితి . అదే విధంగా ఈ ప్రైమరీ హెల్త్ సెంటర్సు ద్వారా పేద ప్రజలకు వైద్యం అందించాలంటే ఇద్దరు డాక్టర్లు ఉండాలి . ఒక మగ మరియు ఒక ఆడ . ఇద్దరూ స్థానికంగా ఉండాలి . స్థానికంగా ఉండకుండా హైదరాబాదు నుంచి రావడం పోవడం చేస్తున్నారు . కొన్ని సందర్భాలలో రావడం లేదు . అందువల్ల ఇద్దరు డాక్టర్లు ఉండాలన్నది చాలా ముఖ్యమైన విషయం . ఆ విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

అదే విధంగా మూఢ నమ్మకాలు బాగా పెరిగిపోయాయి . ఈ వైద్యం సకాలంలో అందక ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ ప్రజలు మూఢ నమ్మకాలకు గురి అవుతున్నారు . ముఖ్యంగా గ్రామాల ప్రజలు . మా నల్లగొండ జిల్లాలో ఇటీవలి కాలంలో సజీవ దహనాలు జరిగాయి . బాణామతి చేశాడని, అది కూడా ఒక ఎస్‌సి, లేక బిసి అని ముద్ర వేసి, మంత్రాలు చేస్తున్నాడని సజీవ దహనం చేసిన సంఘటనలు ఉన్నాయి . మన ప్రభుత్వం మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ఏ రకమైన చర్యలు తీసుకుంటోంది? ప్రజలలో ఎందుకు అవేర్‌నెస్ తీసుకురావడంలో ఎందుకు జాగ్రత్తలు తీసుకోవడం లేదు? అలాగే గిరిజన ప్రాంతాలలో సీజన్‌లో విష జ్వరాలు వస్తున్నాయి . రక రకాల రోగాలు వస్తు న్నాయి. చనిపోతున్నారు . సీజనల్ రోగాల విషయంలో ప్రభుత్వం సీజనల్‌గానే ఆలోచిస్తుంది .

అసలు గిరిజన ప్రాంతాలలో శాశ్వతంగా ఈ రోగాలు రాకుండా వైద్య సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుంది?

అదే విధంగా పారిశుధ్యానికి సంబంధించింది కూడా చాలా ముఖ్యమైనది . గ్రామాలలో పారి శుధ్య సమస్య చాలా తీవ్రంగా ఉంది . అది గిరిజన ప్రాంతాలు కావచ్చు, దళిత ప్రాంతాలు కావచ్చు . బలహీన వర్గాల ప్రాంతాలు కావచ్చు . వీటిల్లో ఈ సమస్య చాలా తీవ్రంగా ఉంది . గ్రామ పంచాయతీ లను అడిగితే సంవత్సరానికి రూ.10,000 ఇస్తున్నారు . బ్లీచింగ్ పౌడరో మరొక్కటో సప్లై చేస్తారు . అది రెండు మూడు సార్లు కొట్టడానికి కూడా సరిపోదు. మరి రోగాలు వచ్చాక మందులు ఇవ్వడం కన్న, రోగాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు ఏం తీసుకుంటున్నారు? ఈ విషయంలో ప్రభుత్వం యొక్క బాధ్యత ఏమిటి? దీంట్లో స్పష్టత లేదు . తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

అదే విధంగా గ్రామాలలో ఆర్ఎంపి డాక్టర్లు ఉన్నారు . ఒక్కొక్క గ్రామంలో ఇద్దరు చొప్పున ఉన్నారు . వారికి ట్రైనింగ్ ఇచ్చి, ఏ రోగానికి ఏ మందులు ఇవ్వాలన్నది, పర్మిట్స్ ఇచ్చి, వాళ్లలో చైత న్యాన్ని బట్టి వైద్య సదుపాయం కల్పిస్తే ప్రజలలో మూఢ నమ్మకాల పట్ల విశ్వాసం సన్నగిల్లి, గ్రామా లలో తక్కువ ఖర్చుతో వైద్యం చేయించుకునే అవకాశం ఉంటుంది . తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందగలిగే ఈ అర్ఎంపి డాక్టర్ల విషయంలో ప్రభుత్వ వైఖరి ఏమిటి? ఈ విషయమై గతంలో చర్చ జరిగింది . కాని విధాన పరమైన నిర్ణయాలు తీసుకోలేదు . కాబట్టి విధానపరమైన నిర్ణయాలు ఈ విషయంలో తీసుకోవాలని కోరుతున్నాను . ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ వైద్యంతో పాటు ప్రసూతి వైద్య సదుపాయం కూడా కల్పించాలి . అంగన్‌వాడీ సెంటర్స్ పర్‌ఫెక్ట్‌గా పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. అలాగే 4050 రకాల స్టాండర్డ్ కంపెనీ మందులు అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలి . మందుల విషయంలో చాలా అన్యాయం జరుగుతుంది . కనీస మందులు లేవు. చిట్టీలు రాస్తే బయట తెచ్చుకునే పరిస్థితి . ఈ పరిస్థితి చక్కదిద్దాలని కోరుతున్నాను .

అధ్యక్షా, మనకు ముగ్గురు మంత్రులు ఉన్నారు . అసలు ఆ డిపార్టుమెంట్సు మధ్య సమ న్వయం లేదు . మంత్రులు బాగానే ఉన్నారు . అసలు ఏ డిపార్టుమెంటు ఏం పని చేస్తుంది? ఈ మూడింటి మధ్య సమన్వయం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది . అలాగే హోమియో, ఆయుర్వే దం వంటి రెండు మూడు రకాల వైద్యాలు ఉన్నాయి . బోర్డులు ఉన్నాయి . హైదరాబాదులో బోర్డులు చూస్తున్నాం కాని, వాటిలో మందులు కాని, తగిన ప్రచారం కాని లేవు . ప్రభుత్వ నిధులు ఖర్చు అవు తున్నాయి . కాని అవి సద్వినియోగం కావడం లేదు . దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతు న్నాను . అందువల్ల పేదలకు ఉపయోగం జరుగుతుంది . అన్నింటికీ ఆరోగ్యశ్రీయే మందు కాదు . నిజమైన పేదలకు నిజమైన వైద్యం అందించేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ జి. వెంకట రమణా రెడ్డి: అధ్యక్షా, ఆరోగ్యం పైన చర్చలో పాల్గొనే అవకాశం కల్పించి నందుకు ముందుగా మీకు ధన్యవాదాలు . ఈ ప్రభుత్వం పెద్దలు రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి

అయిన తర్వాత వైద్యం పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి అనేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఇంకా పేదవాళ్లకు నిజమైనటువంటి వైద్యం దొరకడం లేదు అని కొన్ని చోట్ల వినబడుతున్న మాట వాస్తవం .

మ. 12.50

ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఉండే వారికి మేలైన వైద్యాన్ని అందించడం కొరకు ప్రయిమరీ హెల్త్ సెంటర్స్‌ను కట్టి, క్రొత్తగా వైద్యులను రిక్రూట్ చేసినప్పటికీ, వారిపైన నియంత్రణ ఉంటున్నదా? వారు వారి యొక్క విధులను సరిగా నిర్వర్తిస్తున్నారా? అని అనుకున్నప్పుడు. ఇది చట్ట సభలలో ఇక్కడ మాట్లడుతున్నప్పుడు కొంత బాధ కలుగుతున్నది. గ్రామాలలో ఒక డాక్టర్, ఇద్దరు డాక్టర్లు ఉండాల్సిన ప్రదేశాలలో, వాళ్లు పట్టణాలకు పరిమితమై ప్రయివేటు ప్రాక్టీసుకు అతి దగ్గరై, ఈ ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పడంలో ఏమాత్రం అనుమానం లేదని చెపుతున్నాను.

అదే విధంగా, మొన్న నేను ఒకరోజు Medical Camp జరుగుతూ వుంటే అక్కడకు వెళ్లాను. ఆరోజు Primary Health Center building inaugurate చేసిన రోజు, అక్కడ ఒక ఎక్స్‌రే సెంటర్‌ను ప్రారంభించాము. ఆరోజు ప్రారంభించిన నాడు దాని మెకాన్ని చూసిన పరిస్థితి మళ్లీ ఒక రెండు మూడు సంవత్సరాల తరువాత నేనుపోతే, దానికి వైరింగ్ లేదు, ఆ ఎక్స్‌రే పనిచేయడం లేదు. ఎందుకు పనిచేయడం లేదంటే, ఆనాడు పెట్టారు ఈనాటిదాక దానివైపు చూడలేదంటే, నేను అక్కడ రెండున్నర గంటలు కూర్చొని, ఆ వైరింగ్ మొత్తం చేయించిన తరువాత ఎక్స్‌రే బయటకు వస్తే తప్పా నేనుపోను అన్న తరువాత, ఆరోజు ఎక్స్‌రే పనిచేయడం జరిగింది. అంటే, ప్రభుత్వం మంచి ఉద్దేశంతో పేద వాళ్లకు మేలైన సేవలను అందించాలనే ఉద్దేశంతోటి పెట్టినా, అక్కడ ఉండే డాక్టర్లుగాని, District Medical Officers గాని, సంబంధిత అధికారులు దున్న పోతు ఈనిందంటే దొడ్లో కట్టేయండన్నట్లుగా ఉండకుండా, నిజమైన సేవ జరుగుతుందా? లేదా అనేది చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వ యంత్రాగం పైన వుందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

అదేవిధంగా, ప్రభుత్వ ఆసుపత్రులు చాలా పెద్ద మొత్తంలో పనిచేస్తున్నప్పటికీ, ఇంకా మేలైన వైద్యం అందడంలేదు. ఉదాహరణకు మా వరంగల్ యం.జి.యం లాంటి ఆసుపత్రులలో మంచి మంచి మెషిన్స్ ఉన్నాయి. కాని వాటిని ఆపరేట్ చేసే వాళ్లు లేక, సి.టి స్కాన్ వంటి టెస్ట్‌లు బయట చేయించుకొని రమ్మని రాసిపంపిస్తున్నారు. అక్కడ అధికారులు కొంత manipulation చేయడం వల్ల, నిజంగా వాళ్లకు సేవ దొరకడం లేదు. కాబట్టి, ఈ యొక్క మెడికల్ దానిమీద నియంత్రించడం కొరకు, మొన్న ఏ రకంగా నైతే సోషల్ వెల్ఫేర్ హాస్టల్ యొక్క స్థితిగతులను తెలుగుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం శాసన సభ్యులను, శాసన మండలి సభ్యులను, అధికారులందరూపోయి ఒక రిపోర్టు ఇచ్చినట్లుగా. ఈరోజు Primary Health Centre గాని, జిల్లా హస్పటల్స్ గాని, వారి పని తీరు గురించి అక్కడ ఉన్న డాక్టర్ల యొక్క స్థితిగతుల గురించి తెలుగుకోవడానికి, ఒక రిపోర్టును ప్రజాప్రతినిధుల నుంచి తీసుకోవడం వల్ల, అధికారులకు పని చేయాలనే సంకల్పం వస్తుందని చెప్పి, ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, ఈ రోజు కార్పోరేట్ హాస్పటల్స్ చాలా పెద్దమొత్తంలో లాభాల ఆర్జిన కొరకు పని చేస్తున్నారు తప్పా, సమాజం వల్ల ఈ హాస్పటల్స్ పెట్టడం వల్ల మన స్థితి పెరిగింది. ఆర్థికంగా మనం బాగా బాగుపడుతున్నాము, మనం కూడా సమాజానికి కొంత సేవ చేయాలనే ఉద్దేశంతోటి, ఇప్పటికైనా గ్రామాలలో ఉండే వాళ్ల కొరకు రెగ్యులర్‌గా మెడికల్ క్యాంప్స్ నిర్వహిస్తే చాలా మెరుగైన సేవలు అందుతాయని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఉదాహరణకు మొన్న నేను ఒక గ్రామానికి వెళ్లినప్పుడు వ్యవసాయధారులకు సంబంధించిన వాళ్లు, అక్కడ ఉచితంగా కళ్ల పరీక్ష చేస్తూ, వాళ్లకు కంటి అద్దాలు ఇచ్చే పరిస్థితులలో నేను చాలా బిత్తరపోయాను. చాలామంది లైను కట్టారు. దాదాపు నూరు, నూటయాభైమంది లైన్‌లో నిలబడితే, అందరికీ కూడా కంటి అద్దాలు కావలసిన పరిస్థితి ఉన్నది. అంటే ఈ రోజు గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద వాళ్లు, వారికి ఉండే కళ్లు సరిగా కనబడకపోయినా, వారికుండే ఆర్థిక స్థితిగతులవల్ల సరిగా ఆసుపత్రికి వెళ్లి, కళ్ల అద్దాలు తీసుకోలేని పరిస్థితి ఉంది. అదేవిధంగా, గ్రామాలలో ఉండే పేదవాళ్లు నిజంగా గుండె జబ్బు వచ్చిన పరిస్థితి ఉన్నాగాని, ఎవరు కూడా ఆసుపత్రికి పోయి చూపించుకోలేకపోగా, రాత్రి బాగానే ఉన్నాడు, ఉదయానికి చనిపోయాడు అనే వార్తలు వింటున్నాం. కాబట్టి, మెడికల్ క్యాంప్స్ విరివిగా నిర్వహించడం వల్ల చాలా కాలం వారు బ్రతికే అవకాశం ఉంటదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అదేవిధంగా, ఈ రాష్ట్ర ప్రభుత్వం 108 యొక్క సేవలను ఏర్పాటుచేసి చాలా బాగా చేస్తున్నది. 108 ఏవిధంగానైతే సక్సెస్‌ఫుల్‌గా నడుస్తున్నదో, అదే రీతిలో మిగతా సంస్థలు కూడా నడవడానికి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని, ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అదేవిధంగా ముఖ్యమంత్రిగారి యొక్క సహాయ నిధి నుండి విరివిగా డబ్బులు ఇచ్చినా కూడా, ఇంకా గ్రామాలలో ఉన్న పేద వాళ్లకి మేలైన సేవలందించడంలో కొంత వెనుకబడిఉన్నది. అయినప్పటికీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని మనం అభినందిస్తూనే, రాష్ట్రంలో మెరుగైన సేవలు అదించడం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రిగారు మూడు మంత్రిత్వశాఖలు ఏర్పాటు చేసినా, అధికారులలో సమన్వయం లేక నిజమైన పేద వాళ్లకు న్యాయం జరగడంలేదనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

అదేవిధంగా, నిమ్స్ హాస్పటల్ గురించి కూడా మాట్లాడుకోవాలి. నేను మొన్ననే మా ఫాదర్‌కి బాగాలేకపోతే నిమ్స్‌కి తీసుకుపోయాను. నా తండ్రికే, ఒక శాసన మండలి సభ్యుడి తండ్రికే అక్కడ దాదాపు ఉదయం పోతే, సాయంత్రం వరకు అక్కడ బెడ్ దొరికే పరిస్థితి లేదు. అంటే, ప్రభుత్వ ఆసుపత్రులపైన చాలా నమ్మకం ఉన్నను. ఆ రోజు చాలా మంది స్ట్రెచ్చర్ మీద పడుకుంటున్నారు, చాలా మంది యిబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం క్రొత్తగా బ్లాక్స్ కట్టాలని అనుకున్నా, తొందరగా వేగవంతంగా కట్టాలి. ఎందుకంటే, ఎన్ని కార్పోరేట్ ఆసుపత్రులు ఉన్నాగాని, నిమ్స్ హాస్పటల్ పైన ప్రజలకు చాలా విశ్వాసం ఉంది. కాబట్టి, అలాంటి విశ్వాసం ఒక్క నిమ్స్ హాస్పటల్‌కే కాదు, ఇలాంటి విశ్వాసం జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు పైన ఉండాలి. ఆ రకంగా ఉండకపోతే, నిజమైన పేదవాళ్లకు లాభం జరగదు. ఉదాహరణకు ఈవిధంగా చెప్పుకుంటూపోతే, మన రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో మూడు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ ఏర్పాటు చేస్తామని, మన ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు. దానికి డబ్బులు కూడా కేటాయించారు. కాని ఆ యొక్క హాస్పటల్స్ పనితీరు బాగుండకపోతే, నిజంగా న్యాయం జరగదు.

అదేవిధంగా ముఖ్యంగా ప్రతి ఒక్కరికి వచ్చే వ్యాధులలో, నీటి ద్వారా వాతావరణం ద్వారా వచ్చే వ్యాధులే అధికంగా ఉన్నాయి కాబట్టి, నీటి యొక్క అవసరతను మన పెద్దలు మాట్లాడుతూ చెప్పారు. మా సీనియర్ సభ్యులు చుక్కా రామయ్య గారు మాట్లాడారు. ఈరోజు గ్రామాలలో ఎక్కడబడితే అక్కడ నీళ్లు చూస్తే కలుషితమైన నీరు తాగడం వల్ల, చాలా వ్యాధులు వస్తున్నాయి. కాబట్టి, నీటిపైన కూడా విరివిగా ఎవరికి వారు మాకు సంబంధం లేదు, నీరు పంచాయితీరాజ్ శాఖ చూసుకుంటుంది, మునిసిపాలిటీ చూసుకుంటది, మాకు సంబంధం లేదు అన్నట్లుగా కాకుండా, నీటిపైన కూడా నియంత్రణ, మంచినీరు త్రాగించడం, మంచినీరు త్రాగించడం ద్వారా మంచి ఆరోగ్యం యివ్వడం. ఇవన్నీ జరుగుతాయనే ఉద్దేశంతోటి నీరుపైన నియంత్రణ ఉండాలి.

అదేవిధంగా మిగతా విషయాలకు వచ్చేస్తే, ప్రభుత్వం 104 ప్రవేశపెడుతుంది అన్నారు, నిజంగానే మంచి జరుగుతుందని ఆశిద్దాం. అదేవిధంగా, గ్రామాలలో ఉండే ఆర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్లకు ప్రభుత్వం మంచి ట్రైనింగ్ ఇచ్చి నిజంగా అర్థరాత్రి ఏ కష్టం వచ్చినా, పిలిస్తే పలికే ఆర్.ఎం.పి డాక్టర్లకు, ప్రభుత్వం ఏదైనా గుర్తింపు యిచ్చి. అదేవిధంగా, ఒకనాడుమన రాష్ట్ర ప్రభుత్వంలోనే ఇండియన్ మెడిసిన్ అనే ఒక ప్రభుత్వ శాఖ ఉండేది. కాని ఇండియన్ మెడిసిన్ అనేది ఎక్కడా కన్పించడం లేదు. అందరూ కూడా ఇంగ్లీషు మందులకు అలవాటుపడ్డారు. ఎక్కడ చూసినా బోర్డులు మాత్రం ఉన్నాయి. డాక్టర్లు మాత్రం పనిచేసిన దాఖలాలు ఎక్కడా కనబడుటలేదు. కాబట్టి వాటి పైన కూడా, అది ఎందులో కలిపారు మాకు తెలియదు. కాని ఇండియన్ మెడిసిన్, యునాని, హోమియోపతి హస్పటల్స్ యొక్క పనితీరు కూడా పెరగాలి. ఇప్పటికీ ఆయొక్క డాక్టర్ల పైన వైద్యం పైన ప్రజలకు నమ్మకం ఉన్నది. ఆ నమ్మకాన్ని, దృష్టిలో పెట్టుకొని ఆ రకంగా ముందుకు తీసుకొని పోవలసిందిగా మిమ్ములను అందరినీ కోరుతున్నాను.

ముఖ్యంగా ఈ యొక్క పోయిజన్ తీసుకునే పేషెంట్స్ గురించి మాట్లాడాలి అధ్యక్షా, జీవితం మీద విరక్తి పుట్టి, ముఖ్యంగా మా ప్రాంతంలో అసలు బ్రతకడమే దండగనుకొని పోయిజన్ త్రాగితే. వాడు బ్రతికి అనుదినము చచ్చేటువంటి పరిస్థితి ఉంది. ఎందుకంటే, పోయిజన్ తీసుకున్న పేషెంట్‌కు వాడు బ్రతకడానికి ప్రయివేటు హాస్పటల్‌కుపోతే, వాడి సిలుము వదులుతది. వాడు బ్రతికి ఎందుకు బ్రతికానా అని బాధపడే పరిస్థితి ఉంటుంది. కాబట్టి, ప్రభుత్వ ఆసుపత్రికి పోతే, వాళ్లు బ్రతకడానికి పెట్టేటువంటి దానిని వెంటిలేటర్స్ అంటారు. ఆ వెంటిలేటర్స్ సరిగా లేక అవి పనిచేయటం లేదు కాబటి, తాము ప్రయివేటు హాస్పటల్స్‌ను ఆశ్రయిస్తున్నామని పేషెంట్స్ అంటున్నారు. కాబట్టి, ప్రతి ప్రభుత్వ హాస్పటల్‌లో వెంటిలేటర్స్ యొక్క పనితీరు ఆక్సిజన్ యొక్క సప్లై, కరెంట్ సప్లై, బెడ్స్ యొక్క స్థితిగతులు, అన్నీ కూడా బాగా ఉండేవిధంగా వైద్య శాఖ చర్యలు తీసుకొని, ఇంకా కొంత మెరుగైన సేవలు అందించడం కొరకు దీని మీద ఎక్స్‌పర్ట్స్ ఒపీనియన్ తీసుకోవాలని ప్రజాప్రతినిధులను ఇన్వాల్వ్ చెయ్యాలని తమరి ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.శేషారెడ్డిః అధ్యక్షా, ఈనాడు హెల్త్ విషయం మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మన ముఖ్యమంత్రిగారు డాక్టర్ కాబట్టి,

వైద్యానికి కావలసిన ప్రాముఖ్యతనిస్తు న్నందుకు ఆయనకు, మంత్రిమండలికి నాయొక్క ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మ. 1.00

మనకందరికీ తెలుసు ఈనాడు ప్రభుత్వ హస్పటల్‌లో 40 శాతం డాక్టర్ల కంటే ఎక్కువ మంది రిక్రూట్ కావడం లేదు . ప్రభుత్వం ఎంత ప్రయత్నం చేసినా డాక్టర్లు అధిక సంఖ్యలో ఉన్నారు మనం ఎందుకు రిక్రూట్ చేయలేకపోతున్నాం అంటే ఒక్కటే కారణం వారికి ప్రభుత్వం ఇచ్చే జీతాలు చాలా తక్కువ . పదిహేను వేల రూపాయల జీతం ఒక డాక్టరుకు ఇస్తుంటే ఏ డార్టరూ పని చేయడానికి ముందుకు రాడు . ఏ విధంగా అయితే అటానమస్ కాలేజీలలో ఈరోజు జీతాలు పెంచడం జరిగిందో అదే విధంగా డాక్టరకు కనీసం 40 వేల రూపాయలు జీతం లేనిదే ఏ డాక్టరూ పని చేయలేడు. కాబట్టి మనకు హస్పటల్స్ నిర్మాణం ఖర్చు కానివ్వండి, మెడిసిన్స్ ఖర్చు కానివ్వండి పూర్తిగా సద్వినియోగం కావాలంటే తప్పని సరిగా డాక్టర్సు యొక్క జీతాలు పెంచాలి . అదే విధంగా రెండవ విషయానికొస్తే ఈ యొక్క డాక్టర్సు తప్పని సరిగా ప్రభుత్వ హస్పటల్‌కు కనీసం రెండు కిలో మీటర్ల లోపలనే ఉండాలి అనేటటువంటి రూల్ పాస్ అయితే మాత్రం వారు అందుబాటులో ఉంటారు. లేని పక్షంలో డాక్టర్లు అందరూ కూడా ఎక్కడో హస్పటల్‌కు 40 కిలో మీటర్ల దూరంలో ఉంటూ వారు కేవలం వచ్చి మూడు గంటల సేపు మాత్రమే హస్పటల్‌లో ఉండి మిగిలిన టైం అంతా దూరంగా ఉంటున్నారు . అందువల్ల దీని గురించి ఒక చట్టాన్ని తీసుకురావలసిన బాధ్యత మనందరి మీద ఉంది . అదే విధంగా నర్సెస్ అపాయింటుమెంటు చాలా తక్కువగా ఉంది . ముఖ్యంగా ఈ యొక్క నర్సెస్ డిగ్రీ కాలేజెస్‌ను రప్పిస్తే పీ.జీ కాలేజెస్ లేక M.Sc (Nursing) లేక చాలా చోట్ల నర్సెస్ ట్రైనింగ్ స్టాఫ్ దొరకడం లేదు . అందరూ కూడా పీ.జీ కోర్సు కోసం బయట స్టేట్‌కు వెల్తున్నారు, చాలా డొనేషన్ చెల్లిస్తున్నారు . కాబట్టి ఈయొక్క నర్సెస్ తప్పని సరిగా మనం all government colleges లో, హస్పటల్స్‌లో తప్పని సరిగా M.Sc(Nursing) సీట్లు ఇప్పించాల్సిన బాధ్యత మరొక్కసారి పరిశీలించమని నేను కోరుతున్నాను . అదే విధంగా బ్లడ్ డొనేషన్ క్యాంప్సు పెట్టి తప్పని సరిగా బ్లడ్ కలెక్ట్ చేస్తున్నారు . కానీ నేను మొన్న కాకినాడ బ్లడ్ డొనేషన్ క్యాంపుకు వెళ్లినప్పుడు ఇంచుమించు నాలుగు వేల మంది స్టూడెంట్సు బ్లడ్ ఇవ్వడానికి సిద్ధపడితే నేను one week నుంచి చెప్పినప్పటికి కూడా మాయొక్క జనరల్ హస్పటల్ నుంచి బ్లడ్ కలెక్ట్ చేసుకోవడానికి రాలేదు . నాలుగు వేల మంది బ్లడ్ ఇవ్వడానికి సిద్ధ పడితే కేవలం 150 మందిది మాత్రమే తీసుకోవడం జరిగింది . కాబట్టి ఈ విషయంలో తప్పని సరిగా అవేర్‌నెస్ క్రియేట్ అయింది . మనం ప్రతి వాళ్లకు బ్లడ్ ఇవ్వాలి . ఆరు నెలలకు ఒకసారి ఇవ్వడం నష్టం లేదు కాబట్టి ఆ అవేర్‌నెస్ ఉపయోగించుకొని బ్లడ్ కలెక్షన్ తప్పనిసరిగా గవర్నమెంటు ముందుకు వచ్చి హస్పటల్‌ను ఒక బాధ్యతగా చేపట్టి సొసైటీ ముందుకు వస్తుంది కానీ వాళ్లకు కూడా కలెక్టింగ్ బ్యాగ్స్ లేక ఈ యొక్క అవకాశం మనం వినియోగించుకోవడం లేదు . అందువల్ల తప్పనిసరిగా ఈ బ్లడ్ డొనేషన్ అవేర్‌నెస్ మనం గుర్తించి ప్రతి పేదవానికి కూడా బ్లడ్ ఉచితంగా ఇవ్వాలి అనే విషయం మీద మనం ఒక కార్యక్రమం చేపట్టాలని నేను కోరుతున్నాను .

అదే విధంగా ఇప్పుడే చెప్పారు మిత్రుడు వెంకట రమణా రెడ్డి గారు తప్పని సరిగా ఏ విధంగా అయితే సోషల్ వెల్ఫేర్ హస్పటల్స్ విజిట్ చేశామో ప్రతి MLA, MLC అందరూ కూడా కనీసం 15 రోజులకొకసారి ఒక నాలుగు అయిదు హస్పటల్స్‌ను కనుక విజిట్ చేయగలిగినట్లయితే

అక్కడ తప్పని సరిగా defects తెలుసుకొని అది మనం ఏ విధంగా పటిష్ఠం చేయవచ్చు అనే విషయం పట్ల ఒక అవగాహన వస్తుంది . అదే విధంగా ఈనాడు కార్పోరేట్ హస్పటల్స్ అన్నీ కూడా లాభార్జనతో ముందుకు వెల్తున్నాయి కాబట్టి ప్రతి కార్పోరేట్ హస్పటల్ కూడా తప్పని సరిగా 15 శాతం సర్వీసెస్ వాళ్లకు పూర్ పీపుల్‌కు ఇవ్వాలనే నిబంధన ఏర్పాటు చేసినట్లయితే తప్పని సరిగా పేద ప్రజలకు కూడా న్యాయం చేయాలని తెలియజేసుకుంటూ ఈ విషయాల పట్ల శ్రద్ధ తీసుకొని మినిస్టర్స్ అందరూ ఇక్కడే ఉన్నారు వారందరూ కూడా ఒక ప్రత్యేకమైన కార్యక్రమం చేపడతారని కోరుకుంటూ నాయొక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .

డా. కె. రాజ్యలక్ష్మి:- అధ్యక్షా, ఈనాడు హెల్త్ డిపార్టుమెంటు మీద మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చిన వాళ్లకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఇంతకు ముందు ఈ యొక్క హెల్త్‌కు బడ్జెట్ 72 crores ఉండేది అధ్యక్షా . అది ఈనాడు 142 crores అంటే almost double అయింది అధ్యక్షా . అయితే దానికి తగినట్లుగానే మనకు పాపులేషన్ పెరుగడం వంటివి ఉన్నా కూడా మనం ఎంతో జాగ్రత్తతో డబ్బు పెంచి, హాస్పటల్స్ పెంచినా కూడా ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినట్లుగా వారికి కావలసినవి దొరకడం లేదు అన్నది ముఖ్యంగా ఫ్యామిలీ వెల్ఫేర్ . ఫ్యామిలీ వెల్ఫేర్‌లో institutional deliveries పెంచాలి . ఆ పెంచడానికి కూడా Government of India నుంచి చాలా రకాలుగా పూర్తిగా డబ్బులు వస్తున్నాయి . Institutional deliveries పెంచుతున్నప్పుడు మనం చిత్త శుద్ధితో వాళ్లకు ఒకవేళ దగ్గరగా ఉన్న గవర్నమెంటు హస్పటల్‌కు కాకుండా ప్రైవేట్ హస్పటల్‌కు వెళ్లినా కూడా వాళ్లకు మనం డబ్బు ఇస్తున్నాం . So that they can go for institutional delivery. అయితే ఇందులో కొన్ని రకాలుగా ఇప్పటికి కూడా ప్రతి వాళ్లలో మగ పిల్లవాడు పుడితే Rs.350/- ఆడపిల్ల పుడితే Rs.250/- మాకు ఇచ్చేయాలి అని అడగడం మీ జేబుల్లో నుంచి ఇవ్వడం లేదు గవర్నమెంటు ఇచ్చే డబ్బుల్లోంచే మేము తీసుకుంటున్నాం అని అనడం కూడా జరుగుతుంది అధ్యక్షా . అంటే ఇటువంటివి జరుగకుండా ఉన్నట్లయితే మనం ఇచ్చిన డబ్బు కరెక్టుగా వాళ్లకు కనుక వెళ్లినట్లయితే ఇది ఇంకా బాగుంటుంది దానికి కావలసిన పర్యవేక్షణ అవసరం అని చెబుతున్నాను . అదే విధంగా అకాడమిక్స్ కంట్రోల్ ప్రోగ్రాం ఇందాక చుక్కా రామయ్యగారు చెప్పారు అకాడమిక్స్ కంట్రోల్ ప్రోగ్రాంలో ముఖ్యమైనది water and food అధ్యక్షా . Water గురించి వారు చెప్పారు water born diseases దాదాపు 70%. వాటర్‌ను కనుక మనం కంట్రోల్ చేయగలిగితే మనం ఈజీగా చాలా డబ్బు సేవ్ చేసుకొని దాన్ని వేరే type of diseases కు ఇచ్చుకునే అవకాశం ఉంది. Water analysis laboratories ఇందాక చెప్పినట్లుగా మునిసిపాలిటీల్లో, పంచాయతీరాజ్‌లో ఉన్నదే కాకుండా అసలు every protected water supply should be certified by the medical department that it is portable water. అది కాకుండా అన్ని హోటల్స్‌లో ఊరినుంచి వచ్చిన వారంతా భోజనం చేస్తారు వాళ్లు పోర్టబుల్ వాటరు, బోర్‌వెల్ వాటరు కలిపేస్తారు . దాని వల్ల వచ్చే జబ్బులను అరికట్టాలంటే వాటికి కూడా కంట్రోల్ ఉండాలి . మనకున్న పరిధిలో ఉన్న ల్యాబొరేటరీస్ ఫెసిలిటీస్‌లో వాటిని చాలా improve చేయాల్సిన అవసరం ఉన్నది. మనం త్రాగే నీరు అంటే బాటిల్స్‌లో ఉన్న నీరు 75% are adultrated. అందువల్ల బాటిలో ఉంది కాబట్టి ఆ నీరు త్రాగితే బాగానే ఉంటుంది అని అనుకోవడానికి లేదు .

అదే విధంగా food అధ్యక్షా, Food గురించి ఎవ్వరూ మాట్లాడలేదు కాబట్టి నేను మాట్లాడుతున్నాను. Municipal Corporation of Hyderabad లో ఎనిమిది మంది Food Inspectors ఉన్నారు అధ్యక్షా . ఈ యొక్క Food Inspectors 15 సంవత్సరాల నుంచి ఎంత మంది ఉన్నారో ఇప్పుడు కూడా అంతే మంది ఉన్నారు . ఎన్ని food institutions వచ్చాయి, ప్రతి రోడ్డు ప్రక్కన food అమ్ముతూనే ఉన్నారు అధ్యక్షా . వీటి మీద ఎక్కడా కంట్రోల్ లేదు . అవసమైన వాటిలో మనకు ఏ విధమైన కంట్రోల్ ఇక్కడ లేదు . అది ఉండకపోతే prevention is very very dificult. ఒక చిన్న ఎగ్జాంపుల్ ఎండాకాలం వచ్చిందంటే అందరూ చెరుకురసం త్రాగుతుంటారు . ఆ యొక్క చెరుకు రసం వంద స్యాంపుల్స్ తీసుకుంటే అందులో 85 samples are adultrated. దానివల్ల డయేరియా వ్యాధి వచ్చే అవకాశం ఉంది . కాబట్టి Food Inspectors, Food Inspection అదే కాకుండా PFI Act క్రింద there is a licensing system. License system ఉన్నట్లయితే ఆ particular institution is licensed అని మనకు తెలుస్తుంది . లైసెన్సింగు సిస్టమ్ పాస్ అయి దాదాపు పది సంవత్సరాలు అయింది . Still licensing system is not introduced, I do not know why? Suppose we introduced licensing system which has been already passed, will also get enough money to appont Food Inspectors. There will not be any extra burden to the government. But the question is, is it possible? I am not talking only about Hyderabad Sir, but all the other places and even small towns. Many people come from villages. So, in all those places one should be sure as to what he is eating and what he is drinking? It should be done is a pollution free atmosphere. These are the very very important points and through you I would like to bring them to the notice of the House.

అధ్యక్షా, అదే విధంగా 2002 లో అసెంబ్లీలో regularising the allopathic medical institutions bill pass అయింది . ఇంతవరకు ఇంప్లిమెంటు కాలేదు . రూల్స్ ఇంకా ఫ్రేమ్ కాలేదు అధ్యక్షా . రూల్స్ ఫ్రేమ్ అయ్యేదాక unless the regularization is there it will be very very difficult to call any control over the institutions . అయితే ఆ బిల్లు కూడా Allopathic medical institutions అని చెపట్టారు అధ్యక్షా . They do not have control over the Indian Medicine Institutions. అందువల్ల ఏమవుతుందంటే ఈ అలోపతిక్ డాక్టర్లు హోమియోపతి తర్వాత ఆయుర్వేద హస్పటల్స్‌కు వెళ్లి అక్కడ ఆపరేషన్సు చేస్తున్నారు అధ్యక్షా . అక్కడ ఆపరేషన్సు చేసినప్పుడు when we complained మెదక్ డిస్ట్రిక్టులో ఒక్క మండలంలోనే ఒక సంవత్సరంలో 286 హిస్టరక్టమీస్ చేశారు అధ్యక్షా on girijan woman . వీళ్లు ఎందుకు చేశారంటే వాళ్లు అన్నది an ordinary pelvic infection, వాళ్లు అన్ని టెస్టులు చేసి pelvic infection ఉందని prove చేసుకొని they have done this.

మ. 1.10

ఎందుకు చేశారంటే, sir, if you don't have control over them and they say why you are giving the allopathic medicine అంటే "allopathic డాక్టర్ వ్రాస్తున్నాడు, క్వాలిఫైడ్ నర్సు ఇస్తుంది, నాకేమి సంబంధం లేదు" అంటున్నారు. కాని, this is not correct. కాబట్టి వాటి మీద కూడా కంట్రోలు వుండాలి. Indian Medicine Rule ప్రకారం they can not give any Allopathic medicine by the Doctor. మన రూల్స్ ప్రకారం. కాబట్టి ఆ రూల్స్ కనుక తొందరగా implement చేసినట్లయితే మెడికల్ ఇన్సూట్యూషన్స్ కొంచెం బాగు పడతాయని నేను

అనుకొంటున్నాను. అంటే within the equipment, ఇందాకా వెంకట రమణా రెడ్డి గారు చెప్పారు. equipment కొనడంలో, కొన్న తరువాత అసలు దాన్ని కనెక్షన్ చేయడానికి మూడు, నాలుగు సంవత్సరాలు పడుతుంది. చేసిన తరువాత చిన్న తప్పుతో అది పాడైపోతే, దాన్ని రిపేరు చేయడానికి ఎవరూ లేరు. equipmentతో పాటు annual maintenance కనుక వుండక పోయినట్లయితే, ఇంత ఖరీదు పెట్టి equipments కొనడంలో మనకు అర్థంలేదు. ఒకటి, రెండు పాయింట్లు, ఆరోగ్య శ్రీ గురించి చెబుతాను. ఆరోగ్య శ్రీ చాలా కూల్. చాలా మందికి ఎన్నో రకాలుగా ఈ ఆరోగ్య శ్రీ పథకం చాలా సహాయకారిగా ఉపయోగపడుతుంది. అయితే అందులో ఒక చిన్న తిరకాసు వుంది. suppose a person, అతను హస్పిటల్‌కు వచ్చి పరీక్షలు చేయించుకున్న తరువాత అతనికి హర్ట్ కంప్లైంట్ లేదని అంటే అతనికి ఒక్క రూపాయి కూడా ఇవ్వరు. కానీ ఈ హస్పిటల్‌లో అయ్యే టెస్టులకన్నింటికి అతను సొంతంగా పే చేసుకోవాలి. అతను ఒక కంప్లైంటుతో వచ్చిన తరువాత అతనికి ఇ.సి.జి. మిగితా పరీక్షలన్ని చేసిన తరువాత ఇతనికి హర్ట్ కంప్లైంట్ లేదు అన్నప్పుడు అతనికి డబ్బు ఇవ్వరు. ఎందుకంటే he doesn't come under the Arogya Sree. కాని ఇతనికి ఈ టెస్టులు అన్ని చేసేదాకా అతనికి వుందో, లేదో కూడా తెలుసుకోవడానికి డాక్టరు, చేయించుకోండి, వుంది అని చెప్పె దాకా, తెలిపేదాకా తెలుసుకోవడం కష్టం . కాబట్టి అందులో ఒక చిన్న క్లాజు పెట్టేసి దీన్ని కూడా చూసుకోవాల్సిన బాధ్యత ఒకటి వుంది. అదే విధంగా ఆరోగ్య శ్రీ పథకం ప్రకారం హర్ట్ ఆపరేషన్స్ చేయాలన్నప్పుడు వాళ్లు హస్పిటల్‌కు వస్తారు. వచ్చిన తరువాత మీరు ఒక నెల తరువాత రాండి అంటారు. మళ్లీ వాళ్లు ఒక నెల తరువాత వస్తారు. మళ్లీ కాలేదు అంటారు. ఈ తంతు హర్ట్ ఆపరేషన్స్‌కు మటుకు జరుగుతుంది. కాబట్టి వాళ్లు వచ్చినప్పుడు వాళ్లకు ఒక కార్డు ఇచ్చేసి నీవు ఫలానా రోజు రమ్మంటే, పది సార్లు తిరుగకుండా వుండడానికి వాళ్లకు అవకాశం వుంటుంది. అది కూడా కొంచెం మనస్సులో పెట్టుకోవాలని నేను ఆలోచిస్తున్నాను. తరువాత రెండవది రెగ్యులరైజేషన్, ఇప్పుడు వారెవరో చె ప్పారు. టెస్టులకు చాలా ఖరీదు అవుతుందని ఇప్పుడు బ్లడ్ గవర్నమెంటు హస్పిటల్స్‌లో ఐదు వందల రూపాయలకు ఇవ్వాలి, though that can not effort , మిగితా వాళ్లకు ఫ్రీ గా ఇవ్వాలని, కానీ మీరు అదే గనుక నిమ్స్ హస్పిటల్‌కు వెళ్లినట్లయితే ఆరు వందల రూపాయలవుతుంది. అదే కనుక అపోలో హస్పిటల్‌లో అయితే పదమూడు వందల రూపాయలు, కేర్ హస్పిటల్‌కు వెళ్లితే పన్నెండు వందల రూపాయలవుతుంది, అదే కనుక గ్లోబల్ హస్పిటల్‌కు వెళ్లితే పదహారు వందల రూపాయలు ఖర్చు అవుతుంది. వీటిల్లో మీరు ఫలానా హస్పిటల్‌కు వెళ్లి పరీక్ష చేయించుకోండి, మేము డబ్బులు ఇస్తామంటున్నారు. They are claiming eighteen hundred rupees whereas the Government can give only five hundred rupees. అందువల్ల మనం only by encouraging the Corporate Hospitals, Government is spending more money than what is required; in spite of saying that, our own Government Hospitals must be strengthened. అదే కాకుండా గవర్నమెంటు హస్పిటల్స్‌లో సూపర్ స్పెషాలిటి వింగ్స్‌ను మనం పెట్టుకున్నాం . per example, యస్.పి. హస్పిటల్, కార్డియక్ ట్రాన్స్‌ప్లాంటేషన్, అన్నిటికి డాక్టర్స్ వున్నారు. అందరూ వున్నారు. కాని వారు అక్కడ చేయడం లేదు. చేయకపోవడానికి వారికి ఒక విధమైన they don't have the confidence మనం ఎప్పుడైతే కార్పొరేట్ హస్పిటల్స్‌తో ఒప్పుకున్నామో, కార్పొరేట్ హస్పిటల్స్‌కు మనం డబ్బులు ఇస్తున్నాం, వారానికి ఒక సారి ఆ కార్పొరేట్ హస్పిటల్ వున్న పర్సన్ మన గవర్నమెంటు హస్పిటల్‌కు కనుక వచ్చి ఆపరేషన్ చేసినట్లయితే, మన గవర్నమెంటు హస్పిటల్‌లో అన్ని ఫెసిలిటిస్ వున్నాయా లేదా, ఈవిధంగా చేయడానికి అవకాశం

వుంటుందా, లేదా అనేది ఒకసారి, వారానికి ఒకసారి గాని, నెలకొకసారి గాని కనుక వచ్చి చేసినట్లయితే, అతనికి assist చేస్తున్నప్పుడు మన గవర్నమెంటు డాక్టర్స్‌కు కూడా confidence వస్తుంది. కాబట్టి మనం ఎప్పుడైతే గవర్నమెంటు హాస్పిటల్స్ లో చేసుకుంటున్నప్పుడు ఆ particular specialist should come to the Government Hospital, where all facilities are provided ఒకవేళ లేక పోతే facilities provide చేద్దాం . వాళ్లు మన హాస్పిటల్‌లో మన సరౌండింగ్స్‌లో మనవాళ్ల దగ్గర కనుక చేసినట్లయితే, ప్రజలల్లో కూడా ఒక విధమైన confidence వుండి, మనం కూడా గవర్నమెంటు హాస్పిటల్ కు వెళ్లొచ్చు అనే విధంగా ఒక బావనను create చేయడానికి అవకాశం వుంటుంది. అదే రకంగా మన ఎపివివిపి హాస్పిటల్స్‌లో ఎప్పుడైతే మనం డెలివరీస్‌కు పంపిస్తున్నప్పుడు, అక్కడ ఒక Pediatrician ఉండాలి, ఒక Anastasiast ఉండాలి. లేని పరిస్థితుల్లో మనం వాళ్లకు డబ్బిచ్చి పిలిపించుకుంటున్నాం . అందులో తప్పేమి లేదు. because we want them. అదే facility మనం గవర్నమెంటు మెడికల్ కాలేజస్‌లో కూడా ఎందుకు ప్రొవైడ్ చేయకూడదు. why we should not improve our services in the Medical Colleges. ~~ఈ~~ సంవత్సరం మన కార్పొరేట్, next year కార్పొరేటు చేసుకోండి. మూడవ సంవత్సరానికి మన గవర్నమెంటు హాస్పిటల్స్‌లో they should be in a position to take it. permanentగా perpetual గా కార్పొరేట్ హాస్పిటల్స్‌ను strengthen చేయడమే కాకుండా after all వాళ్లు కూడా మన దగ్గర చదువుకుని వెళ్లిన డాక్టర్లే కాబట్టి. రెండవది మా timeలో (1965) లోసే. గవర్నమెంటు డాక్టర్లను మేము అబ్రాడ్ పంపించేవాళ్లం . ఒక స్పెసిఫిక్ పర్పస్‌కు. Government has to depute and act them to get the extra, so that they can make use of it. So, my location by picking up some people who are interested, వాళ్లను బయటికి పంపించి whether abroad or local వాళ్లకు కనుక ట్రైనింగ్ ఇచ్చినట్లయితే వాళ్లను మనం ఎక్కువగా ఉపయోగించుకోవడానికి, గవర్నమెంటు హాస్పిటల్స్‌లో లేని, తెలియని డాక్టర్లు లేరు. They are capable. All the Doctors are capable of doing it. But, we have to give an encouragement. చివరగా ఒక విషయం, డ్ర గ్సుకు ప్రభుత్వం ఇంత ఎక్కువగా ఖర్చు పెడుతున్నది. మీరు ఎవరినైనా అడగండి, ఏ సూపరింటెండెంట్ నైనా అడగండి, పేషంట్స్‌కు హాస్పిటల్ ద్వారా డ్రగ్సు ఇస్తున్నాము, వాళ్లు డిస్ చార్జి అయి ఇంటికి వెళ్లెటప్పుడు కూడా అవసరమైనన్ని డ్రగ్సు ఇస్తున్నామని చెబుతున్నారు. కాని నిజానికి మటుకు ఒక చిన్న ఉదాహరణ. గాంధీ హాస్పిటల్ లో ఎనిమిది మెడికల్ షాపులు వున్నాయి. ఎనిమిది మెడికల్ షాపులో హాస్పిటల్ ప్రాంగణములో వున్నాయి. They were auctioned by the Government. Each Medical shop pays Rs.85,000/- as rent to the Hospital. అలాంటివి ఎనిమిది వున్నాయి. మనకు గవర్నమెం టు ఫ్రీ గా మెడిసిన్స్ ఇస్తున్నప్పుడు, how can these eight medical shops survive by paying Rs.85,000/- monthly rent. కాబట్టి ఈవిధంగా మనం చూస్తే మందులు ఇచ్చిన మాట వాస్తవం, కొంటున్న మాట వాస్తవము. మనం బడ్జెటు పెంచిన మాట వాస్తవము. కానీ ఏమవుతుంది అని మనకు డవుట్ వస్తుంది. అందువల్ల వాటిపైన మనకు నియంత్రణ వుండాలని అనుకుంటున్నాను. రెండవది ఒక చిన్న విలేజి గురించి చెబుతున్నప్పుడు anti rabbis vaccine. last time కూడా మినిస్టరు గారిని చాలా సార్లు అడిగాం, ఇప్పుడు ఐదు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాం ప్రభుత్వం తరుపున for against anti rabbis vaccine . దాని మీద 1 M.L. కాకుండా .1 M.L. చేసి ఇక్కడ IPMలో తగ్గించేశారు, తెలిసికూడా. కాని అదే మిగితా చోట్ల అది ఇంప్లిమెంట్ కాలేదు. ఏదైనా గాని క్రొత్తది పెట్టినప్పుడు, మిగితా హాస్పిటల్స్ నుంచి

వాళ్లను పిలిపించి వాళ్లకు ఒక ట్రైనింగ్ ఇచ్చి, వాళ్లకు ఒక వర్క్ షాపు పెట్టి మనం all over Andhra Pradesh అంతటా ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుదని నా కోరికె. ఇంతకన్న ఏమి లేదు. థ్యాంక్యు వెరి మచ్.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మొట్టమొదట, The Policy note on Health, Medical and Family Welfare పైనా ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు చెబుతున్నాను. ఇప్పుడే గౌరవ సభ్యులు మనవి చేసిన విషయాలు, ముఖ్యంగా రాజ్యలక్ష్మి గారు చాలా చక్కగా చెప్పిన పాయింట్స్‌ను, మంత్రి గారు నోట్ చేసుకున్నారు. చాలా మంచిది అవన్ని కూడా. దయచేసి అన్ని పాయింట్స్ మీద దృష్టి సారించాలని కోరుతూ, కొద్దిగా అడిషనల్‌గా నేను చెబుతూ, సమయానికి, I will confine to, క్లుప్తంగా మాట్లాడుతాను. ఈరోజు రాష్ట్రంలో డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి గారు ఒక డాక్టరుగా ఆరోగ్యవంతమైనటువంటి ఆంధ్రప్రదేశ్ కొరకు అన్ని రంగాల్లో వారు కృషి చేస్తున్న నేపథ్యంలో మొట్ట మొదట 108, 104 ఆరోగ్య శ్రీ ఇంకా ఎన్నో వెరైటి స్కీమ్సు పెట్టి దేశం మొత్తంలోనే ఒక మోడల్ ముఖ్యమంత్రిగా వైద్య రంగానికి ఒక క్రొత్త ఒరవడిని సృష్టించినందుకు మొట్టమొదట ఈ సభ నుంచి వారికి అభినందనలు తెలియజేస్తున్నాను, గౌరవ ముఖ్యమంత్రిగారికి, డాక్టర్ ముఖ్య మంత్రి గారికి.

మ.1.20

In the same time, ఈ పాలసీ మీద మాట్లాడేటప్పుడు, మరి మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. ఈ శాఖకు ముగ్గురు మంత్రులు ఇచ్చిన నేపథ్యంలో ముఖ్యంగా యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ గారు, కేంద్ర ప్రభుత్వంలో ప్రధాన మంత్రి గారు ఆరోగ్యానికి ఎక్కువ ఇంపార్టెన్సు ఇస్తున్నారు. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ పేరుతో దాదాపు రూ.800 కోట్లు మన రాష్ట్రానికి వచ్చిన నిధులు గాని, దేశ వ్యాప్తంగా విద్య, ఆరోగ్యం, నీరు, ప్రైమరీ సెక్టార్సు కింద, ప్రాథమిక అవసరాల కింద ఇస్తున్న నేపథ్యంలో ఈ పాలసీ రూపొందిన విధానం చక్కగా ఉంది గాని, అడిషనల్‌గా కొన్ని చేయాలని మనవి చేస్తున్నాను.

కొందరు చెప్పారు, ముఖ్యంగా రూరల్ ఏరియాస్‌లో డాక్టర్సు కంపల్సరీగా పని చేయాలని. ఎందుకంటే ప్రభుత్వం ఒక డాక్టరు కావడానికి రూ.20 లక్షలు వెచ్చిస్తున్న నేపథ్యంలో చట్టాన్ని సవరించి, తప్పనిసరిగా, రూరల్ ఏరియాస్‌లో మన రాష్ట్రంలో తయారయ్యే వైద్య విద్యార్థి డాక్టరుగా సేవలు అందించవలసిందిగా కోరుకుంటూ, ఈ పోలసీ ద్వారా అది పెట్టాలని కోరుతున్నాను. అదే విధంగా ప్రివెంటివ్ మెడిసిన్ ఇష్యూలో ఇప్పుడున్న యాక్టు ఎనాక్ట్‌మెంట్ చేసి, కల్తీ మందులు, కల్తీ ఆహారాన్ని ఇచ్చే వారిని అవసరమైతే డైరెక్టుగా జైలుకు పంపించే కార్యక్రమాన్ని ఇస్తే తప్ప ఇంత సీరియస్‌నెస్ రాదు. వాళ్లు ఏదో రకంగా చట్టంలో ఉండే లోపాలను ఉపయోగించుకునే పరిస్థితి. అంత ఈక్వెల్ కన్ సెర్న్ చట్టంలో తేవాలి. జైలు అంటే జైలని కాదు. చట్టం ద్వారా అంత తీవ్రంగా చర్యలు తీసుకోవాలని చెబుతున్నాను.

అలాగే జనాభా కూడా చాలా పెరుగుతూ వుంది. ఒక బిడ్డే ముద్దు అని స్లోగన్ పెట్టండి. ఇన్సెంటివ్స్, ప్రైజ్ మనీ డిక్లేర్ చేయండి. ఒక్క బిడ్డే చాలని అపీల్ చేయండి. ఇంతకు ముందు ఇద్దరు

లేక ముగ్గురు అనేవారు. ఇప్పుడు ఒక్కరు ఉంటేనే మంచిదని. ఈ రకంగా ఎన్ని కోట్ల రూపాయలు వచ్చినా వాటి ఫలాలు అధిక జనాభాకు తక్కువ అందుతాయి కాబట్టి, ఒక్క బిడ్డే ముద్దు అని గవర్న మెంటు స్లోగన్ ఇచ్చి, ఒక్క బిడ్డ పొందిన వారికి ఇన్సెంటివ్స్ డిక్లేర్ చేయవలసిందిగా, ఆ విధంగా ఒక పోలసీగా ప్రోత్సహిస్తూ ఒక గిఫ్ట్‌గా ఇవ్వాలని కోరుతున్నాను.

అలాగే న్యూ ఆయుర్వేద విధానం, హోమియో పాలసీని దీనిలో పొందుపరిస్తే బాగుంటుంది. కాస్ట్లీ మెడిసిన్స్, quality at high cost అని కార్పొరేట్ పద్ధతిలో గతంలో కంటే ఇప్పుడు ఎక్కువ పెట్టాల్సి వస్తోందని సభ్యులు చెప్పిన దానితో ఏకీభవిస్తూ, కార్పొరేట్ వాళ్లు దోచుకుంటున్నారు. వాళ్ల మీద నియంత్రణ తక్కువ ఉంది. వారి బిల్లుల మీద నియంత్రణ లేదు. ప్రభుత్వం నుంచి పీరియాడి కల్‌గా వారి మీద చేసిన నియంత్రణ చర్యలు యాక్షన్ టేకెన్ రిపోర్టు అధికారుల నుంచి ఉండాలి. అప్పుడే అదుపు ఉంటుంది. నిజమే, వారు మెరుగైన వైద్యం ఇస్తున్నారు, కాదనడం లేదు. But at the same time పెద్ద ఎత్తున కార్పొరేట్ హాస్పిటల్సులో దోపిడీ జరుగుతోంది. నిరంతరం వారి మీద నిఘా ఉండాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ రోజు పిహెచ్‌సిల పరిస్థితి చాలా చోట్ల అధ్వాన్నంగా ఉంది. డాక్టర్సు ఉంటే నర్సులు ఉండరు. నర్సులుంటే డాక్టర్సు ఉండరు. దాని మీద కంట్రోల్ ఉండాలి. ప్రభుత్వం తెస్తున్న నిధులు, వాటి మీద ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల విజిట్సే కాదు, ఫ్రీక్వెంటు విజిట్సు, ఫ్లైయింగ్ స్క్వాడ్సు మాదిరి, ఆక స్మిక తనిఖీలు సుపీరియర్సు చేసి, యాక్షను తీసుకుంటే తప్ప కంట్రోల్ కాదు.

వికలాంగులు రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది సంఖ్యాపరంగా ఉన్నారు. వికలాంగులకు స్కాలర్‌షిప్పులు 100 శాతం అంగవైకల్యం ఉన్నవారికి రూ. 600 అని, 60 శాతం ఉన్న వారికి రూ. 500 అని చెప్పారు, గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, 2001 జనాభా లెక్కల ప్రకారం 1.79 లక్షలు గాని, ఇప్పుడు దాదాపు 15 - 16 లక్షల వరకూ వికలాంగులు ఉన్న పరిస్థితి. వారు హాస్పిటల్‌కు వెడితే ఇప్పుడిస్తున్న దానికంటే ఎక్కువ అటెన్షన్ ఇచ్చి, వారు మానసిక వికలాంగు లైనా, శారీరక వికలాంగులైనా ఎవరైనా సరే, వారికి టాప్ ప్రయారిటీ ఇచ్చి, ఒక సహాయకుడిని ఇచ్చి, ఎక్కువ మెరుగైన సేవలను అందించేలా ఇందులో పొందుపరచాలని కోరుతున్నాను.

ఎన్ని రకాలుగా చట్టాలు తెచ్చినప్పటికీ, నేనిందాకా చెప్పినట్లు, దొడ్డి దారిన తప్పించుకునే పరి స్థితి ఉంది. అందువల్ల చట్టాన్ని ఇంకా పటిష్టపరచి, ఇప్పుడు రాజ్యలక్ష్మి గారు చెప్పారు, వాటర్ మేనేజ్ మెంటులో గాని, ఫుడ్ మేనేజ్‌మెంటులో గాని నియంత్రణ లేదు. అనేక రకాలుగా కంటామినేట్ అయి ఆరోగ్యం పాడైపోయే పరిస్థితి ఉంది. దీని మీద స్పెషల్ టాస్కుఫోర్సు వేసి, ఈ పోలసిలో ఏ రకంగా చర్యలు తీసుకోవాలనేది మునిసిపల్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమును రెక్టిఫై చేసి, సర్టిఫై చేయమన్నారు. నా చిన్నపుడు వాటర్ ట్యాంక్సులో బ్లీచింగ్ పౌడర్ కలిపే వారు. ఇప్పుడు, I am sorry to say, చాలా మంది సర్పంచులు కొన్ని చోట్ల చేస్తున్నా, మరి ఆ నిధులు ఎక్కడకు పోతున్నాయి? వాటర్ ట్యాంక్సులో బ్లీచింగ్, గిరిజన ఏరియాస్‌లో, స్లమ్సులో బ్లీచింగు, డిడిటి చల్లే కార్యక్రమం గాని, ఎప్పుడో రోగాలు వచ్చినపుడు ఇమీడియెట్‌గా అటెండ్ అయ్యే దానికంటే prevention is better than cure అని, ఇప్పుడే గౌరవ సభ్యులు చెప్పిన దానితో ఏకీభ

విస్తూ, ఆయా ప్రాంతాలలో, స్లమ్సులో, స్కూల్సులో, కూడళ్లలో, బస్సు స్టాండ్సులో, రైల్వే స్టేషన్సులో, దోమకాటుకు అవసరమైన దానిని ఇప్పుడిచ్చే దానికంటే ఎక్కువ నిధులు కేటాయించి, ఆ కార్యక్ర మాలు నిర్వహించాలని మనవి చేసుకుంటున్నాను.

నేను ఎక్కువ సమయం తీసుకోకుండా, ఈ రోజు అనేక రకాలుగా డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి సారథ్యంలో ఎక్కువ ఫోకస్ ఇస్తున్న నేపథ్యంలో, సోనియా గాంధీ గారు యుపిఎ ఛైర్‌పర్సన్‌గా ఈక్వల్ కన్‌సర్న్ ఉండటం వల్ల కేంద్ర ప్రభుత్వం కూడా ఇతోధికంగా నిధులు ఇస్తోంది కాబట్టి, నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ నిధులను సక్రమంగా వినియోగించేటట్లు, ఏ కాజ్ కొరకు కేటాయించారో వాటికే ఖర్చు చేస్తూ, ఈ రకంగా ఈ పోలసీ చక్కగా ఉన్నా ఆయుర్వేదం, హోమియో చాలా ఈజీగా ఉంటుంది కాబట్టి, వాటి మీద కూడా ఎక్కువ ఫోకస్ చేయాలని, ప్రజలు ఎక్కువ ఖర్చు పెట్టి మందులు కొనలేని పరిస్థితి ఉంటుంది కాబట్టి, ఆయుర్వేదానికి హోమియోని కూడా యాడ్ చేయాలి. ఇప్పుడు ఇండియన్ మెడిసిన్ డిపార్టుమెంటు ఎక్కడికి పోయిందని ఒక సభ్యుడు కూడా అడగటం జరిగింది.

ఆ రకంగా హెల్తుకు ప్రయారిటీ ఉంది కాబట్టి, పెద్ద ఎత్తున చర్యలు తీసుకుని మెరుగైన హెల్తు నిచ్చి డాక్టరు ముఖ్యమంత్రి గారి సారథ్యంలో ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్‌గా రూపొందించాలని కోరు కుంటూ, ఈ పోలసీకి ఇంకా అడిషనల్‌గా చేయాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్య వాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ కె. లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, ఈ ఆరోగ్యవంతమైన చర్చలో పాలుపంచుకునే అవ కాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఒక డాక్టరు గారు ముఖ్య మంత్రిగా ఉన్న ఈ రాష్ట్రంలో వైద్యానికి ఇతోధికమైన ప్రాతినిధ్యాన్ని, ప్రాధాన్యతను ఇస్తున్న ఈ సంద ర్భంలో ఆరోగ్యం మీద చర్చించి, దానికి సంబంధించి రూపొందించిన ఒక విధాన నిర్ణయం మీద మనం మాట్లాడటం అనేది ఈ సమయానికి చాలా అవసరమైన విషయంగా భావిస్తూ, ఇప్పటికే అందరూ చాలా విషయాలు కవర్ చేశారు.

అన్నిటికీ రాజీవ్ ఆరోగ్యశ్రీ ఒక్కటే మందు అనే మాట కాదు గానీ, నిజానికి ఏ ముఖ్యమంత్రీ సాహసించని విధంగా ఆరోగ్యశ్రీ ద్వారా రాష్ట్రంలోని పేదవర్గాల వారికి ఒక సంజీవని లాగా ఇచ్చిన కార్య క్రమం ఈ రాష్ట్రంలో మాత్రమే జరిగిందని మనవిచేస్తున్నాను.

అందరూ చెప్పిన విషయాలతో బాటు హెచ్ఐవి ఎయిడ్స్ ఈ రాష్ట్రంలో ప్రధానంగా ఉన్న సమస్య. మహారాష్ట్ర, తమిళనాడు తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోనే ఈ ప్రివలెంట్ రేటు ఎక్కువగా ఉందన్న మాట మాట మనం వింటున్నాం. ఇప్పటికే రాష్ట్రంలో గణాంకాల ప్రకారం 4 లక్షల 70 వేల మంది హెచ్ఐవి పాజిటివ్స్ ఉన్నారని తెలుస్తోంది. వీటికి సంబంధించి నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ యొక్క ఆధ్వర్యంలో, ఈ రాష్ట్రంలో సైతం ఒక సంస్థను ఏర్పాటు చేసి, ఎయిడ్సును కంట్రోల్ చేసే ప్రయత్నాలను ఒక పక్క అభినందిస్తూనే, ఈ పోలసీ మేటర్లో కూడా చాలా విషయాలు పొందుపర చారు. ముఖ్యంగా కౌన్సిలింగ్ టెస్టింగ్ సర్వీసెస్ గాని, యాంటీ రెట్రోవైరల్ డ్రగ్స్ విషయంలో గాని, కేర్

అండ్ సపోర్ట్ విషయంలో గాని. ఒక విషయం తెలియజేయదలచుకున్నాను. ఈవేళ 1% ప్రివలెంట్ రేటు ఉన్నట్లయితేనే అది జనరల్ ఎపిడమిక్‌గా తీసుకోవాలి. అంటే మనకు జ్వరం లాగానో, దగ్గు లాగానో ఈ ఎయిడ్సు కూడా సంక్రమించిందని మనవి చేస్తున్నాను. ఈవేళ రాష్ట్రంలో 1% కాదు 2% ప్రివలెంట్ రేటున్న పరిస్థితి ఉంది. అందుకే కేవలం prevention of AIDS గురించి మాత్రమే మాట్లాడకుండా కేర్ అండ్ సపోర్టు గురించి కూడా మాట్లాడవలసిన అవసరం ఉంది. ప్రివెన్షన్ గురించి మాట్లాడుతూ, ఇంతకు ముందు 25 - 30 ఉన్న VCT వాలంటరి కౌన్సిలింగ్ టెస్టింగ్ సెంటర్సును 48 నుంచి 50 కి పెంచిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికి దక్కుతుంది.

మ. 1.30

ముఖ్యంగా కౌన్సిలింగ్ సర్వీస్ వారికి ఇవ్వడంతో వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుంది. ఒక వేళ వారు టెస్ట్ చేయించుకొన్న ప్పుడు, రిజల్ట్ పాజిటీవ్‌గా వస్తే కృంగిపోయి స్టిగ్మాకి లోను కాకుండా వారు మామూలు మనుషులుగా జీవనం గడపడానికి అవసరమైన కౌన్సిలింగ్‌ని ఈ VCTs లో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతోంది. ముఖ్యంగా ఈ పాజిటీవ్‌ల సంఖ్య రోజు రోజుకి పెరుగుతోంది. మనం ఎంత చెప్పినా కూడా ఈ విషయం సమాజానికి తెలియజేస్తే, ఆత్మనూన్యతా భావానికి వీరు లోనవడమే కాకుండా, ఆ చుట్టుప్రక్కల ఉన్న వారు వార్ని వెలివేసే పరిస్థితులు ఉన్నాయి. ఐదు సంవత్సరాల క్రితం సంఘటనలు చూసినట్లైతే, కొంత మంది వారిని చెట్టుకు కట్టేసి కొట్టిన సందర్భాలు, మంటల్లోకి తోసే సిన సందర్బాలు చూశాము. కానీ నేడు అవేర్‌నెస్ రావడం వల్ల వారిని కూడా అక్కున చేర్చుకొన్న పరి స్థితి వచ్చింది. దీన్ని మరింతగా స్ట్రెంథెన్ చేయాల్సిన అవసరం ఉంది. హెచ్ఐవి పాజిటీవ్ ఉన్న వారందరు ఎయిడ్స్ పేషంట్స్ కారనే విధానం తెలియజేయాలి. హెచ్.ఐ.వి. పాజిటీవ్ నుండి ఎయి డ్స్‌కి రూపాంతరం చెందడానికి కనీసం ఐదు నుండి పదిహేను సంవత్సరాలు పడుతుందన్నది మెడికల్ నాలెడ్జ్ ప్రకారంగా తెలుస్తున్నది. వీరు ఆరోగ్యవంతమైన జీవితం గడిపితే, చుట్టు ప్రక్కల వారు ధైర్యాన్ని ఇస్తే వారిలో ఆత్మ విశ్వాసం పెంపొంది హెచ్ఐ.వి. ఎయిడ్స్‌గా రూపాంతరం చెందడానికి ఇరవై సంవత్సరాలు పెడుతుంది. ప్రభుత్వం ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే కార్యక్రమాలు అధికంగా చేయాలి. కేవలం క్వాలిఫైడ్ డాక్టర్స్ వల్లే దీన్ని సాధించలేము. గ్రామ ప్రాంత ప్రజలు ప్యారా మెడికల్ సిబ్బంది పైన, రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ పైనా ఎక్కువగా ఆధారపడుతుంటారు. కాబట్టి, వీరిని సైతం హెచ్.ఐ.వి. ఎయిడ్స్ విషయంలో పూర్తిగా చైతన్యవంతులను చేస్తే, వారు గ్రామ ప్రజలను చైతన్య వంతులను చేయడం ద్వారా చాలా వరకు దీన్ని అరికట్టవచ్చు. రాష్ట్రంలో కేర్ అండ్ సపోర్ట్ సెంటర్స్ పెట్టారు. అవి సరిపోవడం లేదు. ఈ రోజు నాలుగు లక్షల 20వేల మంది హెచ్ఐవి పాజిటీవ్‌లు ఉన్నా రంటే వారిలో సిడి4 తగ్గిపోయి యాంటీ రిట్రోవైరల్ డ్రగ్స్ స్టేజ్‌కి వచ్చిన వారు కూడా లక్షలమంది ఉన్నారు. వీరికి సరైన కేర్ అండ్ సపోర్ట్ ఇవ్వకపోతే ARV drugsని పెంచకపోతే వాటి రేటు ఎక్కువగా ఉంది. వీటిని ఉచితంగా సప్లై చేయకపోతే వారిని చంపుకొన్నవారమౌతాము. అందుకని కేర్ అండ్ సపోర్ట్ పెంచాలి. హెచ్ఐవి ఎట్లా వస్తుందో మనకు తెలుసు. తల్లి నుండి బిడ్డకు సంక్రమించి విధానాన్ని నేడు కొంత వరకు కంట్రోల్ చేయగలిగాము. హెచ్.ఐ.వి. పాజీటీవ్‌స్‌కి ముందుగానే ప్రెగ్నెన్సీ రావద్దని అంటున్నారు. వస్తే వారు ముందు నుండి జాగ్రత్తలు తీసుకొని నెవోట్రాన్ మెడిసిన్ ఇస్తే దీని ద్వారా బిడ్డకి హెచ్.ఐ.వి. ఎయిడ్స్ సంక్రమించకుండా ఉండే విధానం ఉంది. దీని గురించి ఎవేర్‌నెస్ తీసుకు రావాలి. వీటి నిమితం ప్యారామెడికల్ సిబ్బందిని, ఆర్ఎమ్‌పిల సేవలను ఉపయోగించుకోవాలని కోరు తున్నాను. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులకు క్షయ, విరోచనాలు, జ్వరం వంటి వ్యాధులు ఎక్కువగా వచ్చే అవ

కాశాలు ఉంటాయి. వీటి విషయంలో వెంటనే మందులు సమకూర్చి ఇస్తే వారు ఎయిడ్స్ పేషంట్స్‌గా మారే ప్రమాదాన్ని కొంత వరకు తగ్గించిన వారమౌతాము. అటువంటి లైఫ్ స్పాన్ పెంచే కార్యక్రమాలు చేయాలని కోరుతున్నాను.

క్షయ వ్యాధితో చనిపోయే వారు భారతదేశంలో ఎక్కువ మంది ఉన్నట్లు నిన్ననే పత్రికల్లో చదివాను. దీనికే టి.బి. ఎలర్ట్ అని కానీ, టి.బి. డాట్ సిస్టమ్ కానీ ఇవన్నీ ఏర్పాటు చేసి టి.బి. తగ్గించడానికి చేసే ప్రయత్నాలు మరింత పటిష్టపరిచి , టిబి ద్వారా చనిపోవడం అన్నది ఎప్పుడో జరిగే విషయం, ఈ రోజు ఆ కోర్స్ ఏదైతే ఉందో అది వాడితే టి.బి. మళ్లీ మామూలు జీవితం గడుపుతామనే స్థితికి ప్రజలని తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఖచ్చితంగా ఉందని తెలియజేస్తున్నాను. హెచ్.ఐ.వి. కి మందు లేదు కానీ టి.బి.కి మందు ఉంది. టి.బి. ద్వారా ఎవరూ చనిపోరాదనే నినాదందతో మనం ముందుకు వెళితే తప్ప ఈ టి.బి. కంట్రోల్ కాదని తెలియజేస్తున్నాను. ఇటువంటి విషయాలను ఈ పాలసీ పేపర్‌లో పొందుపరిచారు. వీటిని ఆచరణలో పెట్టేప్పుడు, ఒక కార్యాచరణ ప్రణాళికను ఏర్పాటు చేసేప్పుడు సమాజంలో ఉన్న స్టేక్ హోల్డర్స్ అందర్ని కేవలం డాక్టర్లనే కాకుండా, సమాజంలో బాధ్యతాయుతంగా ఉన్న ప్రతి ఒక్కర్ని ఇన్‌వాల్వ్ చేయడం ద్వారా అందరూ కలిసి కృషి చేసే విధంగా పాలసీ పేపర్‌ని యింప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను.

MR. DEPUTY CHAIRMAN:The House is adjourned to meet again at 10.00 a.m. tomorrow i.e. on Monday, the 25th March, 2008.

(The House then adjourned at 1.35 p.m. to meet again at 10.00 a.m. on Monday, the 25th March, 2008.)

- - - - -